fmpb

# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 16 | Issue 4 | ఏప్రిల్ 2026



# సమర్పణ కై పిలువబడ్డాం

కాబట్టి సహోదరులారా,
పరిశుద్ధమును దేవునికి
అనుకూలమునైన
సజీవ యాగముగా
మీ శరీరములను ఆయనకు
సమర్పించుకొనుడని దేవుని
వాత్సల్యమునుబట్టి మిమ్మును
బతిమాలుకొనుచున్నాను.
ఇట్టి సేవ మీకు యుక్తమైనది.
రోమా 12:1

# పథ్రమ పంక్తి

## నింపుదలకై ఖాళీ అవ్వాలి

"ఐ సరెండర్ ఆల్ (నా సమస్తము నీ కర్పింతును)" కీర్తనను, జడ్సన్ డబ్ల్యు వ్యాన్ డీవెంటర్ గారు 1896లో రచించారు. అమెరికా ఆర్ట్ టీచరైన ఈయన, జీవనోపాధికి సంబంధించిన లలిత్ కళా ఉద్యోగం వైపుకు వెళ్లాలా లేక దేవుని పిలుపుకు విధేయత చూపుతూ సంపూర్ణ కాల పరిచర్యకు వెళ్లాలా అనే లోతైన పెనుగులాట నుండి బయటపడి, తనను తాను క్రీస్తుకు సమర్పించుకున్న తరుణంలో ఈ కీర్తనలు రచించారు. 13 రకాల వాయిద్యాలు వాయించగలుగుతూ, కీర్తనలు వ్రాస్తూ, పాడగలిగిన ఈయన, అనేక సంవత్సరాల పాటు తన హృదయాంతరాలలో ప్రతిధ్వనిస్తూ ఉన్న దైవ పిలుపుకు ప్రతిఘటిస్తూనే ఉండేవారు. ఒకానొక నిర్ణయాత్మక సమయం వచ్చేటప్పటికి, దేవుని పిలుపుకు విధేయత చూపుతూ తనను తాను దైవ పరిచర్యకు సమర్పించుకున్న సందర్భంలో, ఆయన లోతైన శాంతి సమాధానాలు పొందారు. అప్పుడు పుట్టిన అజరామర కీర్తనయే ఇది. ఈ కీర్తనకు ఆయన, తన స్నేహితుడైన విన్ఫీల్డ్ ఎస్ వీడెన్ గారితో కలిసి రాగం కట్టారు. ఈ కీర్తనలోని పదాలను ఎంతగానో ప్రేమించిన వీడెన్ గారు, ఆ పదాలను తన సమాధి ఫలకంపై చెక్కింప చేసుకున్నారు.




"సమర్పణకైన పిలుపు" (రోమా 12:1) అనే మన శీర్షికను ఈ కీర్తన అత్యద్భుతంగా ప్రతిధ్వనిస్తుంది. నిజ సమర్పణ అంటే, మన సొంత శక్తియుక్తులు లేక కోరికలపై ఏమాత్రం ఆధారపడక, దేవునిపైనే పూర్తిగా ఆధారపడటం. 1 థెస్స 5:23 లో తెలియజేయబడినట్లుగా, మనుష్యుడు- ఆత్మ, జీవము, శరీరంతో చేయబడ్డాడు. సజీవయాగంగా మీ శరీరాన్ని సమర్పించుకోండి, అని పౌలు విజ్ఞప్తి చేస్తున్నప్పుడు- దేనినీ వదిలివేయక, మన సమస్తాన్నీ సమర్పించుకోవడానికే ఆయన పిలుపునిస్తున్నాడని, ఆ మాటల అర్థం.

పాత నిబంధనలో, దేవునికి అర్పించే అర్పణ- సమర్పణ, ఎటువంటి కళంకం లేనిదై ఉండాలి. అటువంటి అర్పణలే, నిజ ఆరాధనా క్రియలుగా స్వీకరించబడతాయి. ఇక ఇప్పుడైతే, దేవుడు అటువంటి జంతు అర్పణలను కోరుకోవడం లేదు. ఆయన, మనల్ని మనం తన పరిచర్యకు సంపూర్ణంగా సమర్పించుకోవాలని కోరుతున్నారు. రోమా 6:6 లో తెలుపబడినట్లు, పాపానికి కట్టుబడి ఉండే మన ప్రాచీన పురుషుడ్ని దేవుడు అంగీకరించడు, రూపాంతరత చెందిన జీవితం కలిగి, ఆయన అధికారానికి సమర్పించుకునే వ్యక్తినే దేవుడు స్వీకరిస్తాడు. 1 పేతురు 2:5 లో తెలుపబడినట్లుగా- మనం, ఆయన సంతోషించే ఆత్మీయ బలులను అర్పించే పరిశుద్ధ యాజకులుగా ఉండటానికై పిలవబడ్డాం.

అబ్రహాం జీవితం, సంపూర్ణ సమర్పణకు శక్తివంతమైన మాదిరిగా నిలుస్తుంది. తాను ప్రేమించిన కుమారుడ్ని బలి అర్పించమన్న దేవుని ఆజ్ఞకు అబ్రహాం విధేయత చూపించాడు. ఆ క్రియను శారీరకంగా జరిగించక మునుపే, తన హృదయంలో ఇస్సాకును దేవునికి సమర్పించాడు అబ్రహాం. దేవునిపై అతనికున్న ప్రేమయే సమస్తాంశాలకు మించిందని అతని విధేయత రుజువు చేసింది. బలులు అర్పించుట కంటే, ఆజ్ఞను గైకొనుటయే శ్రేష్ఠము" అని 1 సమూయేలు 15: 22 మనకు జ్ఞాపకం చేస్తుంది. ఎప్పుడైతే సమర్పణ కష్టంగా లేక నిష్ఫలంగా లేక అసౌకర్యకరంగా కనబడుతుందో, అప్పుడు ఆత్మ లేని జంతు బలిలాకాక, "సజీవయాగం" బలిపీఠం నుండి పాక్కుంటూ పక్కకు వచ్చేయగలదని డిఎల్ మూడీ గారు ఉటంకించారు. ఇదే మన రోజువారీ పోరాటం. అయినప్పటికీ, మనం ప్రతిసారీ ఉప్పొంగే మన- ప్రణాళికలు, కోరికలు, సౌకర్యాలను ప్రక్కన పెడుతూ దేవునితో కలిసి నడుస్తూ బలపడుతూ ఉంటాం.

ఎప్పుడైతే అబ్రహాం సమస్తాన్నీ అర్పించాడో, అప్పుడు సమస్తాన్నీ చూచుకునే యెహోవా యీరే ను అనుభవించగలిగాడు. అదే విధంగా మనం కూడా దేవుని ఉనికిని, ఆయన ఉద్దేశ్యాలను మనలో నింపుకోవడానికై మనల్ని మనం ఖాళీ చేసుకుందాం. సిలువపై మరణమయ్యేంతగా యేసు తనను తాను ఖాళీ చేసుకున్నాడని ఫిలిప్పీ 2:7-8 వచనాలు మనకు తెలియజేస్తాయి. అటువంటి ఆత్మతో, మన జీవితాల్లోని ప్రతీ విభాగాన్ని ఆయన కొరకు సమర్పించుకుని, ఆయన విశ్వాస్యతను అనుభవిస్తూ, ఈ ప్రపంచానికి క్రీస్తును బయల్పరచుదాం.

- **మెర్సీ సెల్విన్**, సమాచార విభాగం

నీ పనుల భారము
యెహోవామీద నుంచుము.
అప్పుడు నీ ఉద్దేశములు
సఫలమగును. సామె 16:3

మనం ఎన్నటికీ అర్థం
చేసుకోలేని విషయాలు
కొన్నుంటాయి. అప్పుడు
మనం కేవలం సమర్పణను
ఆశ్రయించాలి.
– ర్యాండి జి పైన్

తండ్రీ, యీ గిన్నె నా
యొద్దనుండి (తొలగించుటకు)
నీ చిత్త మైతే తొలగించుము;
అయినను నా యిష్టముకాదు,
నీ చిత్తమే సిద్ధించునుగాక.
లూకా 22:42

దేవుని హస్తాలకు సమరి
్పంచుకునే జీవితాలంత
శక్తివంతమైన జీవితాలు మరేవీ
ఉండవు. – రిక్ వ్యారెన్

## FRIENDS FOCUS

**Our Vision:**

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

**Our Mission:**

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

**For remarks, recommendations and requests**
**feedbackfmpb@fmpb.org**


FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

General Secretary
**Vijay Prasanna Isaac**

Publisher & Editor
**S. John Berlin**

**SUBSCRIPTION**
**Annual - Rs.100**
**Life - Rs.1500**



H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in



*Layout and Preparation:*
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



ప్రియ ప్రార్థన భాగస్వాములారా మరియు ప్రభు పరిచర్యలో నా తోటి పరిచారకులారా,

ఏప్రిల్ మాసం, మనల్ని మరొకసారి మనం ప్రచురించే మన విశ్వాస కేంద్రకం వైపుకు మనల్ని ఆకర్షిస్తూ ఉంది. ఈస్టర్ ,పునరుత్థానుడైన క్రీస్తు వారి ఖాళీ సమాధి అనే చారిత్రిక సత్యం వైపుకు మాత్రమే కాక, దైవిక ఆజ్ఞ వైపుకూ, పునరుత్థాన క్రీస్తు వెలుగు వైపుకూ, క్రీస్తు దైవత్వం వైపుకూ– మనల్ని మాత్రమేకాక తరతరాలుగా ప్రతి విశ్వాసినీ తన పూర్ణ హృదయంతో ఆహ్వానిస్తూనే ఉంది.

ఈ ప్రాముఖ్యమైన సందర్భంలో, దేవుడు నాకు అప్పగి ంచిన బాధ్యతలలో ఒక సంవత్సరాన్ని ముగించాను అని తెలియజేస్తూ, ఆయన నా పట్ల చూపుతున్న విశ్వాస్యత, కృపలను బట్టి ఎంతో సంతోషిస్తున్నాను. బాధ్యతాయుత నా ఈ ప్రయాణం, ఏమాత్రం ఒత్తిడి లేనిదైతే కాదు. నిజానికి నేను అన్నివైపుల నుండి నలుగగొట్టబడుతూ ఉన్నాను. అయితే, నా మానవీయశక్తితో కాక, క్రీస్తు వారి అపరిమిత కృప, విఫలమవ్వని ప్రేమాస్పర్శలతో మాత్రమే ముందుకు కొనసాగిగలిగాను. అనేక ఒత్తిడిల మధ్యా, అనేక పరస్పర ముఖాముఖిల మధ్యా, సహవాసం, తోటి మిషనరీలతో భారాల పంచుకున్న సమయాలు, నా ఆత్మీయ ఉజ్జీవానికి ఎంతో దోహదకరమయ్యాయి.

ఈ సందర్భంలో– నాకోసం నిరంతరం ప్రార్థిస్తూ, తమ విలువైన సూచనలు సలహాలు అందజేస్తూ, నన్ను ప్రోత్సహిస్తూ, బలపరిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

యేసుక్రీస్తు వారి పునరుత్థానం, కేవలం మరణం పై సాధించిన విజయం మాత్రమే కాదు. అది మన జీవితాలు పట్ల దేవునికున్న దైవిక బాధ్యత. సమాధి గెలిచిన ఆ ప్రభువే, నేడు మన హృదయాలను, ఆశలను, ప్రణాళికలను, భవిష్యత్తును తన సార్వభౌమాధికార చిత్తంలో తనకు సమర్పించమని అడుగుతున్నారు. పునరుత్థానం, ఒక వేడుక మాత్రమే కాదు; అది,మన బాధ్యతలు మనల్ని సక్రమంగా నిర్వహించమని కోరే హక్కుతో కూడిన పిలుపు.

## సమర్పణ, ఖాళీ సమాధి వద్ద ప్రారంభమౌతుంది.

విచారంతో సమాధి వద్దకు వెళ్లిన స్త్రీలు, విధేయత – ఆశ్చర్యాలతో అక్కడి నుండి వెనుతిరిగారు. పునరుత్థానుడైన క్రీస్తును ఎదుర్కొన్న శిష్యులు, తమ భయాలను వీడి తమను తాము ఆయనకు సమర్పించుకున్నారు. పునరుత్థానం, మీమాంసంలో ఉన్న శిష్యులలో ధైర్యాన్ని నింపే సాక్ష్యంగా నిలిచింది. ఆ పునరుత్థానుడైన యేసు, నేడు కూడా మన మధ్య నిలిచి, మన స్వచిత్తాన్ని విడిచి, తన దైవిక అధికారం కిందకు రావాలని మనకు పిలుపునిస్తూనే ఉన్నారు, ఇది ఎన్నటన్నటెన్నటికీ సత్యం.

తరచుగా, సమర్పణ– బలహీనత, నష్టం, ఓటములకు పర్యాయంగా వాడబడుతూ ఉంటుంది. అయితే, దేవుని రాజ్య లెక్కలలో, సమర్పణ– నిత్యజీవానికి, ఆయన ఉద్దేశాలు నెరవేర్చుకు, ఫలభరితతకు తార్కాణంగా నిలఎస్తుంది. పునరుత్థానుడైన యేసు, నిర్బంధముతో కూడిన స్వామిభక్తి నేమీకోరడం లేదు. ఆయన కృపతో నిండిన ఆహ్వానాన్ని మనకిస్తున్నారు. మేకులు కొట్టబడిన ఆయన చేతులు, మరణపర్యంతం దేవుని చిత్తానికి తాను చూపిన సమర్పణను మనకు జ్ఞాపకం చేస్తాయి. మన విధేయత లేక సమర్పణ ఆయన చూపిన విధేయతా సమర్పణలకు ప్రతిస్పందన మాత్రమే.

## పునరుత్థానుడైన ప్రభువు, క్రమపరచబడిన జీవితాలు

పునరుత్థానం చెందిన తర్వాత, యేసు తన శిష్యులను కేవలం ఆదరించలేదు, ఆయన వారి ప్రాధాన్యతలను క్రమపరిచారు. వైఫల్యతలను బట్టి పేతురు నిందించబడలేదు కానీ, "నీవు నన్ను ప్రేమిస్తున్నావా?" అని ప్రశ్నించబడ్డాడు. పునరుత్థానం, అతన్ని పున ఉద్ధరించడం మాత్రమే కాక, పున ఆజ్ఞను పొందేలా చేసింది. తద్వారా, పునరుత్థానుడైన క్రీస్తు ప్రేమ అతని పరిచర్యకు పునాదిలా, త్యాగాల వైపుకు అతన్ని నడిపించే దైవిక శక్తిలా మారింది. అలాగే, పునరుత్థానుడైన యేసు పిలుపు, పైపైకి కనపడే దురుసు మతవాదం నుండి అనేకులను హృదయపూర్వక దైవారాధన వైపుకు మళ్లించింది. యేసు, తన పరిచర్య కొరకు- మన సౌఖ్యాలను, ఉద్యోగ, వృత్తి, ఆస్తి, పేరు-ప్రఖ్యాతలనే భద్రతా హామీలను తన నామం కోసం సమర్పించుకోమని కోరుతున్నారు. ఇటువంటి సమర్పణ, భావావేశాలకు లోనయ్యే సందర్భంలో జరిగేది కాదు. అది రోజువారీ, దైనందిన జీవితం, దైవభక్తితో కూడిన హృదయం ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది.

## మిషన్, సమర్పణ లు- అవిభాజ్యాలు

పునరుత్థానం తర్వాత జరిగిన ప్రతీ ఎదుర్కోలూ, ఆజ్ఞతో కూడిందే: "వెళ్లి, ప్రకటించుడి", "తండ్రి నన్ను పంపిన ప్రకారము, నేను మిమ్మల్ని పంపుచున్నాను", "మీరు నాకు సాక్షులైయుందురు". పునరుత్థానుడైన యేసుక్రీస్తు వారి సందేశం ఆయన మిషన్‌తో పెనవేయబడి, వేరు పరచలేనిదిగా ఉంటుంది. సమర్పణ అంటే, కేవలం వ్యక్తిగతమైన పని కాదు,అది మిషనుతో ముడి వేయబడిన అంశం. సమర్పించబడిన జీవితం, ఉదాసీనతో నిండిన జీవితంలా కాక, ప్రపంచానికి క్రీస్తు జీవితాన్ని ప్రవహింపచేసే మార్గంగా ఉంటుంది. ఎప్పుడైతే మనం ఆయనకు విధేయత చూపుతామో, అప్పుడు ఆయన మన సహజంగా వెళ్లే తావులలోకి కాక, తనదైన మార్గాల్లోకి మనల్ని నడుపుతూ, మనం ఎన్నడూ చేరుకోలేని ప్రజల మధ్యకు మనల్ని నడిపిస్తారు, మనం ఎన్నడు చూడని, దర్శించని పరిచర్యలోనికి మనల్ని నడిపిస్తారు.

వాస్తవానికి, సమర్పించుకున్న స్త్రీ-పురుషుల జీవిత సాక్ష్యాలే మిషను చరిత్రగా మన ముందు నిలిచాయి. అవి పునరుత్థానుడైన క్రీస్తు నుండి తాము ఎన్నడూ దాచుకోనని, వెనకడుగు వేయని సత్యాలను సాక్షీభూతంగా మనకు తెలియజేస్తాయి.

## సమర్పణా జీవిత మూల్యం, మహిమ

సమర్పణ, మూల్యంతో కూడుకున్నదన్నది నిర్వివాదం. సమర్పణకై, స్వీయ ఆశయాలను సిలువకు కొట్టివేయడం, వ్యక్తిగత ఆధీనత వంటి అనేక స్వ-అంశాల వదిలివేత అవసరం. అయితే ఏ ఏ అంశాలనైతే మనము దేవునికి సమర్పించుకున్నామో అవి ఎన్నటికీ నశించిపోవు కానీ, క్రీస్తు పునరుత్థాన శక్తి కింద అవి నూతనీకరించబడతాయి అనే భరోసా మనకి ఇవ్వబడింది. ఏవిధంగానైతే సిలువ, కిరీటంగా మార్చబడిందో; అదేవిధంగా సమర్పణ, మహిమగా మార్చబడుతుంది. ఈ రెండూ, ప్రస్తుత కాలపు ఫలభరితత, పరలోక కిరీటాలు అనే భరోసాలతో కూడిన ఆశీర్వాదాలు.

పునరుత్థానుడైన క్రీస్తు, "సజీవుడను మృతులలో ఎందుకు వెతుకుతున్నారు?" అని ప్రశ్నించారు. అత్యద్భుతమూ, నిత్యమూ నిలిచి ఉండే క్రీస్తు సహవాసం ఉచితంగా మనకు ఇవ్వబడుతూ ఉండగా, నిర్జీవమైన- ఆశలు, భద్రతలు, భరోసాలను పట్టుకుని మనం ఎందుకు వేలాడుతున్నాం?

## నేటి సంఘానికి పిలుపు

అనిశ్చితి, ఆత్మీయ తృప్తి, పరధ్యానాలతో నిండిన నేటి తరానికి సమర్పణ అత్యావశ్యకం. సమర్పణ నూతనీకరించబడినదై నిరంతర ప్రతిధ్వనిగా వినిపిస్తూనే ఉంటుంది. సంఘానికి మరింత మంది పరిశీలకుల అవసరత ఏమాత్రం లేదు, దానికి పునరుత్థానుడైన క్రీస్తు పాదాల చెంత సమస్తాన్నీ వదలిపెట్టే శిష్యుల అవసరత ఎంతో ఉంది.

మన పరిచర్యలు, ప్రణాళికలు, నిర్మాణాలు ఫలభరితమవ్వాలంటే, మన హృదయాలు క్రీస్తుకు సంపూర్ణంగా సమర్పించబడాలి. అప్పుడు మాత్రమే ఫలభరితత సాధ్యపడుతుంది. కార్యక్రమాలు, సమర్పణకు, విధేయతకు

కార్యదక్షత ప్రత్యామ్నాయాలు కాదు, కాలేవు. అలాగే, రక్షకునితో ఉండే సామీప్యతకు, క్రియలు ఎన్నటికీ ప్రత్యామ్నాయలు కావు.

ఈ నెలలో మనం పునరుత్థాన ఆదివారాన్ని వేడుకగా జరుపుకోబోతుండగా, క్రీస్తు పునరుత్థాన ప్రకటనకు మించిన నిజ జీవితాన్ని కలిగి ఉందాం. నా జీవితం పై క్రీస్తేసుకే యాజమాన్య హక్కు ఉంది అన్నట్లుగా జీవిద్దాం.

## మన ప్రార్థన మరియు నిబద్ధతలు

ఈ పునరుత్థాన పండుగ తరుణం, మనకు లోతైన నిరీక్షణను నేర్పించగలదని భావిస్తున్నాను. మరొకసారి మనం తిరిగి మన పిలుపును, మన ప్రాధాన్యాతలను, మనం దాచి ఉంచిన పరాధీనతులను ఒకసారి తిరిగి పరీక్షించుకుందాం. నిజాయితీతో, విధేయతతో, నాకోసం సమస్తాన్నీ ఇచ్చిన ప్రభువు నుండి నేనేమైనా దాస్తున్నానా? అని ప్రశ్నించుకుందాం.

పునరుత్థానుడైన క్రీస్తు, శాంతి సమాధానాలను వెదజల్లుతూ, తన గాయాలు చూపుతూ మన మధ్య ఇంకనూ నిలిచే ఉన్నారు. ఆయన,తన పునరుత్థానాన్ని మనం స్థిరపరచడం మాత్రమే కాక, ఆయనకు సంపూర్ణంగా సమర్పించిన జీవితాల ద్వారా ఆ పునరుత్థాన శక్తి అందరి కీ ప్రకటించబడాలనీ కోరుతున్నారు.

ఇక సెలవు తీసుకోబోతుండగా, మన దేశం కోసం మన నిర్వహించనున్న 1000 గంటల ప్రార్థన, దాని ఆత్మీయ ప్రాముఖ్యత, ప్రేరకాల తట్టు మిమ్మల్ని ఆకర్పించదల్చాను. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల నేపథ్యంలో, ఐక్యంగా దేవుని పాదాల చెంత వేడుకునే ఉద్దేశ్యపూరిత విజ్ఞాపనా ధ్వని ఇది. ఈ ఉజ్జీవభరిత ప్రార్థనా కూడిక విజయవంతం అవ్వడానికి అహర్నిశలు ప్రయత్నిస్తున్న రెవ. గిల్బర్ట్ విలియమ్స్ గారు మరియు ప్రేమ్ విభాగ బృంద సభ్యులందరి కొరకూ మీరు నిరంతరం ప్రార్థించవలసిందిగా కోరుతున్నాను.

క్రింద ఇవ్వబడిన అనేక ఇతర అవసరతల కొరకు కూడా ప్రార్థించగలరు.

- మన పాఠశాలల విద్యార్థులకు బోధించుటకై నిబద్ధత గల ఉపాధ్యాయుల అవసరత ఎంతో ఉంది.
- ఆయా జిల్లా కేంద్రాలలో మన పరిచర్యను మరింతగా పటిష్టం చేయడానికి అనేక మంది స్వచ్ఛంద మరియు స్థానిక కార్యకర్తల అవసరత కూడా ఎంతో ఉంది.
- 2026 మే 21 నుండి 24లలో నిర్వహించబోతున్న తమిళనాడు వార్షిక సదస్సుకు సంబంధించిన సిద్ధపాటు, విచ్చేసే ఆహూతులందరి ఆత్మీయ పునరుజ్జీవం, దైవిక దిశా నిర్దేశాల కొరకు ప్రార్థించగలరు.
- ఏప్రిల్ 30 మరియు మే 2వ తారీకులలో మణిపూర్, అస్సాంలలో దేవుని పంటను కోయగల విశ్వాసభరిత పరిచారకుల ఎంపికకైన ఇంటర్వ్యూల నిర్వహణ కొరకు కూడా దయతో ప్రార్థించగలరు.

కార్యనిర్వాహక కమిటీ వారు, ప్రార్థనాపూరితంగా ఉత్తర భారతదేశానికి రెవ. ఎన్. రాజాదురై గారిని, దక్షిణ భారతదేశానికి రెవ. పి. పాల్ రాజు గార్లను క్రొత్త ఫీల్డ్ కార్యదర్శులుగా నియమించారని కూడా మీకు తెలియజేస్తున్నాను. 2026 ఏప్రిల్ 1వ తారీకు నుండి వీరిద్దరూ తమ తమ బాధ్యతలు చేపట్టనున్న సందర్భంలో, దేవుడు – తన పిలుపు,చిత్త ప్రకారమైన దిశానిర్దేశాలను, దైవిక జ్ఞానాన్ని, విధేయతలను వీరికి అనుగ్రహించి నడిపించునట్లు వీరిద్దరిని మీ ప్రార్థనలలో ఎత్తి పట్టుకోగలరు.

ఖాళీగా ఉన్న సమాధిని చూస్తూ, అక్కడ జరిగిన విషయాన్ని బట్టి అబ్బురుపడుతూ నిలిచిపోక, ఆ ఖాళీ సమాధిలో నుండి మనల్ని పిలిచిన ప్రభువుకు మనల్ని మనం పూర్తిగా సమర్పించుకొందుము గాక! అలాగే వాక్యానికి సాక్షులుగా ఉండటం మాత్రమే కాక, సమస్తానికి సార్వభౌమాధికారి యైన ఆ ప్రభువుకు సంపూర్ణ విధేయత కూడిన జీవితాల ను సమర్పించి జీవించుదుముగాక!

పునరుత్థానుడు, ఏలుచున్నవాడునైన ప్రభువు పరిచర్యలో,



**రెవ విజయ ప్రసన్న ఐజక్,** ప్రధాన కార్యదర్శి

# బలిపీఠం పై పెట్టబడిన జీవితం



నికోలస్ లుడ్విగ్ వోన్ జింజన్ డార్ఫ్ గారు 1700, మే 26 న జర్మనీలోని ఒక సంపన్న కుటుంబంలో జన్మించారు. ఒకరోజు ఆయన తన ప్రాంతంలో ప్రదర్శించబడుతున్న ఒక చిత్రకళా ప్రదర్శనకు వెళ్లడం జరిగింది. అక్కడ ఆయన, జీవ కళ ఉట్టిపడుతూ, సిలువపై వేలాడుతున్న యేసుక్రీస్తు చిత్రపటాన్ని చూసి, ఎంతో చలించిపోయారు. ఆ చిత్రపటం క్రింద- "నేను నీ కోసం ఇంత చేశాను. మరి నీవు నా కోసం ఏం చేశావు", అని వ్రాసి ఉంది. తక్షణమే ఆయన తన జీవితాన్ని క్రీస్తుకు సమర్పించుకున్నారు. అప్పుడు ఆయన, "నన్ను ఇంతగా ప్రేమించిన క్రీస్తు కోసం నేను ఇప్పటివరకు ఏం చేయలేదు. అయితే, ఇప్పటి నుండి ఆయన నన్ను ఎక్కడికి నడిపిస్తే అక్కడికి వెళ్తాను", అనే దృఢ నిర్ణయం తీసుకున్నారు. ఆయన1732లో, మొరేవియన్ మిషన్ ఉద్యమాన్ని స్థాపించి, 10 మంది సభ్యులు ఉన్న ప్రతీ సమాజానికీ 20 మంది మిషనరీలను పంపించారు. ఒక్క మిషనరీని కూడా పంపడం కష్టసాధ్యమైన ఆ సమయంలో, ఆయన వెస్టిండీస్ కు కూడా మిషనరీలను పంపించారు. అందుకు ఆయన, మిషనరీలను తమకు తాముగా బానిసలుగా అమ్మి వేసుకుని, వెస్టిండీస్ ప్రజల మధ్య బానిస బ్రతుకులు బ్రతుకుతూ, తమకు తాము ఆహారం సంపాదించుకుంటూ, త్యాగభరిత పరిచర్య చేసే విధంగా ఆ మిషనరీలను ప్రోత్సహిస్తూ, ఆ పని చేశారు.

## పిలిచే దేవుడు

రోమా 12:1 లో, అపోస్తలుడైన పౌలు రోమీయులకు వ్రాస్తూ - "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది" అని అనడాన్ని మనం చూడగలం. ఈ పత్రిక అంతటిలో పౌలు దేవుడు ఇచ్చే అనేక పిలుపుల గురించి తెలియజేస్తారు. అలాగే, దేవుడు తన పిలుపు విషయంలో పశ్చాత్తాపపడడు (రోమా 11:29) అని కూడా అంటారు. అలాగే ఆయన దేవుడిని, అపోస్తులునిగా ఉండటానికి తనను పిలిచిన దేవుడు అని (1:1), లేని వాటిని ఉన్నట్టుగా పిలిచే దేవుడని (4:17), సమస్త జనులను పిలిచే దేవుడని (1:6), తన ప్రజలు కాని వారిని సైతం పిలిచే దేవుడని (9:25) పరిశుద్ధులు, అపోస్తులులుగా ఉండుటకు పిలిచే దేవుడని (1:7) ఆయన సంకల్పాల కోసం పిలిచే దేవుడని (8:28), దేవుడ్ని గురించి మనకు పరిచయం చేస్తాడు. అలా పరిచయం చేసిన తర్వాత, సంఘం ఆయనకు తనకు తానుగా సంపూర్ణ విధేయత చూపిస్తూ, ఆయనకు సమర్పించుకోవాలని 12వ అధ్యాయంలో పౌలు మనకు పిలుపునిస్తారు.

## సమర్పణకై పిలుపు

"సమర్పణ"అనే పదం- పంటను అర్పించడం, అప్పగించుకోవడాన్ని లేక ఆశ్రయం పొందడానికి పర్యాయపదంగా వాడబడుతూ ఉంటుంది. సమర్పణ అంటే, మనకంటే అత్యధిక శక్తి గల పై అధికారానికి మరియు యాజమాన్యానికి సంపూర్ణ నియంత్రణను ఇచ్చివేయడం. హెబ్రీ భాషలో ఈ పదం "క్నీ" గా ఉపయోగించబడుతూ ఉంటుంది. అంటే, బేషరతు సమర్పణ అని అర్థం. తల్లి గర్భంలో మనం రూపించబడకముందే

మన గురించి తెలిసిన దేవుడు, మనల్ని పిలుస్తున్నారు. మనల్ని ఆయన హస్తాల్లోకి మనంతట మనమే సమర్పించుకోవడానికి ఆహ్వానిస్తున్నారు. రోమా 12 లో పౌలు, సమర్పణల గురించిన నాలుగు విషయాలను ప్రముఖంగా పేర్కొన్నారు.

## 1. శరీరాన్ని సమర్పించడం

మొదటిగా, మనం మన శరీరాలను దేవుని కొరకు సమర్పించుకోవాలని పౌలు తెలియజేస్తున్నారు. ఆయన 1 కొరింథీ 6:19,20లో, "మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదని మీరెరుగరా? విలువ పెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి" అని తెలియజేస్తారు. మనం, మన శరీరాలతో దేవుని తప్పక మహిమపరచాలి. ఎందుకంటే, ఈ శరీరాలు ఆయనకు చెందినవి కాబట్టి.

మన దేహంలోని ప్రతి అవయవమూ ఆయన్ని మహిమపరచడానికై మనకు ఇవ్వబడింది. దీని గురించి పౌలు తెలియజేస్తూ, మనం మన దేహంలోని భాగాలను దుర్నీతి సాధనాలుగా కాక పవిత్రతకైన సాధనాలుగా దేవునికి సమర్పించుకోవాలని తెలియజేస్తాడు (రోమా 6:13). మనలోని "ప్రాచీన పురుషుడు", క్రీస్తుతో పాటు సిలువ వేయబడాలనీ, తద్వారా శరీర సంబంధమైన పాపం ఆ ప్రాచీన పురుషుడితో పాటు సిలువలో కొట్టివేయబడాలని కోరుకుంటున్నాడు (రోమా6:6). కాబట్టి- మన కళ్ళు, నాలుక, చేతులు, కాళ్ల శోధనకు గురి చేసే సమస్త శరీర భాగాలు, క్రీస్తుతో పాటు సిలువ వేయబడాలి.

ఒకానొక సందర్భంలో, ఒక యవ్వన విశ్వాసి రైలు ప్రయాణంలో బైబిల్ చదువుతూ కూర్చున్నాడు. అప్పుడు అతనితో ప్రయాణిస్తున్న తోటి ప్రయాణికుడు పేకాటలో తమతో పాటు "ఒక చెయ్యి" వేయవలసిందిగా కోరారు. అప్పుడు అతను "క్షమించండి, నా చేతులు ఇంటి వద్దే ఉండిపోయాయి" అని బదులిచ్చాడు. వారు ఒకింత గందరగోళానికి గురవ్వగా, అతను "ఇప్పుడు నా వద్ద ఉన్న నా చేతులు యేసుకు చెందినవి. నా పాత చేతులను ఆయనకు సమర్పించాను. ఇక ఈ చేతులు పేకాట ఆడలేవు" అని వివరించాడు.

అవును ప్రియులారా, ఈ యవ్వనస్థుని వలె మనం కూడా మన శరీరంలోని అవయవాలన్నిటిని అనుదినమూ శోధనకు కాక క్రీస్తుకు సమర్పించుకోవాలి, తద్వారా ఆయన శరీరమనే ఈ సంఘంలో సాక్షులుగా జీవించాలి.

## 2. పరిశుద్ధతకై సమర్పణ

పౌలు తెలియజేసే రెండవ ముఖ్య అంశం "పరిశుద్ధత". పరిశుద్ధులుగా ఉండటకై మనం పిలవబడ్డాం. నేను పరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధులై ఉండుడి (లేవీ 19:2). పరిశుద్ధ దేవుని ఆరాధకులమైన మనం, సమస్త కల్మషం నుండి మనలను మనం క్రీస్తు రక్తంలో పవిత్రులుగా చేసుకుంటూ, పరిశుద్ధుడైన యేసుక్రీస్తును ఈ సమాజంలో ప్రతిబింబింప చేయాలి (2 కొరింథీ 7:1). పాపంతో నిండి ఉన్న ఈ ప్రపంచంలో పరిశుద్ధత అనే ప్రత్యేకతను మనం తప్పక కలిగి ఉంటూ, దాన్ని నిర్వహించుకుంటూ, కొనసాగించుకునే వారిగా ఉండాలి.

ఉత్తర అమెరికాలో ఉండే ఎర్మైన్ అనే ఒక చిన్న జంతువు, దాని స్వచ్ఛమైన తెల్లని ఉన్నికి ప్రసిద్ధి గాంచింది. వేటగాళ్లు దాని కలుగు బయట అశుద్ధాన్ని అలికి ఉంచినప్పుడు, అది వారి చేతుల్లో మరణం పొందడానికి సైతం సిద్ధపడుతుంది. కానీ, తన స్వచ్ఛతను కోల్పోవడానికి ఏమాత్రం ఇష్టపడదు. తన స్వచ్ఛమైన ఉన్నికి అది ఎంతో విలువనిస్తుంది. అదే విధంగా మనం కూడా, ఆత్మీయ పరిశుద్ధతను తప్పక, క్రమంగా పెంపొందించుకుంటూ వృద్ధి చేసుకోవాలి.

కేవలం ఐదు జ్ఞానేంద్రియాలు కలిగిన ఎర్మైన్ అనే ఈ చిన్న జంతువు, స్వచ్ఛత కోసం బలి అవ్వటానికి సైతం సిద్ధపడుతూ ఉండగా, యేసు విలువైన రక్తం చేత కొనబడిన మానవులమైన మనం, పరిశుద్ధతకు ఇంకెంత విలువనివ్వాలి? అందుకై ఇంకెంత సమర్పణా జీవితాన్ని కలిగి ఉండాలి?

## 3. దేవుని సంతోషపరిచే సమర్పణ

మూడవదిగా పౌలు, అనుకూలమైన (సంతోషపరిచే) అనే పదాన్ని ప్రత్యేకంగా వినియోగించారు. "ఇప్పుడు నేను మనుష్యుల దయను సంపాదించుకొన జూచుచున్నానా? దేవుని దయను సంపాదించుకొన జూచుచున్నానా? నేను మనుష్యులను సంతోషపెట్టగోరుచున్నానా? నేనిప్పటికిని మనుష్యులను సంతోష పెట్టువాడనైతే క్రీస్తు దాసుడను కాకయేపోవుదును" (గలతీ 1:10). నా దేవా, నీ చిత్తము నెరవేర్చుట నాకు సంతోషము (కీర్తన 48) అని దావీదు ప్రార్థిస్తాడు. ఇక దానియేలు విషయానికొస్తే, "నీవు బహు ప్రియుడవు" అని ప్రభువే మెచ్చుకున్నారు.

దేవుణ్ణి సంతోషింపజేసే వ్యక్తి, దేవుడు కోరుకునే పనులు

మాత్రమే చేస్తాడు. అందుకోసం ఎటువంటి త్యాగాలకైనా సిద్ధపడుతూ, ఆయన ప్రణాళికలను అమలుపరుస్తూ, తమ సంపూర్ణ హృదయంతో దేవుణ్ణి ప్రేమిస్తాడు.
భారతదేశ అపోస్తలుడుగా పిలవబడే సాధు సుందర్ సింగ్, తన క్రైస్తవ విశ్వాసం కొరకు తన కుటుంబాన్ని సైతం వదిలేసాడు. ఒకానొక సందర్భంలో అతని తండ్రి తన ఆస్తి, అందమైన పెళ్లికూతురు ద్వారా అతన్ని శోధించాడు. అందుకు సాధు సుందర్ సింగ్, "నేను ఇప్పటికే నా హృదయాన్ని నా ప్రియుడైన క్రీస్తుకు సమర్పించేశాను. నా హృదయంలోకి ఎవరికీ దీనికి చోటు లేదు" అని బదులిచ్చాడు. మనమైతే మన ప్రియ కుటుంబసభ్యులకే మన హృదయాలలో చోటు ఇస్తాం .సాధు సుందర్ సింగ్ వలె మనకోసం అంతులేని ప్రేమను చూపించిన క్రీస్తు కోసం మన హృదయాలను తప్పక సమర్పించుకోవాలి, ఆయన్ని సంతోషపరుస్తూ, ఆయనకు అనుకూలమైన జీవితాల్ని జీవించాలి.

### 4. సజీవ యాగ సమర్పణ

చివరిగా పౌలు, సజీవయాగ సమర్పణ గురించి తెలియజేస్తున్నాడు. సహజంగా, త్యాగం, ప్రాణ సమర్పణకు సంబంధించిన పదంగా వాడబడుతూ ఉంటుంది. మరి సజీవయాగ సమర్పణ అంటే ఏంటి? పాత నిబంధనలో రక్తాన్ని చిందించటం, సమర్పణగా చెప్పబడుతూ ఉంది. సజీవ సమర్పణ అంటే తనను తాను దేవుని బలిపీఠంపైకి తీసుకొచ్చుకోవడం. అది భౌతిక మరణం కాదు. అది- అహం, కోరిక, స్వచిత్తాలనే బలియాగ సమర్పణ.
అంటే నేను జీవించే జీవితం ఇక నా కోసం కాదు అని అర్థం. కీర్తనలు 118:17 లో దావీదు చెప్పినట్లు- "నేను చావను, సజీవుడనై యెహోవా క్రియలు వివరించెదను" అన్నట్లుగా మనం జీవించాలి. సమర్పణ అనే ఈ అనుదిన జీవిత ఆచరణ, మన జీవన శైలి- జీవించే జీవితం ఆయన కృపకు అప్పగించుకోవడం ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది.
సారాంశం: మనం చేయగలిగిన ఏకైక సముచిత ఆరాధన ఏదైనా ఉన్నది అంటే, అది సజీవయాగంగా మన జీవితాలను దేవునికి సమర్పించుకుని, ఆయన్ని సంతోషింపచేయటమే!

**– రెవ ఏ జాన్ డేవిడ్ రాజ్**
దామలచెరువు (విశ్రాంత మిషనరీ)- ఎఫ్ఎంపిబి

# దైవ పిలుపుకు విధేయత

## ఒకసారి మిషనరీవైతే, జీవితాంతం మిషనరీవే



దైవాజ్ఞకు విధేయత చూపుతూ, క్రీస్తు సువార్తను ప్రకటించడానికి, అనేకులను శిష్యులుగా చేయడానికి పంపబడే వారే మిషనరీలు. వీరు సాంస్కృతిక, సాంప్రదాయ, భౌగోళిక సరిహద్దులను దాటుకుని వెళ్తూ, సువార్త అందని ప్రజా సమూహాలకు సువార్త అందిస్తూ సంఘాల్ని నాటుతూ, ఆ సమాజాలలో ఆత్మీయ, సాంఘిక మార్పులను తీసుకువస్తూ ఉంటారు.
"మిషనరీ" అనే పదం, లాటిన్ భాషలోని "మిషియో" ( పంపే పని ) నుండి , గ్రీకు పదమైన "అపోస్టులోస్" (పంపబడినవాడు) ల నుండి స్వీకరించబడి, దైవాజ్ఞకు సంబంధించిన పరిచర్యకు వాడబడుతూ ఉంది. మిషనరీ అనేది పదం, ఒక వ్యక్తి ప్రత్యేకించబడుతూ, దేవుని పరిచర్యకు పంపబడి, సువార్తను పంచుతూ, విశ్వాస సమూహాలను స్థాపిస్తూ, స్థానిక భాష- సంస్కృతులకు గౌరవిస్తూ చేసే దైవ పరిచర్య ను సూచిస్తుంది.

విదేశీ మిషనరీలు భారతదేశాన్ని విడిచి వెళ్లిపోయిన తరువాతి కాలంలో, దేవుడు భారత దేశంలో మిశ్రమ సంస్కృతుల మిషనరీల తరాన్ని లేవనెత్తారు. నేడు వీరు, ఆయా మిషనరీ సంస్థలలో పరిచర్య చేస్తూ, తాము ఉచితంగా పొందిన రక్షణ బహుమానాన్ని, పాపక్షమాపణనూ సువార్త తెలియని ప్రజా సమూహాలకు తెలియజేస్తూ పరిచర్య చేస్తున్నారు.
ఇంకనూ మిగిలి ఉన్న విస్తారమైన ఆ పనినీ,ఆ దేవుని పిలుపుకు సంబంధించిన ఆ పనినీ, మన మిషనరీల నిబద్ధతనూ గుర్తించిన ఎఫ్ఎంపిబి కార్యనిర్వాహక కమిటీ వారు, అధికారికంగా ఒక కొత్త సూత్రాన్ని అమలులోకి తీసుకువస్తున్నారు, అది: "ఒకసారి మిషనరీయైతే, జీవితాంతం మిషనరీయే".
ఈ ప్రోత్సాహక విధానం, మిషనరీలు తాము పొందిన దైవ పిలుపు ప్రకారం, తాము పరిచర్య చేస్తున్న మిషన్ ఫీల్డ్‌లలోనూ,తాము పరిచర్య చేస్తున్న స్వరాష్ట్రాల బయటి ప్రాంతాలలోనూ తమ జీవితాంతం వరకూ మిషనరీగా పనిచేసేందుకు వెసులుబాటు కలిగిస్తుంది. ఏవిధంగానైతే విదేశీ మిషనరీలు మన భారతదేశానికి వచ్చి సదాకాలం నిలిచి ఉండే ముద్రను వేసి వెళ్లారో, అదేవిధంగా నేడు మన మిషనరీలు దైవరాజ్య విస్తరణ కోసం సరికొత్త పథాన్ని అనుసరిస్తూ చరిత్ర సృష్టించడానికై ఆహ్వానించబడుతున్నారు.
పైన తెలియజేయబడిన విధంగా, ఆయా మిషను ఫీల్డ్‌లలో దేవునికై స్థిరంగా నిలబడి, ధైర్యం ముందుకు కొనసాగడానికి, పరిచర్య చేయడానికై సిద్ధపడుతున్న మన విశ్రాంత మరియు అనుభవీయ మిషనరీలకు అవసరమైన ప్రార్థన, ఇతోధిక సహాయ సహకారాలను మీ నుండి కోరుతున్నాం.
**రెవ. ఏఎస్ ఫ్రాంక్లిన్ ఎం. వై. పాదం,** చైర్మన్ ఈసీ ఉప కమిటీ, (విశ్రాంత మిషనరీలను తిరిగి వినియోగించుకునే పరిచర్య).

# రాలిపోయిన గోధుమ గింజ



## నిరాశ నుండి నిజ దేవుని సేవకు
## శ్రీమతి సునీత సింగ్
## జీవితం, పరిచర్యా వారసత్వం

ప్రతీ తరంలోనూ, రూపాంతరను తీసుకువచ్చే దేవుని ప్రేమను నిశ్శబ్దంగా ప్రదర్శించే కొన్ని జీవితాలు ఉంటాయి. అటువంటి జీవితాలు- నిరీక్షణ, ఓర్పు, దైవిక ఉద్దేశాలను సమాజానికి విస్తారంగా పంచే జీవన సాక్ష్యాలుగా మిగులుతాయి. శ్రీమతి సునీత సింగ్ గారి జీవితం కూడా అటువంటిదే.

మహాత్మా గాంధీ గారి పుట్టిన రోజున, అనగా 1971 అక్టోబరు 2న బీహార్ లోని జగదీష్‌పూర్ లో జన్మించిన సునీత గారు, గాంధీ గారి వలెనే తన దర్శనాన్ని దేశమంతటా పంచుతూ ఆశీర్వాద కారకమయ్యారు. సంస్కృతి-సాంప్రదాయాలకు తీవ్రంగా కట్టుబడి ఉండే కుటుంబంలో పెరిగిన ఈమె, గ్రామీణ భారతదేశంలోని అనేకమంది బాలికల వలే కట్టుదిట్ట- సంఘర్షణాభరిత పరిస్థితులలో పెరిగి పెద్దవారవ్వడం జరిగింది.

చిన్న వయస్సులోనే శ్రీ. వీరేంద్ర కుమార్ గారిని వివాహం చేసుకున్న ఈమె, వివాహమైన తొలినాళ్లలో తీవ్ర మానసిక-ఆత్మీయ నిరాశా నిస్పృహలను ఎదుర్కోవలసి వచ్చిందనీ, అంతమాత్రమే కాదు,లోతైన తీవ్ర ఆత్మీయ బంధకాలను సైతం ఎదుర్కోవాల్సి వచ్చిందని, తన సాక్ష్యంలో తెలియజేశారు.

ఇటువంటి కఠిన పరిస్థితుల్లో, దేవుడు ఈమె జీవితంలో గొప్ప మార్పుకు శ్రీకారం చుట్టారు. దేవుని మహా కృపలో శ్రీ వీరేందర్ గారు జీసస్ ఫిల్మ్‌ను చూడడం జరిగింది.

అది ఆయనలో సత్యం, నిరీక్షణకైన అన్వేషణకు ఆజ్యం పోసింది. ఇది జరిగిన మరుసటిరోజే ఆయన తన భార్యను ఒక పాస్టర్ గారి వద్దకు తీసుకెళ్లి ప్రార్థన చేయించారు. ఆ ప్రార్థనలో సునీత గారు గొప్ప ఆత్మీయ స్వస్థతను, విడుదలను అనుభవించారు. ఆమెలోని నిరాశా- నిస్పృహల సంకెళ్లు తెగిపోవటంతో, ఆమె జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది.

ఎప్పుడైతే ఆ దంపతులు క్రీస్తును తమ సొంత రక్షకునిగా అంగీకరించారో అప్పుడు, బీద అణగారిన వర్గాల పరిచర్యకైన జీవితకాల పిలుపు వారికి అందింది. దానితో వారి వ్యక్తిగత జీవితాలు పూర్తిగా మారిపోయాయి. అప్పుడు సునీత గారికి- అడవులు,నదులు, కొండలు-లోయలు, అనే క్లిష్ట ప్రదేశాలలో- నిన్ను నడిపించే ప్రతీ స్థలంలో నీవు నన్ను సేవించగలవా? అనే గంభీర దర్శనాత్మక ప్రశ్న ఎదురయ్యింది. అప్పుడు ఆమె స్థిరమైన విశ్వాసంతో, "సేవిస్తాను ప్రభువా" అని, తన కుటుంబం, జీవితాలను హృదయపూర్వకంగా ప్రభువు పరిచర్యకు సమర్పించుకున్నారు.

1992లో స్నేహితుల సావార్తిక ప్రార్థన దళంలో చేరిన నాటి నుండీ, ఆమె భారతదేశమంతటా ప్రయాణిస్తూ, ఘనంగా గుర్తించుకోదగిన మిషనరీ పరిచర్య చేశారు. వీరు, తన భర్తతో కలిసి - హర్యాణ, ఉత్తర ప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ -కాశ్మీర్ మరియు బీహార్ లలోని అనేక మిషను ఫీల్డ్‌లలో పరిచర్య చేశారు.

త్యాగశీలత, ఓర్పు, దేవుని పిలుపుకు విధేయత చూపుతూ వీరు చేసిన పరిచర్య, ఆయా మిషను ఫీల్డ్ ఫలాలలో ఉట్టిపడుతూ కనపడేది. నలిగిపోతున్న వారి కోసం ప్రార్థిస్తూ, నిరుత్సాహంతో ఉన్న వారిని ప్రోత్సహిస్తూ, దయ-జాలులు చూపుతూ, ఆ మారుమూల గ్రామాలు, కొండలు లోయల్లో జీవించే గిరిజన ప్రజా సమూహాలకు సునీత గారు నిశ్శబ్దంగా క్రీస్తు సందేశాన్ని ప్రకటిస్తూ ఉండేవారు. "బీహార్ నుండి దేవుడు తీసుకొచ్చిన మదర్ థెరిస్సా" గా నేను ఆమెను అభివర్ణిస్తాను.

లోతైన ప్రార్థన, మానవీయ స్పర్శ, సుకుమారతతో కూడిన బలాధిక్యతలు కలిగిన గౌరవనీయ, సురుచిగా- సునీత గారిని అందరూ గుర్తించుకుంటారు. ఆమె తన భర్త పరిచర్యలో విశ్వాస్యతతో సహాయ సహకారాలు అందిస్తూ, ఆత్మీయ మార్గంలో తన కుటుంబాన్ని వృద్ధి చేశారు. దేవుడు ఈ దంపతులను ముగ్గురు కుమార్తెలతో ఆశీర్వదించారు. వీరందరూ బలమైన క్రైస్తవ విలువలు, కృప, మర్యాదసహిత ప్రేమలతో పెంచబడ్డారు.

2026 మార్చి 9 వ తారీఖున, తన భర్త మరియు కుటుంబ సభ్యులందరూ చుట్టూ చేరి ఉండగానే శ్రీమతి సునీత సింగ్ గారు పరలోక పిలుపును అందుకున్నారు. ఇప్పుడు ఆమె, ఇక ఏమాత్రం విచారం, దుఃఖం, నొప్పి, కన్నీళ్లు లేని ఆ పరలోకంలో దేవుని సన్నిధిలో సంతోషిస్తూ ఉన్నారు.

అర్థవంతమైన జీవితానికి- ఆస్తిపాస్తులు, పేరు-ప్రఖ్యాతులు, గుర్తింపు ఏమాత్రం అవసరం లేదనీ, దేవుని పిలుపుకు విశ్వాస్యత చూపుతూ, దయ జాలులతో ముందుకు నడిస్తే మాత్రం సరిపోతుందని ఆమె జీవితం మనకు జ్ఞాపకం చేస్తుంది. దేవుని పిలుపుకు విధేయత చూపుతూ, దేశ ప్రజలకై నిబద్ధతతో కూడిన త్యాగభరిత, మాదిరికర సేవా జీవితానికి సునీత గారి జీవితం గొప్ప ఉదాహరణయై నిలుస్తుంది. ఇన్ని సుగుణాలు కలిగిన సునీత సింగ్ గారిని కోల్పోవడం ఎఫ్ఎంపిబికి తీరని లోటు అని తెలియజేస్తున్నాను.

"భళా, నమ్మకమైన మంచి దాసుడా... నీ యజమానుని సంతోషములో పాలుపొందుము" అనే మత్తయి 25:21 లోని అద్భుత వచనం సునీత గారి పరిచర్యా వారసత్వానికి సారాంశంగా నిలుస్తుంది.

సత్యం, ప్రేమ, సేవతో కూడిన సునీత సింగ్ గారి విశ్వసనీయ పరిచర్యా మార్గం, నేటి మన సమాజానికీ, ముందున్న తరాల వారికీ నిరంతర ప్రేరణగా నిలువనున్నది.

**శ్రీ జాన్ సామ్యూల్**
అధ్యక్షులు- ఎఫ్ఎంపిబి.



# ఎఫ్ఎంపిబి మిషనరీల ప్రతిష్ట

## 7- 8 మార్చి 2026 | క్యు.ఎం.బి. చర్చి, విశాఖపట్నం

*"వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మ నేను బర్నబాను సౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను. అంతట వారు ఉపవాసముండి ప్రార్థనచేసి వారి మీద చేతులుంచి వారి ని పంపిరి." అ.కా 13:2,3*

మన దేశ 15 రాష్ట్రాలలో పరిచర్య చేస్తున్న 52 మంది మిషనరీలు కలిసి రాగా సర్వశక్తిమంతుడైన దేవుని నామానికి మహిమను ఆపాదిస్తూ ఎఫ్ఎంపిబి వారి మిషనరీల ప్రతిష్టా కూడిక నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో, ఆయా మిషనరీలకు దాతృత్వం వహిస్తున్న విశాఖపట్టణ సహోదరీ - సహోదరులు మరియు 300 మంది ప్రార్ధనా బృంద నాయకులు, సహకారులు మరియు ప్రముఖ దైవ సేవకులు పాల్గొన్నారు.

విశాఖపట్టణ క్యూఎంబి చర్చిలో, 2026 మార్చి 7వ తారీఖున (శనివారం), 52 మంది మిషనరీలు తెల్లని వస్త్రాలు ధరించి, హృదయపూర్వకంగా– "సేనావోంకా యెహోవా, హమారే సంగ్ సంగ్ హై; యాకూబ్ కా పరమేశ్వర్, హమారా ఊంఛా ఘర్ హై" (సైన్యములకు అధిపతియైన యెహోవా మా పక్షాన ఉన్నాడు; యాకోబు దేవుడు మా ఉన్నత దుర్గమై ఉన్నాడు) అనే కీర్తనను "ఏక స్వరం"తో ఆలపించారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా విచ్చేసిన, మన ప్రధాన కార్యదర్శిగారైన రెవ. విజయ్ ప్రసన్న ఐజక్ గారు, దైవ పరిచర్యలో ప్రతి ఒక్కరి బాధ్యత, భాగస్వామ్యాల గురించి దైవ వర్తమానాన్ని అందించారు. ఎఫ్ఎంపిబి ఫీల్డు కార్యదర్శి గారైన రెవ. సాల్మన్ జ్ఞాన శేఖరన్ గారు పరిచర్యకు సంబంధించిన అనేక అంశాలను తెలియజేశారు. ప్రాదేశిక కార్యదర్శి గారైన రెవ ఆర్.జె.బి.వి. ప్రసాద్ గారు ముఖ్య అంశాలను ప్రకటించారు. సహో. షేక్ సుభాని, సహో. బంగారు నాయుడు గార్లు తీవ్ర సవాళ్లతో నిండిన జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్ లలో తాము చేస్తున్న పరిచర్య గురించిన అనేక విషయాలను, తమ సాక్షాల్ని పంచుకోగా, సంఘమంతా చలించిపోయింది.

**– సహో. ప్రజ్వల్**

మిషనరీలను దైవ పరిచర్యకై ప్రతిష్టించే ప్రార్థనను, యూనియన్ చాపెల్ పాస్టర్ గారైన రెవ రాజేష్ పక్కి గారు మరియు స్థానిక పాస్టర్లు చేశారు. ఈ మిషనరీల కోసం దాతృత్వం వహిస్తున్న వారి కోసం, క్యూఎంబి చర్చి పాస్టరు గారైన రెవ.

జి. స్టీఫెన్ పీటర్ గారు ప్రార్థించారు. కల్వరి సేవారత్న- కల్వరి బాప్టిస్ట్ చర్చి పాస్టర్ శ్రీ. పి.వి. ప్రసాద్ గారు, క్యూఎంజి చర్చికి చెందిన శ్రీ ఇస్సాక్ గార్లు మరియు అనేక మంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమానంతరం ఏర్పాటు చేసిన ప్రేమా విందులో అందరూ సంతోషంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానంతరం, ఆయా మిషనరీలకు దాతృత్వం వహిస్తున్న వారు ఆయా మిషనరీలకు తమతమ ఇళ్ల వద్ద ఆతిథ్యమిచ్చారు. తద్వారా వారి మధ్య పరస్పర ప్రేమాభిమానాలు దృఢ సంబంధాలు ఏర్పాడుతాయి మరియు వారి మధ్య ప్రార్థన ఇతోధిక సహాయ సహకారాలకు తగిన వెసులుబాటు కలుగుతుంది. అంతమాత్రమే కాదు, ఆయా మిషనరీలకు దాతృత్వం వహిస్తున్న వారు ఆయా మిషనరీలకు తగిన బహుమానాలు ఇచ్చి సత్కరించారు.

ఈ మిషనరీల ప్రతిష్ఠా కూడిక ప్రభావం మరుసటి రోజూ కొనసాగింది. ప్రతిష్ఠింపబడిన మిషనరీలు తమకు దాతృత్వం వహిస్తున్న వారి సంఘాలను దర్శించి, అక్కడ దైవ వర్తమానాలతో పాటు తమ సాక్ష్యాల్ని పంచుకుని అక్కడి పాస్టర్ల చేత ప్రార్థనలు చేయించుకున్నారు.

ఈ ఆశీర్వాదభరిత కార్యక్రమాన్ని నిర్వహింపచేసిన యేసుక్రీస్తు వారి నామానికి మహిమ ఘనత ప్రభావాలు చెల్లిస్తున్నాం. అంతమాత్రమే కాదు, కూడివచ్చిన వారందరికీ ప్రయాణ ఆశీర్వాదాలతో పాటు మంచి ఆరోగ్యం, భద్రత, కాపుదల మరి యు మన మిషనరీలకు దాతృత్వం వహించేందుకు అనేకులను ప్రేరేపించిన దేవుని నామానికే నిరంతరం మహిమా ఘనత ప్రభావాలు కలుగును గాక! ఆమెన్.

– సహో. వన్య ఫ్రాన్సిస్

# మహిమా ప్రవేశం



రెండు దశాబ్దాల పాటు చురాచాంద్‌పూర్ లో ఎఫ్ఎంపిబి పరిచర్యకు ఘన విశ్వాస్యతతో సేవలందించి, దైవ పరిచర్యకు శక్తికి మించి తోడ్పడిన మన గౌరవ మొబిలైజేషన్ కార్యదర్శి గారైన ఉప కె. సోంగ్ఖోతున్ గారు (85) పరలోక పిలుపును అందుకున్నారని తెలియజేయడానికి ఎంతో చింతిస్తున్నాం.

తన ఇంటి వద్దనే ఉంటూ, స్వల్ప అనారోగ్యానికి గురైన ఉప కె. సోంగ్ఖోతున్ గారు 2026 మార్చి 12వ తారీఖు సాయంత్రం 7:12 నిమిషాలకు ప్రభువు పిలుపునందుకున్నారు. అనుభవశీల గౌరవ సలహాదారైన వీరు, తన అంతిమ శ్వాస వరకు, చురాచాంద్ పూర్ లో ఎఫ్ఎంపిబికి పరిచర్యకు ఎప్పుడు అవసరమైనా తన విలువైన సూచన, సలహాలు ఇస్తూ నిబద్ధతతో కూడిన పరిచర్య చేశారు. అత్యాసక్తితో కూడిన నిబద్ధత, సడలని విశ్వాసం, త్యాగశీలతతో వీరు చేసిన పరిచర్యల కారణంగానే, చురాచాంద్‌పూర్ లో ఎఫ్ఎంపిబి వారి పరిచర్య ఎంతగానో ఫలభరితమైంది.

దేవుని పట్ల ఘనవిశ్వాసంతో వారు చేసిన పరిచర్య, విడిచి వెళ్లిన ఘన వారసత్వ పరిచర్యలను బట్టి దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాం. వీరి అకాల మరణం, భయభక్తులతో కూడిన వీరి ఘన నాయకత్వ- మాదిరికర జీవితం సంఘానికి పెద్ద లోటును కలుగజేస్తుందన్నది వాస్తవం.

వీరి మృతితో దుఖసాగరంలో మునిగి ఉన్న వారి కుటుంబికులను సర్వశక్తిమంతుడైన దేవుడు ఆదరించును గాక!

– రెవ. పి.త్వాంగ్ ఖాన్మప్,
ప్రాంతీయ కార్యదర్శి, ఎన్ ఈ ఐ మొబిలైజేషన్.

# మెచేరి ఫీల్డ్

## సేలం జిల్లా






### పరిచయం

మెచేరి పట్టణం, తమిళనాడు రాష్ట్ర సేలం జిల్లా మెట్టూర్ తాలూకాలో ఉంటుంది. సేలం అనే పదానికి పర్వతాలు చుట్టుకొని ఉన్న ప్రాంతమని అర్థం. ఇది "ఉక్కు నగరం"గాను, "మామిడిపండ్ల నగరం" గాను ప్రసిద్ధి గాంచింది. ఈ ప్రాంతం, క్రీస్తుపూర్వం 3వ దశాబ్దంలో నుండే ఉనికిలో ఉంటూ- పాండ్యులు, పల్లవులు, విజయనగర సంస్థానాదీశుల ఏలుబడిలో ఉంటూ ఉంది. 1965 వ సంవత్సరంలో, పరిపాలనా సౌలభ్యం కొరకు సేలం జిల్లాను సేలం, ధర్మపురి జిల్లాలుగా విభజించడం జరిగింది.

సేలం ప్రాంతం, ఏర్కాడ్ కొండల పాదాల వద్ద ఉంటుంది. ఈ ప్రాంతం వెండి ఉంగరాల తయారీకి ప్రసిద్ధి గాంచింది. ఇక్కడే, కావేరి నది మీద నిర్మించబడిన ప్రఖ్యాత మెట్టూర్ డ్యామ్ కూడా ఉంది. ఈ డ్యామ్, సర్ జార్జ్ స్టాన్లీ గారి పర్యవేక్షణలో 10000 మంది కూలీలు, మేస్త్రుల భాగస్వామ్యంతో 9 సంవత్సరాల కాలంలో పూర్తి చేయబడి 1935లో ప్రారంభించబడింది. అందుకే ఈ రిజర్వాయర్‌ను స్టాన్లీ రిజర్వాయర్ అంటారు. తమిళనాడులోని ఇది అతి పెద్ద రిజర్వాయర్‌యైన ఈ డ్యాం ఎత్తు 214 అడుగులు, వెడల్పు 171 అడుగులు. ఇందులో సుమారుగా 9347 కోట్ల క్యూబిక్కు అడుగుల నీటిని నిల్వ చేయవచ్చు. ఈ డ్యాము వద్ద, రెండు హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ స్టేషన్లు కూడా ఉన్నాయి.

### మెచేరి గురించి క్లుప్తంగా

మెచేరి టౌన్,19 పంచాయతీల సమాహారం. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ టౌన్ లో 6330 గృహాలు ఉన్నాయి. ప్రస్తుతం ఇక్కడి జనాభా 38,300 మంది. మెచేరి అనే పదం మెయ్చాల్, ఏరి అనే పదాల కలయిక. ఆవులు మరియు దూడలు మేతమేసే ప్రదేశమని దీని అర్థం.

### పరిశ్రమలు- వృత్తులు

తమిళనాడులోని అతిపెద్ద ఉక్కు కర్మాగారమైన జిందాల్ స్టీల్ వర్క్స్ వారి కర్మాగారం ద్వారా మెచేరి మరియు దాని

చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల వారికి ఉపాధి లభిస్తుంది. దీంతో పాటు ఇక్కడ ఉన్న ఇటుక తయారీ పరిశ్రమలు వ్యవసాయం, పశుపోషణ, చేనేత, వస్త్ర పరిశ్రమలు వంటి వాటి ద్వారా కూడా ఇక్కడి వారికి జీవనోపాధి లభిస్తుంది. ఈ ప్రాంతంలోని సుమారు 5000 మందికి, చేనేత మరియు వస్త్ర పరిశ్రమల ద్వారా జీవనోపాధి లభిస్తుంది. ఇక్కడి రైతులు- వేరుశనగ, వరి, తృణధాన్యాలు మరియు జొన్నలు పండిస్తారు. స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఇక్కడ జరుగుతున్న కొన్ని రకాల చిరు వ్యాపారాలు మరియు చిన్న తరహా పరిశ్రమలు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి.

## స్థానిక ప్రజ, వారి విశ్వాసాల నేపథ్యం

జీవనోపాధి నిమిత్తం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బహుళ జన సముదాయం మెచేరిలో కనిపిస్తుంది. ఈ ప్రాంతంలో 0.3% మంది ముస్లింలు ఉన్నారు, వారికి ఎటువంటి ఆరాధనా ప్రదేశమూ ఇక్కడ లేదు. ఈ ప్రాంతానికి వలస వచ్చిన 0.2 % మంది క్రైస్తవులు, మెట్టూరులో ఉన్న చర్చికు ఆరాధనకై వెళ్తారు. ఈ మధ్యనే ఇక్కడ క్రైస్తవ ఆరాధన కొరకు ఒక సిఎస్ఐ చర్చి నిర్మించబడింది.

ఇక ఇతర ప్రజానీకమంతా తమ సాంప్రదాయక ఆచారాలను మరియు వివిధ రకాల ఉప దేవతలు, గురువులను ఆరాధిస్తారు. ఈ ప్రాంతంలో తమ తమ పూర్వీకులు నాటి దేవాలయాలకు వెళ్లే వారి సంఖ్యయే ఎక్కువ, వారెవ్వరికీ క్రైస్తవ్యం లేక ఇతర విశ్వాసాలపై ఏమాత్రం ఆసక్తి లేదు.

## మిషను ఫీల్డ్ ప్రారంభం

మెచేరి ఫీల్డ్, 20 సంవత్సరాలకు పూర్వమే ప్రారంభించబడినప్పటికీ, అవుట్ రిచ్ కార్యక్రమాలు చాలా నెమ్మదిగా జరుగుతున్న కారణంగానూ మరియు ఆత్మల రక్షణా క్రమం ఉదాసీనంగా ఉండటం కారణంగానూ ఈ ఫీల్డ్ మూసివే-యబడింది. 12 సంవత్సరాల తరువాత అంటే 2021 ఆగస్టు నెలలో కుటుంబంగా అక్కడికి వెళ్లిన మిషనరీల కారణంగా ఈ ఫీల్డ్ పరిచర్యకై మరలా తెరవబడింది. అప్పటినుండి చుట్టుపక్కల ఉన్న 10 గ్రామాలనూ సందర్శిస్తూ, అక్కడి వారికి సువార్త అందిస్తూ, అక్కడ ఉన్న కుటుంబాల కొరకు ప్రార్థిస్తూ ఉన్నాం. కొంతమంది సువార్తకు ఆకర్షితులవుతున్నప్పటికీ ఎక్కువశాతం మంది ప్రార్థనా కూడికలకు హాజరవ్వడానికి ఏమాత్రం సుముఖంగా లేరు.

## పరిచర్యా క్రమం

మా ప్రస్తుత పరిచర్య:

- వ్యక్తిగత సువార్త
- కొత్త గ్రామాల్లో ఔట్రీచ్ పరిచర్య
- ప్రతీ ఇంటి గృహ సందర్శన
- ఆసక్తి కలిగిన కుటుంబీకుల ఇళ్లవద్ద చిరు ప్రార్థన, సువార్త కూడికల నిర్వహణ

## పరిచర్యా సవాళ్లు

1. కుటుంబ- సామాజిక ఒత్తిళ్లు మరియు ఇతర భయాల కారణంగా అనేకులు సువార్తను అంగీకరించడానికి జంకుతున్నారు.
2. ఆయా విశ్వాసాలలో ఉన్న కట్టుబాట్లు మరియు మూఢనమ్మకాలు
3. కొన్ని ప్రత్యేక ప్రజా సమూహాల నుండి ఎదురవుతున్న వ్యతిరేకతలు
4. క్రమంగా నిరంతరంగా ప్రార్థనా కూడికలు నిర్వహించుకోవడానికి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
5. ఉన్న కొద్దిమంది విశ్వాసుల మధ్య ఉన్న ఐక్యతను సామాజిక- తెగల సంబంధిత వ్యవహారాలు చెడగొడుతున్నాయి.

## ప్రార్థనాంశాలు

- సామాజిక మరియు ఇతర భయాలను వీడి ఇక్కడ వారందరూ ధైర్యంగా సువార్తను స్వీకరించుటకు.
- విగ్రహారాధన మరియు మూఢనమ్మకాల నుండి విడుదల కొరకు.
- సువార్తను వ్యతిరేకిస్తున్న వారందరి హృదయాలు తెరవబడుటకు.
- ఇక్కడ ఉన్న గ్రామాలన్నిటిలో బలమైన ప్రార్థనా బృందాలు స్థాపించబడుటకు.
- వివిధ నేపథ్యాల నుండి వచ్చి క్రీస్తును అంగీకరించిన విశ్వాసులందరి ఐక్యత కొరకు.
- మన ప్రభువు రక్షకుడైన యేసుక్రీస్తు వారి చెంతకు చేరి అనేకులు సువార్తను అంగీకరించుటకై ఈ ప్రాంతంలో దేవుడు అనేక ద్వారాలు తెరచుటకు.

# మణియాంబాడి సంఘ చరిత్ర

## మరకట్ట క్లస్టర్

దేన్కణికొట్టయ్ ప్రాంతం

తమిళనాడు జోన్



**రచయిత: శ్రీమతి డి ఆగ్నస్ ఎడ్వర్డ్**

### సాధారణ వివరాలు

మణియాంబాడి గ్రామం, తమిళనాడు రాష్ట్ర క్రిష్ణగిరి జిల్లా కేళమంగళం బ్లాకులోని దేన్కణికొట్టై తాలుకాలో ఉంటుంది. బిక్కనపల్లి పోస్టాఫీసు పరిధిలోకి వచ్చే ఈ గ్రామంలో సుమారుగా 250 కుటుంబాలు నివసిస్తున్నాయి.

వీరిలో ఎక్కువ శాతం మంది వ్యవసాయాధారిత రోజువారి కూలీలే. ఈ గ్రామంలో- ఆచార్య, వన్నియార్, ఆది ద్రవిడర్, లింగాయత్, బలిజ నాయుడు లతో పాటు కొద్ది సంఖ్యలో ముస్లింలు జీవిస్తున్నారు.

### సంఘ ప్రారంభం

దేన్కణికొట్టై ప్రాంతం, 1983లో శ్రీ వి థామస్- శ్రీమతి వసంత థామస్ లనే మొట్టమొదటి మిషనరీ కుటుంబం ద్వారా పరిచర్యకై తెరవబడింది. దేవుడు 1987లో, ఇరుదుకొట్టై కి చెందిన డాక్టర్ జాన్సన్ గారి ద్వారా అద్భుత స్వస్థతలను చేసి మణియంబాడి గ్రామానికి సువార్తను తీసుకువచ్చారు. మణియంబాడి లో మొట్టమొదటిగా క్రీస్తును అంగీకరించిన వ్యక్తి శ్రీ.శాఖప్ప అనే హైందవ దేవాలయ పూజారి. బాప్తిస్మం తర్వాత ఆయన తన పేరును శ్రీ.శామ్యూల్ శాఖప్పగా మార్చుకున్నారు.

### శ్రీ శామ్యూల్ శాఖప్ప గారి సాక్ష్యం

ఒకానొక సందర్భంలో, మణియంబాడి దేవాలయ పూజారిగా పనిచేసే శ్రీ శాఖప్ప గారి జీవితం ఒక గొప్ప మలుపు తిరిగింది. పెన్నగారంలో విద్యాభ్యాసం చేసే వారి కుమారుడు దురాత్మబారిన పడ్డాడు. అనేక పూజలు, మంత్ర తంత్రాలు, హోమాలు చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. పైగా పిల్లవాడి పరిస్థితి మరింత క్షీణించసాగింది. అనేకుల సలహా మేరకు, శాఖప్ప గారు మంచాన పడి ఉన్న తన కుమారుడిని ఇరుదుకొట్టై లోని డాక్టర్ జాన్సన్ గారి వద్దకు బస్సులో తీసుకువెళుతూ ఉండగా, ఆ బస్సులోనే ఆ పిల్లవాడు మృతి చెందాడని వారికి తోచింది.

అయితే డాక్టర్ జాన్సన్ గారు ఆ పిల్లవానికి చికిత్స చేస్తూ, ఆ కుటుంబ సభ్యులను బయట వేచి ఉండమని చెప్పారు, ఆ రాత్రంతా ఆయన ఆ పిల్లవాని కోసం ప్రార్థించారు. దేవుడు ఆ బిడ్డను దురాత్మబారి నుండి విడుదల చేశారు. తెల్లవారుజామున ఆ బాబు సంపూర్ణ స్వస్థత పొంది, నడుచుకుంటూ తన తండ్రిని చేరాడు. ఈ అద్భుతకార్యంతో చలించిపోయిన శాఖప్ప గారు విగ్రహారాధనను వదిలివేశారు. కొత్త నిబంధన గ్రంథాన్ని తీసుకుని, సువార్త విన్న ఆయన, ఆయన కుటుంబమంతా క్రీస్తును తమ సొంత రక్షకునిగా అంగీకరించింది.

స్థానిక సువార్తికుడైన శ్రీ పేతురు మునియప్ప గారు ఆ కుటుంబాన్ని తరచుగా దర్శిస్తూ, వారిని బాప్తిస్మం వైపుకు నడిపించారు. మొదటగా శ్రీ శాఖప్ప గారు, ఆ తర్వాత వారి కుటుంబమంతా పంచపల్లి డ్యాం వద్ద బాప్తిస్మం తీసుకుని, క్రీస్తును అనుసరించడం మొదలుపెట్టారు.

### ఆరాధన ప్రారంభం

శాఖప్ప గారి బాప్తిస్మం తర్వాత, శ్రీ పేతురు మునియప్ప గారు క్రమం తప్పకుండా మణియంబాడి ని సందర్శిస్తూ, అక్కడ ఆరాధనను ప్రారంభించారు. మిషన్ చరిత్ర నమోదు

పుస్తకాల ప్రకారం, 1987 సెప్టెంబర్ నెలలో ఇక్కడ ఆరాధన ప్రారంభమైంది.
క్రమంగా, శ్రీ శాఖప్ప గారి అన్నదమ్ములు, వారి అల్లుడు శ్రీ డేనియల్ మాధు గారితో పాటు ఇతర గ్రామస్థులు కూడా క్రీస్తుని అంగీకరించటం మొదలుపెట్టారు.

### శ్రీ. డానియల్ మాధు గారి సాక్ష్యం

క్రీస్తును అంగీకరించడానికి ముందు తాను క్రైస్తవేతర విశ్వాసానికి చెందిన వాడనని డాక్టర్ శ్రీ డేనియల్ మాధు గారు తెలియజేశారు. తమ మామగారు క్రీస్తును అంగీకరించిన తర్వాత, తమ కుటుంబం కూడా మెల్లగా క్రీస్తు మందలో చేరిందని చెప్పారు. మొదట్లో తాను తీవ్ర మద్యపానం చేస్తూ ఉండేవాడినని, తన కుటుంబం అనేక సమస్యలతో ఉండేదని, తాము తీవ్ర బీదరికంలో ఉండేవారమనీ తెలియజేశారు. శ్రీ శాఖప్ప గారు తనతో సువార్త పంచుకున్న తరువాత, తన జీవితం ఎంతగానో మారిపోయింది అని తెలియజేశారు. తాను మారిన తర్వాత తన కుటుంబమంతా క్రీస్తుని సొంత రక్షకునిగా అంగీకరించిందని తెలియజేశారు. శ్రీ పేతురు మునియప్ప గారు తమ గ్రామంలో ఆరాధనను ప్రారంభించి, తన కుటుంబానికి హోసూరు లో బాప్తిస్మం ఇచ్చారన్నారు.

### సంఘ ఎదుగుదల

మణియంబాడి లోని విశ్వాసుల అన్నదమ్ములు, కుటుంబ సభ్యులు మరియు బంధువులూ క్రీస్తు రక్షణను వ్యక్తిగతంగా అనుభవిస్తూ, క్రీస్తు మందలో చేరుతూ ఉండటంతో సంఘం విస్తరించింది.
డాక్టర్ జాన్సన్ గారి అద్భుత స్వస్థతా పరిచర్య కూడా సంఘ ఎదుగుదలకు ముఖ్య కారణమైంది.

### శ్రీ ఆండ్రూ శెలప్ప గారి సాక్ష్యం

వీరు, యవ్వనస్థునిగా ఉన్నప్పుడే, సువార్త కరపత్రాలు ద్వారా క్రీస్తు గురించి తెలుసుకున్నారు. ఆ సమయంలో ఆయనకు టైఫాయిడ్ సోకింది. గ్రామస్థులు అతనికి దురాత్మ సోకిందని భావించారు. అతని తల్లిదండ్రులు అతన్ని మాంత్రికవేత్తలు వద్దకు తీసుకువెళ్లి కాజల్, తలిస్మాన్ల (అంత్రాలు) ను కట్టించడంతో అతని పరిస్థితి మరింతగా దిగజారింది. ఆ తర్వాత, ఇరుదుకొట్టై లో ఉన్న డాక్టర్ జాన్సన్ గారి వద్దకు తీసుకువెళ్లడంతో ఆయన అతని పరిస్థితి విషమించిందని గ్రహించి అతని స్వస్థత కై ప్రార్థించారు. ఆ సమయంలో మన మిషనరీ శ్రీ రాజన్ ఆండ్రూస్ గారు ఆసుపత్రిని సందర్శించి, లాజరు వర్తమానాన్ని అతనికి అందించి, దేవుని శక్తి గురించి తెలియజేశారు మరియు అతని శరీరంపై ఉన్న తాయత్తుల న్నిటినీ తీసివేశారు. 15 నిమిషాల ప్రార్థనానంతరం, ఏడు రోజుల్లో అతనికి స్వస్థత లభించగలదని ప్రకటించారు. ఆ తరువాత మరాందహళ్లి చర్చిలో బాప్తిస్మం తీసుకోమని తెలియజేశారు. ఆరు రోజులు పూర్తవుతుండగానే, అతను ఒకటిన్నర ముద్దల రాగి సంగటిని తినగలిగేవాడు. ఏడవ రోజున, అతను తన తల్లిదండ్రుల అనుమతి తీసుకోకుండానే మరాండహళ్ళి కి వెళ్లి హృదయపూర్వకంగా బాప్తిస్మం తీసుకున్నాడు .1990 లో నాటి ఆ కాలంలో, ఆయన శ్రీ వి థామస్ గారి ద్వారా బాప్తిస్మం పొందారు.
అదే సమయంలో ఇక్కడ ప్రారంభించబడిన వయోజన విద్యా కార్యక్రమానికి 62 మంది వయోజనులు హాజరయ్యేవారు. ఆ తర్వాత 60 మంది విద్యార్థులు వయోజన విద్యా కేంద్రానికి రావడం మానుకోవడంతో, ఆ ఉపాధ్యాయుడి సైతం అక్కడికి రావడం మానేశారు. ఆ తర్వాత, ఒకటిన్నర సంవత్సరాలు పాటు శ్రీ ఆండ్రూ గారు తనకు తానుగా కూడబలుక్కుంటూ బైబిల్ చదవడం ప్రారంభించి, బైబిల్ ధ్యానాన్ని అలవాటు చేసుకున్నారు. ఆ తర్వాత రెవ వరదరాజన్ గారు మరియు ఇతరుల చేతుల మీదుగా వీరి వివాహం మణియంబాడి చర్చిలో నిర్వహించడం జరిగింది.

### శ్రీ నహన్ గారి సాక్ష్యం

మొట్టమొదటి విశ్వాసి శ్రీ శాఖప్ప గారి బంధువైన శ్రీ నహన్ గారు వివాహ కార్యక్రమాల్లో మృదంగం వాయించేవారు. కృష్ణగిరి జిల్లాకు చెందిన ఆయన, మద్యపాన బానిసై ఉండటంతో, విశ్వాసులైన అతని తల్లిదండ్రులు తోబుట్టువులు అతని కోసం ప్రార్థించి చేసే సూచనలు సలహాలను అతను ఏమాత్రం పట్టించుకునేవాడు కాదు. రెండు సంవత్సరాలు పాటు అతడు ఇరుముడి ధరించి, 41 రోజుల దీక్షను పాటించేవాడు. అయితే తిరిగి వచ్చే సమయంలో, అతనికి అనేక అప్పులు దర్శనమిచ్చేవి. మూడోసారి అతను తన సహోదరుల నుండి కేవలం 10 రూపాయలు తీసుకుని దర్శనానికి వెళ్ళాడు. అలా కొండ ఎక్కే సందర్భంలో అతను కొండపై నుండి పడిపోయాడు, అతని ఇరుముడి అతని నుండి 15 మీటర్ల దూరంలో పడిపోయింది, అతనికైతే ఏ హానీ కలగలేదు. ఆ సమయంలో అతను ఆ విగ్రహం ముందు నిలబడి, ఒక్క నిజమైన దేవుడే ఉన్నాడు అని ప్రకటిస్తూ, విగ్రహారాధనను వదిలేశాడు.
తన గ్రామానికి తిరిగి వచ్చిన అతను తన కుటుంబ సభ్యుల ముందు క్రీస్తును అంగీకరించి, కొద్దికాలం తర్వాత పంచపల్లి డ్యాం వద్ద బాప్తిస్మం తీసుకున్నాడు. నిరుపేదయైన అతనికి, దేవుడు ఏ లోటూ లేకుండా ఆశీర్వదిస్తూనే ఉన్నాడు.

**శ్రీమతి. తబితల్ (కనగ) గారి సాక్ష్యం**

శ్రీమతి తబితల్ (కనగ) గారు, ఒసల్లి గ్రామ క్రైస్తవేతర కుటుంబంలో జన్మించి, మణియాంబాడికి చెందిన క్రైస్తవుడ్ని వివాహం చేసుకున్నారు. వివాహానంతరం పాస్టర్ ఆండ్రూస్ గారు వారి ఇంటిని సందర్శిస్తూ వారి కొరకు ప్రార్థిస్తూ ఉండేవారు. మొదట్లో ప్రార్థించడం తెలియని కనగం గారు, ఆ ఇంటిలో దేవుని ఉనికిని కనుగొంటూ ఉండేవారు. ఆదికాండం నుండి బైబిల్ చదవాలనే నడిపింపు కలిగి ఉండేవారు. బైబిల్ చదివిన తర్వాత ఆమె యేసుక్రీస్తే నిజమైన దేవుడని గ్రహించారు. వివాహమైన రెండు మూడు నెలలకే ఆమె క్రీస్తును అంగీకరించి బాప్తిస్మం తీసుకున్నారు. తబితల్ గారి పెంకుటింటి పై ఒక కొబ్బరి చెట్టు పడటంతో అది పూర్తిగా పడిపోయింది. కొంతకాలం పాస్టరు గారి ఇంటిలో నివసించిన తర్వాత, వారికి దేవుని కృపతో పక్కా ఇల్లు మంజూరైంది. దేవుడు ఆమెను ఇద్దరు కుమార్తెలతో ఆశీర్వదించారు. కొంతకాలం తర్వాత, వారు తెల్లవారుజామున మూడు- నాలుగు గంటలకు దేవుని ప్రార్థిస్తూ ఉండగా, దేవుడు వారికి ఆకాష్ అనే కుమారుడ్ని కూడా అనుగ్రహించారు.

## ఇతరుల సాక్ష్యాలు

**శ్రీ అరుణ్** గారు, పాస్టర్ గారి ఆహ్వానం మేరకు ఆరాధనకు హాజరవుతూ ఉండేవారు. బైబిల్ చదవడం, ప్రార్థించిన తర్వాత ఆయన క్రీస్తు గురించి తెలుసుకుని తాను పనిచేసే చోట సువార్తను పంచడం ప్రారంభించారు. వీరి ద్వారా ల క్ష్మక్క మరియు ఆమె కుటుంబం క్రీస్తును అంగీకరించింది. అరుణ్ గారి ద్వారా క్రీస్తు గురించి తెలుసుకుని జవనసంద్రం సంఘానికి హాజరైన ముగ్గురు తోటి పనివారి పిల్లలకు స్వస్థతలు కలిగాయి.

**శ్రీ యువరాజు** గారు మొదట్లో ప్రార్థనకు వచ్చే వారిని వెక్కిరించడం కోసం ప్రార్థనకు వచ్చేవారు. అయితే, మూడు వారాల తర్వాత ఆయన కూడా తీవ్రంగా ప్రార్థనా చేయటం మొదలుపెట్టారు. కుటుంబంలో అనేక అవరోధాలు ఏర్పడినా 2012 వ సంవత్సరంలో శ్రీ జేమ్స్ గారి ద్వారా బాప్తిస్మం పొంది, మద్యపాన మరియు ఇతర చెడు అలవాట్లను వదిలివేశారు.

## నవజీవన్ సేవ మండలి (ఎన్ఎస్ఎం)

ఎన్ఎస్ఎం వారి సామాజిక కార్యక్రమాలైన- రోడ్లు వేయటం, మేకల పెంపక ప్రోత్సాహం, మొక్కల పెంపకం, పాఠశాలలు నడిపించడం, పుస్తకాలు, కొత్త బట్టలు ఇవ్వడం, ట్యూషన్ తరగతులు నిర్వహించడం వంటి అనేక కార్యక్రమాల ద్వారా కూడా సంఘం విస్తరించింది. మొదట్లో ఈ బహుమానాలు పొందటానికి అనేకులు సంఘానికి వచ్చేవారు,ఇప్పుడైతే నిజ విశ్వాసులతో సంఘం నిండిపోయింది.

## సంఘ స్థలం

1989 ఏప్రిల్ నెలలో 50 రూపాయలు బయానా ఇవ్వడం ద్వారా చర్చి నిర్మాణానికై 15 సెంట్ల భూమిని కొనడం జరిగింది. ఆ సమయంలో శ్రీ పేతురు మునియప్ప గారు మరియు శ్రీ రాజన్ అండ్రూస్ జ్ గార్లు ఇక్కడ పరిచర్య చేస్తూ ఉన్నారు.

సంఘము సమాజము

గతంలో - అలహల్లి, సమంధ్ కొట్టై, బిక్కనపల్లి, ఎల్లూర్ లకు చెందిన వారు ఇక్కడి ఆరాధనకు హాజరయ్యేవారు. అయితే, కుల వివాదాల కారణంగా వారు సంఘానికి రావడం మానుకున్నారు. ప్రస్తుతం, కేవలం మణియంబాడీ గ్రామస్తులే ఇక్కడి ఆరాధనకు హాజరవుతున్నారు. వీరందరూ ఆది ద్రవిడర్ తెగకు చెందినవారు.

## చర్చి నిర్మాణం

మట్టి గోడలతో నిర్మించబడిన సెయింట్ ఆండ్రూస్ చర్చి విస్తీర్ణం, 40x20 అడుగులు. మొదట్లో పెంకులతో నిర్మించబడిన ఈ చర్చికి, 2000 సంవత్సరంలో సిమెంట్ రేకులు అమర్చబడ్డాయి. స్థానిక విశ్వాసుల శ్రమదానంతో నిర్మించబడిన ఈ చర్చి నిర్మాణానికి ఎటువంటి అవరోధాలు ఏర్పడలేదు. 1990 ఏప్రిల్ 12వ తాలీఖున గ్రామస్తులందరి సమక్షంలో, ఈ చర్చి దైవ మహిమార్థం ప్రతిష్టించబడింది.

## సంఘ కార్యక్రమాలు

ఈ చర్చికి శ్రీ శామ్యూల్ శాఖప్ప, శ్రీ ఆండ్రూస్ శెలప్పగార్లు సంఘ పెద్దలుగా వ్యవహరిస్తారు. ప్రతినెలా నిర్వహించే రాత్రి కూడికకు 25 నుండి 30 మంది హాజరౌతారు. ప్రతి నెలా శ్రీ ఆండ్రూ శెలప్ప గారి పరిచర్యలో బల్లారాధన జరుగుతుంది.

## ప్రార్థనాంశాలు

- గ్రామంలోని చిన్నారులు ఆదివారపు ఆరాధనకు రాకుండా చేసేందుకై, క్రైస్తవ వ్యతిరేక బృందాలు ఆ సమయంలోనే ట్యూషన్ తరగతులు నిర్వహిస్తున్నాయి.
- కుల వివాదాల కారణంగా ఇతర గ్రామాలకు చెందిన వారు మణియంబాడీ విశ్వాసులతో కలిసి ఆరాధించటానికి సమ్మతించడం లేదు.
- రానున్న రోజుల్లో ఈ సంఘం మరిన్ని ఫలాలు ఫలించుటకు.

# పథ నిర్దేశకులు



## మార్క్ డానియల్ బన్టెయిన్
(1923 - 1989)

## భారతదేశ పేదలకు సేవ చేసిన మిషనరీ

మార్క్ డానియల్ బన్టెయిన్, భక్తి శ్రద్ధ నిబద్ధతలు కలిగిన మిషనరీ. ఆయన జీవితం నిరుపేదలు, దీనుల పట్ల దయాజాలులు చూపిన యేసుక్రీస్తు వారి జీవితాన్ని లోతుగా ప్రతిబింబిస్తుంది. ఆయన కెనడాలోని మనిటోబా, విన్నిపెగ్ నందు నివసించే పెంతెకోస్తు పరిచారకుని ఇంట 1923 జనవరి 26వ తారీఖున జన్మించారు. చిన్ననాటి నుండే మిషనరీల జీవిత చరిత్రలను వింటూ, ప్రేరణ పొందుతూ పెరిగిన మార్క్ తన జీవితాన్ని దైవ పరిచర్యకు సమర్పించుకోవాలనే బలమైన కోరికను కలిగి ఉండేవాడు.

రేడియో ప్రసారకునిగా ఉద్యోగం చేస్తున్న మార్క్ కు, తన జీవనోపాధిని విడిచి సంపూర్ణకాల పరిచర్యకు సమర్పించుకోమనే శక్తివంతమైన దైవ పిలుపు అందింది. హల్దా మన్రోను వివాహం చేసుకున్న తర్వాత, ఆయన రేడియో ప్రసారకుని ఉద్యోగానికి రాజీనామా చేసి, కెనడాలోని సస్కాత్చేవన్ లో పాస్టర్ గా పరిచర్య చేయటం ప్రారంభించారు. ఆ తర్వాత ఆయన- తైవాన్, శ్రీలంక, ఫిలిప్పీన్స్, హాంకాంగ్, జపాన్ వంటి పలు దేశాలలో సువార్తికునిగా పరిచర్య చేసి మిశ్రమ సంస్కృతుల పరిచర్యలో ఎంతో విలువైన అనుభవాన్ని గడించారు.

### భారతదేశానికి పిలుపు

1954లో దేవుడు ఇచ్చిన స్పష్టమైన పిలుపుకు విధేయత చూపుతూ మార్క్ మరియు హల్దా లు మూడు నెలల సముద్ర ప్రయాణం చేస్తూ, ఒక సంవత్సరం వయస్సున్న తమ చిన్నారి కుమార్తె బోనీను తమ చేతులతో పట్టుకుని భారతదేశంలోని కలకత్తాను చేరుకున్నారు. మొదట్లో, వారు ఇక్కడ ఉన్న పేదవారికి కేవలం ఒక సంవత్సరం పాటు పరిచర్య చేసి వెనుతిరుగుదామనుకున్నారు. అయితే వారు చూసిన, ఎదుర్కొన్న అమానవీయ, దుర్భర పరిస్థితులు జీవితాంతం వారు ఇక్కడే ఉండి విధేయత, త్యాగభరిత జీవితాలతో పేదలకు పరిచర్య చేసేలా చేశాయి.

వారు, ఒక ఖాళీ స్థలంలో చిన్న గుడారం వేసుకుని, క్రీస్తు సువార్తను ప్రచురిస్తూ తమ పరిచర్యను ప్రారంభించారు. అటువంటి ఒకానొక కూడికలో, ఒక వ్యక్తి లేచి నిలబడి మార్కు గారి మాటలకు అడ్డుపడుతూ, “బోధకుడా! ముందు మా కడుపులను నింపు, ఆ తర్వాత మా హృదయాలలో పరలోక దేవుని ప్రేమతో నింపు” అని అన్నాడు.

ఈ మాటలు మార్క్ హృదయంలోకి చొచ్చుకుని పోయాయి, తద్వారా ఆయనకు తనదైన పరిచర్య గురించిన పూర్తి గ్రహింపు లభించింది. దానితో ఆయన పరిచర్యయే మారిపోయింది. ఆయన, సువార్తను మాటలతో కాక దయజాలులతో కూడిన క్రియలతో చేయాలని గ్రహించారు.

### కలకత్తా మెర్సీ మిషన్ పుట్టుక

ఆ నిర్ధారిత ఉద్విగ్న క్షణం,1964లో కలకత్తా మెర్సీ మిషన్ స్థాపించడానికి కారణమైంది. ఈ మిషన్, ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చడానికి, నిరుపేద బాలబాలికలకు విద్యనందించడానికీ, దీన రోగులకు ఆరోగ్య సంరక్షణ అందించే సంపూర్ణ దోహదకార మిషన్ గా రూపు దాల్చింది.

### దేవుని దర్శనానికి లోబడి

- కలకత్తా చుట్టుపక్కల ప్రాంతాల్లోని విద్యకు నోచుకోని వేలాది మందికి, విద్యా సంబంధిత ఆశ-నిరీక్షణను అందించేందుకు కలకత్తాలో ‘ద అసెంబ్లీ ఆఫ్ గాడ్ పాఠశాల’ స్థాపించబడింది.
- పేదలకు చికిత్సనందించేందుకు ప్రారంభమైన అతి చిన్న వైద్యశాల, నేడు అసంఖ్యాక ప్రజలకు ఆరోగ్య సంరక్షణ అందించే బహుళ ప్రత్యేక ఆసుపత్రిగా మారిపోయింది.

### పరిచర్య విస్తరణ, ఎదుగుదల

మార్క్ డానియల్ బన్టయిన్ గారు కోలకత్తా మహానగరంలో ఉన్న అసెంబ్లీ ఆఫ్ గాడ్ చర్చి పాస్టర్ గా అనేక సంవత్సరాలు

వ్యవహరించి, కలకత్తాను కేంద్రంగా చేసుకొని ఉత్తర భారత దేశంలో 900 కు పైగా సంఘాలను నాటారు. అంతమాత్రమే కాక, ఆయన సామూహిక ప్రజా మాధ్యమమైన రేడియో ద్వారా- హిందీ, ఇంగ్లీషు, బెంగాలీ భాషలలో వివిధ సువార్త కార్యక్రమాలను నిర్వహించి, ప్రసారం చేసి, భారతదేశమంతటా విస్తరించి ఉన్న కోట్లాది మందికి ప్రభావవంతమైన సువార్త పరిచర్య చేశారు.

### జీవించి ఉన్న పరిచర్యా వారసత్వం- ధైర్యశాలి హల్డా బన్టయిన్

1989 జూన్ 4న మార్క్ బన్టయిన్ గారి ఆకస్మిక మరణంతో, హల్డా బన్టయిన్ గారు కోల్‌కత్తాలోనే నిలిచి ఉండాలనీ, దేవుడు ఇచ్చిన దర్శనాన్ని కొనసాగిస్తూ మిషన్‌ను మరింతగా ముందుకు తీసుకు వెళ్లేందుకై ఎంతో ధైర్యంతో కూడిన నిర్ణయం తీసుకున్నారు. పురుషులు అత్యధిక శాతం ఆధిపత్యం చేసే పరిచర్యా సమాజంలో, హల్డా గారు ధైర్యం స్థిరత్వం విశ్వాసాలతో నిండిన నాయకత్వ లక్షణాలు చూపుతూ, పరిచర్యను ముందుకు తీసుకెళ్తున్నారు.

ఆమె నాయకత్వంలో కలకత్తా మెర్సీ మినిస్ట్రీ ఖండాంతరాలకు విస్తరించి, నేడు 21 దేశాలకు పైగా దేశాలలో ఉన్న బీదలకు ప్రేమ, ధైర్యాలతో బలపరుస్తూ ఈ పరిచర్య ముందుకు కొనసాగించారు. నేడు, వారి కుమార్తె బోని సైతం తన ఇతర కుటుంబ సభ్యులతో మరియు అంతర్జాతీయ బృందం సభ్యులతో, ఈ పరిచర్యా వారసత్వాన్ని కొనసాగిస్తూ ఉంది. బోనీ, నిపుణత కలిగిన నర్సుగా శిక్షణ తీసుకుని, ఫోరాసిక్ శస్త్ర నిపుణుడైన తన భర్త డాక్టర్ జిమ్ తో కలిసి పరిచర్యలో పాల్గొంటోంది. మెర్సీ హాస్పిటల్ పరిచర్య లో అమూల్యమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉన్న ఈ ఇద్దరు వృత్తి నిపుణులు, శాస్త్ర సాంకేతికత-దయాజాలలతో కలిపిన పరిచర్యను చేస్తున్నారు.

### ముగింపు

మార్క్ డానియల్ బన్టయిన్ గారి జీవితం, దేవుని పిలుపుకు, విధేయతా విశ్వాసాలతో కూడిన క్రియా సేవలకు శక్తివంతమైన సాక్ష్యంగా నిలుస్తుంది. ఆయన, కేవలం సువార్తను ప్రకటించడం మాత్రమే కాక, ఆకలి దప్పులతో ఉన్న వారికి ఆహారం అందించారు, విద్య కు నోచుకోని వారికి విద్యను, వ్యాధిగ్రస్తులకు చికిత్సను మరియు నిరీక్షణ లేని వారికి నిరీక్షణను అందించారు. కలకత్తా వీధులలో ఉన్న కడు బీదల పట్ల దేవుని పిలుపు వలన పొందిన తనదైన దర్శనాన్ని ఆయన విశ్వవ్యాప్తంగా ఉద్యమంగా ముందుకు తీసుకువెళ్లి, ప్రపంచమంతటి లో ఉన్న బీద వారందరి జీవితాలను మార్చడానికి బహుగా పరిశ్రమించారు. ఆ ఉద్యమం నేటికీ కొనసాగుతూనే ఉంది.

## శ్రద్ధాంజలి



శ్రీ పీటర్ పెర్సీ ప్రభాకరరావు ఇమ్మరాజ్ గారు (జననం 1926 ఆగస్టు 26) మరియు శ్రీమతి సిల్వియా శ్యామలాదేవి ప్రభాకరరావు ( జననం 1933 ఆగస్టు 9) గార్లు సికింద్రాబాద్ లో ఎఫ్.ఎంబిబి ప్రార్థనా భాగస్వాములుగా మరియు విశ్వాససహిత సహకారులుగా, దైవభక్తి గల దంపతులుగా జీవించారు. వీరు, సాక్ష్య భరిత జీవితాలను జీవిస్తూ అసంఖ్యాక కుటుంబాలకు మిషను దర్శనాన్ని పరిచయం చేస్తూ, ప్రభు పనిలో ప్రేరణాపూర్వక భాగస్వామ్యాన్ని కలిగి జీవించారు. వారు, తాము జీవించినంత కాలమూ ప్రభువుతో తాము చేసిన వాగ్దాన-నిబద్ధతల పట్ల స్థిరంగా నిలబడి, తమ అంతిమ శ్వాస వరకూ విశ్వాసంతో ప్రభుని సేవించారు. దంపతులుగా వీరు, అసంఖ్యాక విశ్వాసులకు, విశ్వాసుల కుటుంబాలకూ గొప్ప ప్రోత్సాహక, ఆశీర్వాద వనరులుగా నిలిచారు. దేవుని సార్వభౌమాధికార చిత్తంలో, వీరిద్దరూ ఒక్క వారం ఎడబాటులోనే ప్రభు పిలుపునందుకున్నారు. శ్రీ.పీటర్ పెర్సీ ప్రభాకర రావు గారు, 2025 డిసెంబర్ 22వ తారీఖున మహిమా ప్రవేశం పొందగా, శ్రీమతి సిల్వియా శ్యామలాదేవి గారు, ఆయనను అనుసరిస్తూ 2026 జనవరి 23 తారీఖున మహిమా ప్రవేశం చేశారు. ఆ దంపతులిద్దరి మాదిరికర, శక్తివంతమైన సాక్ష్యాన్ని బట్టి దేవుని స్తుతిస్తున్నాం. వారు విడిచి వెళ్లిన కుటుంబ సభ్యులకు దేవుడు తన ఆదరణ, శాంతి సమాధానాలు, పరలోక రాజ్య నిరీక్షణను అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నాం.

**– ఎఫ్ఎంబిబి కుటుంబం,** సికింద్రాబాద్




## పుట్టిన రోజు

దౌజోపావ్ గైట్, చుంగ్‌లెన్‌లెల్ సింగ్సట్, శ్రీమతి మెలోడి దింసోంటింగ్ వైఫై, సియాన్‌లున్‌తంగ్ జౌటి, లియాన్ సిన్ తాంగ్ హెచ్

# జమ్మూ

## నరోత్

### సియాన్ లున్ తంగ్ జౌ టి & లింగ్ నెయ్ హెయ్

స్తుతి: రాజ్ భాగ్ ప్రాంతంలో నిర్వహించిన 3 రోజులు ఉపవాస ప్రార్థనా కూడికలను బట్టి, అదే సమయంలో 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు సండే స్కూల్ నిర్వహించి వారి ఆత్మీయ ఎదుగుదలకై దేవుడు కృప చూపారు. వ్యాపారంలో తీవ్ర నష్టాలు ఎదురై, పిల్లల పాఠశాల ఫీజులు కూడా కట్టుకోలేని దీనస్థితిలో మానసికరుగ్మత బారినపడిన పరానికి ప్రార్థనల ద్వారా పున వ్యాపారాభివృద్ధి జరిగింది. ఈ ప్రాంత గిరిజనులకు సువార్త అందించడంలో దైవ కృపను బట్టి. ప్రార్థన ద్వారా దురాత్మ కబంధ హస్తాల నుండి శ్వేతకు దైవిక విడుదలను బట్టి.

ప్రార్థన:మాదకద్రవ్య బానిసత్వం నుండి షఫీ,రోహిత్, ఈశ్వర్ దాస్, బిందు, డానియల్ జార్జ్, పరస్ విడుదల కొరకు. కత్తువా జిల్లాలోని గుజ్జర్ మరియు ఇతర గిరిజన తెగల మధ్య జరిగిన సువార్త పరిచర్య ద్వారా అనేక హృదయాలు దేవుని అంగీకరించుటకు. యశోద, మంగళ్, సునీత, లక్ష్మి యొక్క కుటుంబాలు మరియు కుశాల్, మాన్వి, విజయ్, రోహిత్ బిందు లు తమ విశ్వాసాన్ని బహిరంగపరచుటకు. శస్త్ర చికిత్స తర్వాత కూడా కూర్చోవడానికి సైతం ఇబ్బందిపడుతున్న శశి బాలు, సంపూర్ణ స్వస్థత కొరకు. నగ్రిపలాల్, జట్టాన, మహిచక్, సోన్దాలిలలో ఆగిపోయిన పరిచర్య పున ప్రారంభమవుటకు.

## ప్రార్థన తెచ్చిన విజయం

మహారాష్ట్రలోని పెయింత్ ఫీల్డులో ఉన్న బోర్వాద, దన్వాద గ్రామాలలో ఉన్న మిషనరీలు, విశ్వాసులకు తీవ్రమైన అవరోధాలు ఎదురవ్వసాగాయి. ఆయా గ్రామాలలోని ప్రజలు ధన్వాద పంచాయతీలో సమావేశం ఏర్పాటు చేసి, క్రైస్తవ ఆరాధనను పూర్తిగా ఆపివేయాలని తీర్మానం చేయ తలంచారు. అందుకై 2026 జనవరి 27వ తారీఖును ఖరారు చేశారు. మన మిషనరీలు, విశ్వాసులు 2026 జనవరి 26వ తారీకు రాత్రి బోర్వాద గ్రామంలో ప్రార్థనా కూడిక నిర్వహించి, ఈ సమస్యకై ప్రత్యేకంగా ప్రార్థించారు. మరుసటి రోజు ఉదయం, మన విశ్వాసులు ధన్వాద పంచాయితీ కు హాజరయ్యారు. అక్కడ, క్రైస్తవ వ్యతిరేకులు, క్రైస్తవ ఆరాధనలను నిలిపివేయాలని డిమాండు చేశారు. మన విశ్వాసుల సంఖ్య కొద్దిగా ఉన్నప్పటికీ, దేవుడు వారికి జ్ఞానం అణకువలతో మాట్లాడే ప్రేరణ ఇచ్చారు, ఆ తర్వాత వారు తమ సాక్ష్యాల్ని పంచుకున్నారు. ఇదంతా విన్న పంచాయతీ అధికారులు, ఆరాధనలను ఆపివేసే అధికారం తమకు లేదని, ఒకవేళ అలా చేస్తే చట్టపరమైన అవరోధాలు ఏర్పడతాయని అందరికీ సూచించారు. ఈ సూచన తర్వాత క్రైస్తవ వ్యతిరేకులు మన విశ్వాసుల పట్ల ఉన్న విష అభ్యంతరాలను వెనక్కి తీసుకున్నారు. ప్రార్థనలు విని, విపత్తుల్లో విజయం అనుగ్రహించే దేవుడైన మన దేవునికి స్తోత్రములు.




### పుట్టిన రోజు

వి. సెంథిల్ మురుగన్, జెబరోజ్ విజయన్
శ్రీమతి ఆలివ్ జెన్నిఫర్ నతానియేల్ ఎడ్వర్డ్,

## రేయ్సి

### షేక్ సుభాని & ఏమి బాక్య

స్తుతి: హెర్వాల్, సుల్‌పత్ర గ్రామాలలో నిర్వహించిన రాత్రి కూడికల ద్వారా దేవుడు అనేకులను బలంగా స్పృశించారు. ఉన్నత వర్గానికి చెందిన రెండు కుటుంబాలు క్రీస్తు రక్షణ జ్ఞానంలోకి వచ్చాయి. సాతాను కబంధహస్తాల నుండి బయటపడిన మంత్ర, మను. రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న అంజలికి ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. ఈ ప్రాంతంలో మొట్టమొదటిసారిగా యవ్వనస్తుల శిబిరాన్ని నిర్వహించగలిగాం, హాజరైన అనేకులు దైవ వాక్యాన్ని విని హృదయంలో కదిలించబడ్డారు. వారిలో అనేకులు తమ తమ జీవితాలను దేవునికి సమర్పించుకొనుటను చూసి ఎంతో సంతోషించాం. దైవ రాజ్య విస్తరణ కొరకు సరికొత్త తరాన్ని ఏర్పరచుకుంటున్న దేవునికి స్తోత్రాలు.

ప్రార్థన: మన విశ్వాసి కుమార్తెయైన తానియా కు దైవభక్తి కలిగిన తగిన జీవిత భాగస్వామి లభించుటకు. సిర్పత్ గ్రామ విశ్వాసురాలైన పూజ తాను ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులలో విశ్వాసంలో స్థిరంగా నిలబడుటకు. శూల్, సిర్పత్, ముత్తల్, సాంబ గ్రామాలలో మన పరిచర్యతో ముడిపడి ఉన్న వారందరి రక్షణార్థం మరియు వారు మన కూడికలన్నిటికీ హాజరై ఆత్మీయంగా ఎదుగుటకు. నిర్వహించబోతున్న "క్రీస్తును అంగీకరించు" అనే సువార్త కార్యక్రమ నిర్వహణకు అవరోధాలు ఏర్పడకుండుటకు. సంఘ పెద్దల శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారందరూ దేవుని కృపా జ్ఞానాలలో వృద్ధి చెంది, మన కాపరిని పోలిన ఫలభరిత జీవితాన్ని జీవించుటకు. ఈ మంచి పనులన్నిటిని ప్రారంభించిన ప్రభువే వాటిని విజయవంతంగా పూర్తి చేయునట్లు ఎడతెగక విశ్వాసంతో ప్రార్థిద్దాం.




### పుట్టిన రోజు

శ్రీమతి మరియమ్మల్ పాల్ సాలోమోన్,
ఆర్. ఐజక్, దౌడ్ టుడు, శ్రీమతి బ్యూలా మురళీధరన్,
శ్రీమతి జయ సౌందరి జెబరాజ్ శామ్యుల్,
రబీంద్ర ముర్ము, శ్రీమతి మాయ దినేష్ దావర్

# హిమాచల్ ప్రదేశ్

## కర్సోగ్

### పవన్ కుమార్ & ప్రభాషినీ దేవి

స్తుతి: తీవ్ర కడుపు నొప్పితో బాధపడిన బాలుడైన ఆర్ను కు, తన తల్లి ప్రార్థనల ద్వారా దైవిక స్వస్థత పొందాడు. దురాత్మ బారినపడి రాత్రుళ్లు కేకలు పెట్టే స్వప్నకు, మన విశ్వాసుల ప్రార్థన ద్వారా దైవిక విడుదల లభించింది. ఈ ప్రాంతంలో ఎదురవుతున్న అనేక అవరోధాల మధ్య సైతం తన నిరంతర కృపను మా పట్ల చూపుతూ, అనేక ద్వారాలు తెరుస్తూ పరిచర్య జరిగిస్తున్న దేవునికి స్తోత్రాలు.

ప్రార్థన: కోజోలిన్ ను సంఘానికి రాకుండా అడ్డుపడుతున్న ఆమె భర్త రక్షణ కొరకు. అనేక సంవత్సరాలుగా బిడ్డల కోసం ఎదురుచూస్తున్న సునీత గర్భఫలం కొరకు. వ్యవసాయం మరియు ఇతర పనిపాటలు చేస్తున్న విశ్వాసులందరికీ దేవుడు మంచి ఫల సాయాన్ని అనుగ్రహించుటకు. దైవ రాజ్య విస్తరణకై పనిచేస్తున్న మన మిషనరీలు, ఇతర పరిచారకులకు దేవుడు మంచి ఆరోగ్యాన్ని ఇచ్చుటకు, అన్ని కీడుల నుండి తప్పించుటకు.

# పంజాబ్

## బుధలాడ

### ప్రతాప్ రాహంగ్ & రష్మి

స్తుతి: బుధలాడ, తల్వాండి, మునక్, బరేట లలో జరుగుతున్న పరిచర్యను బట్టి. బిరోకే కలన్ గ్రామంలో చర్చిని నిర్మించడానికి గ్రామ పెద్ద అనుమతి లభించింది. నిరంతర ప్రార్థన ద్వారా దురాత్మ బారి నుండి పాలో కౌర్ కు విడుదలను బట్టి. మునక్ సంఘ ఆరాధనకు హాజరవుతున్న ఒక కొత్త కుటుంబంను బట్టి. విశ్వాసంలో జారి పోయి తిరిగి సంఘంలో చేరిన ఒక కుటుంబంను బట్టి.

ప్రార్థన: చోటియాన్, బిరోకే కలన్, దరియాపూర్ గ్రామాలలో నిర్వహించబోతున్న సత్సంగ్ కూడికల కొరకు. చోటియాన్, పురూర్, చెక్ బాయికే, కిషన్ఘర్ గ్రామాల్లో నిర్వహించబోతున్న జీసస్ ఫిల్మ్ పరిచర్య కొరకు. బుధులాడ చర్చి పైకప్పు పునర్నిర్మాణ పనుల కై అవసరమైన ఆర్థిక, ఇతర వనరుల కొరకు.




### పుట్టిన రోజు

శ్రీమతి గ్రేసి స్టాన్లీ జార్జ్, శ్రీమతి గౌరమ్మ శ్వేత అమరేంథిరన్, శ్రీమతి అన్నా రోసిలిన్ ఐజక్ ఎబెల్

## లెప్రోగగా

### ఇస్సాక్ ఏబెల్ & అన్న రోసలిన్

స్తుతి: కదీలా బస్తీ గ్రామంలో మొదటిసారి నిర్వహించిన రాత్రి కూడికను బట్టి. దీర్ఘకాల అనారోగ్యంతో బాధపడుతున్న సోనియాకు స్వస్థతను బట్టి. బనియా తెగకు చెందిన రామ్‌కా బాయి కి ప్రార్థనల ద్వారా దురాత్మబారి నుండి స్వస్థత కలిగి, ఆమె ఇప్పుడు క్రీస్తుని అంగీకరించింది. కదీలా బస్తీ, జగత్పురా గ్రామాలలో అనుదిన ప్రార్థనా కూడికల నిర్వహణకు దేవుడు కృప చూపారు.

ప్రార్థన: కదీలా బస్తి,ఉల్న గ్రామాలలో జరుగుతున్న సువార్త పరిచర్యను దేవుడు ఫలభరితం చేయుటకు. విశ్వాసంలో జారిపోయిన మిట్టూ సింగ్, కరంసింగ్, సోనియా పునరుజ్జీవం కొరకు. దైవ కృపలో, ప్రభుత్వ పథకం ద్వారా గృహ నిర్మాణ రుణం పొందిన దర్శన్, తన ఇంటిని చక్కగా నిర్మించుకోగలుగుటకు. మత్తు పదార్థాలు అమ్ముతున్న రాంసింగ్ మారుమనస్సు కొరకు.

# ఉత్తరాఖండ్

## దినేష్ పూర్

### శివకుమార్ & సుశీల మారక్

స్తుతి: మొట్టమొదటిసారిగా మూడు గ్రామాలలో సువార్త పరిచర్య జరిగింది. మన విశ్వాసి కుమార్తె జ్యోతి వివాహాన్ని, వారి గ్రామంలో క్రైస్తవ పద్ధతిలో నిర్వహించడానికి దేవుడు కృప చూపారు. మూత్రాశయ సమస్యతో బాధపడుతున్న ప్రియాంకకు ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. కిడ్నీలో రాళ్లతో బాధపడుతున్న ప్రభు అనే 10 సంవత్సరాల బాలుడికి తన తల్లిదండ్రుల ప్రార్థన ద్వారా సంపూర్ణ స్వస్థత కలిగింది.

ప్రార్థన: శైలీగంజ్ గ్రామ పంబేచా పాల్ కుటుంబం క్రొత్తగా క్రీస్తును అంగీకరించింది, వారి స్థల వివాదం సమసిపోవుటకు. తేజ బలియా ను సంఘానికి రాకుండా అడ్డుకుంటున్న ఆమె కుటుంబ సభ్యుల మారుమనస్సు కొరకు. వ్యాపారంలో నష్టాలు చవిచూస్తున్న ధర్మ పాల్, ఓం ప్రకాష్ లను దేవుడు ఆశీర్వదించుటకు. సువార్త ప్రకటించబడుతున్న అన్ని ప్రాంతాల్లో ప్రజల రక్షణ కొరకు.




**పుట్టిన రోజు**

రామకృష్ణ అగ్గిబడ, బాలాజి నేతలం, అమరేంథిరన్, శ్రీమతి జెబ గ్రేస్ డేవిడ్, శ్రీమతి రుక్మిణి హెవ్రోన్

## మల్దన్ చౌర్

### శిశుపాల్ & అనిత

స్తుతి: నిర్వహించిన చిన్నారుల శిబిరానికి 35 మంది హాజరై, దైవ వాక్యాలు నేర్చుకున్నారు. హిమ్మత్ పూర్ లో వస్తున్న పరిచర్యా పరిచయాలను బట్టి. జీపు బృందం ద్వారా జరుగుతున్న పరిచర్యకు ఎటువంటి అవరోధాలు ఏర్పడకుండుటకు. క్రీస్తును అంగీకరించిన నలుగురిని బట్టి.

ప్రార్థన: కనియూ, దాండియూ గ్రామాలలో కొత్తగా ప్రార్థనా కూడికలకు హాజరవుతున్న వారందరి రక్షణార్థం. ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న మిట్టు, మెలూత్ స్వస్థత కొరకు. అజయ్, గీత, సుఖవిందర్, గుర్మీత్, ఆయుష్ రక్షణార్థం. మద్యపాన బానిసత్వం నుండి బయటపడలేకపోతున్న విశ్వాసుల కొరకు.

## కిచ్ఛా

### బిభాభాపాణి & బితికా నాయక్

స్తుతి: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం నుండి పూరన్ సింగ్ కు దేవుని అద్భుత కాపుదలను బట్టి. క్రీస్తును అంగీకరించిన గుర్మీత్ సింగ్. ప్రార్థన ద్వారా, శస్త్ర చికిత్సానంతరం పూర్తిగా కోలుకుంటున్న లక్ష్మి. దేవుని నడిపింపులో, పాఠశాల మరియు బోర్డు పరీక్షలు చక్కగా వ్రాస్తున్న మన విశ్వాసుల పిల్లలు.

ప్రార్థన: క్రైస్తవ విశ్వాసం కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చక్రిఫారం గ్రామానికి చెందిన ఒక కుటుంబం కొరకు. క్రీస్తును అంగీకరించిన వారు, సామాజిక కట్టుబాట్లు వెలివేతల భయం నుండి బయటపడుటకు. మంగళ, నజన ప్రాంతాలు సువార్తకై తెరవబడుటకు.

## బజ్పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ & కొంకణి సుమిత్ర బెన్

స్తుతి: దురాత్మ కబంధహస్తాల నుండి తలి గ్రామ బల్జిత్ కు దైవిక విడుదలను బట్టి. ప్రార్థన ద్వారా పోయిన మొబైల్ ఫోన్ దొరికింది. నర్సింగ్ విద్య చదవటానికి సహోదరి కనక్ కు దైవ కృపను బట్టి. తీవ్ర రోడ్డు ప్రమాదంలో పక్కటెముకలు విరిగిపోయిన 12 సంవత్సరాల హర్షిత్, మన విశ్వాసులు మరియు అతని తల్లిదండ్రుల ప్రార్థనతో త్వరగా కోలుకుంటున్నాడు.

ప్రార్థన: మూడు నెలల గర్భిణియైన నీతుకు శరీరంలో వాపు నుండి స్వస్థత కలుగుటకు. విదేశీ ప్రయాణానికి సిద్ధపడుతున్న హర్మన్ సింగ్ ప్రయత్నాలను దేవుడు సఫలపరచుటకు. సోనీ, లక్కీ లపై జరుగుతున్న మంత్రవాదం విఫలమవుటకు, వారిపై పూజలు చేస్తున్న, చేయిస్తున్న వారి మారుమనస్సు కొరకు.




### *పుట్టిన రోజు*

సుదర్శన్ థామస్ జయరాజ్, ఫ్రాంక్లిన్ ఎం.వై. పాథం ఎ.ఎస్., శ్రీమతి సుర్జ్యాకాంతి ఉదీప్తకుమార్ బాగ్, గొడిసెల ప్రవీణ్

# హర్యాణ

## బర్వాల

### మింటు కుటుం & శుభ్ర భాగ్

స్తుతి: కబీర్పూర్ గ్రామ సంఘ పెద్దల శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగాం. దీర్ఘకాలంగా జలుబు - దగ్గుతో బాధపడుతున్న పొట్టి బెన్ కు ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. దీర్ఘకాల అనారోగ్యంతో బాధపడుతున్న పర్వాల గ్రామ కమ్రీత్ అనే యవ్వనస్తునికి మరియు అజ్మీర్‌కు ప్రార్థన ద్వారా సంపూర్ణ స్వస్థత కలిగింది.

ప్రార్థన: కిడ్నీలో రాళ్ళతో బాధపడుతున్న రాజ్ బిల్లా మరియు ఆశీష్ అనే బాలుని స్వస్థత కొరకు. వినికిడి సమస్యతో బాధపడుతున్న మంజు స్వస్థత కొరకు. బర్వాల ప్రాంతంలో నిర్వహించబోతున్న సత్సంగ్ మరియు యవ్వనస్థుల శిబిరం విజయవంతమగుటకు. కబీర్పూర్ లో నిర్వహించబోతున్న ప్రార్థనా కూడికలు మరియు బుధవార స్త్రీల కూడికలు ఎటువంటి అవరోధాలు లేకుండా నిర్వహించ గలుగుటకు, తద్వారా అనేకులు దేవుని ప్రేమను రుచి చూడగలుగుటకు.

## జీవన్ నగర్

### ఆలియాకిం జెన & దీపిక

స్తుతి: కిడ్నీలలో రాళ్లతో బాధపడిన 27 సంవత్సరాల హరీష్ శౌర్య కు ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. బిలాస్ పూర్ గ్రామ సిల్లాసింగ్ మరియు కాంత దంపతులు, తమ కుటుంబాన్ని క్రీస్తు చెంతకు నడిపిస్తున్నారు. అనేక సంవత్సరాల ప్రార్థన ద్వారా దేవుడు రాహుల్- మీనాక్షి కుటుంబానికి గర్భఫలాన్ని అనుగ్రహించారు, ఇప్పుడు వారు ఆ నూతన శిశువును మందిరానికి తీసుకువచ్చి నామకరణం చేయించారు.

ప్రార్థన: కుమ్మరి వృత్తి దారులైన జేర్కర్ గ్రామ 9 కుటుంబాలు, రక్షణానంతరం చర్చికి రావడానికి జంకుతున్నాయి, ప్రభువు వారిని బలపరచునట్లు. రక్తహీనతతో బాధపడుతున్న రాణీ దేవి స్వస్థత కొరకు. పూజా కుమారి సుఖ ప్రసవం కొరకు. క్షయ వ్యాధితో బాధపడుతున్న మన మిషనరీ దీపిక జైన్ సంపూర్ణ స్వస్థత కొరకు.

## ఫతేహాబాద్

### డేవిడ్ ఎస్ & జెబా గ్రేస్

స్తుతి: 14 ప్రాంతాలలో రాత్రి కూడికలు, 13 ప్రాంతాల్లో సత్సంగ్ లు నిర్వహించుటలో దైవ కృపను బట్టి. తప్పుడు అభియోగాలపై జైలు పాలైన తన భర్త విక్కీ కోసం కన్నీటితో ప్రార్థన చేసిన ప్రియాంక, దైవ కృపతో విక్కీ విడుదలను పొందాడు. అశోక్ నగర్ సంఘ మూడవ వార్షికోత్సవ కూడిక విజయవంతంగా నిర్వహించబడింది.

ప్రార్థన: అశోక్ నగర్, శాస్త్రి నగర్, సుభాష్ నగర్, పత్లీపుత్, భాటియా కాలనీలలో విశ్వాసుల ద్వారా నిర్వహించబడుతున్న ప్రార్థనా కూడికలకు ఎటువంటి అవరోధాలూ ఏర్పడకుండుటకు. ఆత్మలను గెలిచే బృందాలుగా ఏర్పడిన విశ్వాసుల బృందాల ప్రయత్నాలు సఫలమవుటకు. కొత్తగా క్రీస్తును అంగీకరించిన కొత్తువిన్ భర్త కి రోడ్డు ప్రమాదంలో తగిలిన గాయాల నుండి త్వరగా కోలుకొనుటకు. 15 సంవత్సరాలుగా గర్భఫలం కోసం ఎదురుచూస్తున్న సానా సింగ్-కృష్ణ దంపతుల కొరకు.




*పుట్టిన రోజు*

పవన్ కుమార్

## రతియా

### విజయ్ కుమార్ & జెబల ఎస్

స్తుతి: బైబిల్ జ్ఞాన పోటీలలో పాల్గొన్న 80 మంది దైవాశీర్వాదాలు పొందారు. రోడ్డు ప్రమాదంలో స్పృహ కోల్పోయిన కోహీ కి ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. ప్రతి విశ్వాసి గృహంలో లెంటు ప్రార్థనా కూడికలు నిర్వహించడానికి దేవుడు కృప చూపారు. 8 ప్రాంతాల్లో నిర్వహిస్తున్న రాత్రి కూడికలను బట్టి, 3 కుటుంబాలు సువార్తకు ఆసక్తి చూపుతున్నాయి.

ప్రార్థన: మానసికరుగ్మతతో బాధపడుతున్న జీర్పన్ స్వస్థతకై. జవమాల్పూర్ సంఘం విశ్వాసులందరూ ఐక్యతతో జీవించుటకు. పక్షవాతంతో బాధపడుతున్న ముఖేష్ రాణి స్వస్థతకై. సంఘ పెద్దల, స్త్రీల, ఆత్మల రక్షణా కూడికలు విజయవంతంగా నిర్వహించబడు టకు.

## కలన్‌వాలి

### అనిల్ భాయ్ గవిత్ & కల్పనా చౌదరి

స్తుతి: 3 సంవత్సరాలుగా అనారోగ్యంతో ఉన్న కలన్‌వాలి గ్రామ ఇందూ బెన్ కు ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది, ఇప్పుడు ఆమె చర్చికి వస్తోంది. దీర్ఘకాలంగా అనారోగ్యంతో ఉన్న కుల్దీప్ చర్చికి వచ్చి ప్రార్థన చేయించుకున్న తర్వాత ఆరోగ్యం మెరుగైంది. ప్రార్థన ద్వారా 3 సంవత్సరాల బాలుడైన అమారీయా శరీరంలోని కణుతులు మాయమయ్యాయి.

ప్రార్థన: ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న రాజు స్వస్థత కొరకు. మానసికరుగ్మతతో బాధపడుతున్న సత్పాల్ స్వస్థత కొరకు. విశ్వాసంలో జారిపోతున్న కలన్‌వాలి గ్రామ విశ్వాసులు మరియు ఓదాన్ తెగవారి పునరుజ్జీవం కొరకు. విడివిడిగా జీవిస్తున్న మన విశ్వాసి సాజన్ తల్లిదండ్రులు తిరిగి ఐక్యమై, తమ కుమారునితో కలిసి జీవించుటకు.

# రాజస్థాన్

## ఉదయ్‌పూర్

### ఆశిష్ కుమార్ & సవితా దేవి

స్తుతి: కట్కియాపాల గ్రామంలో నిర్మించబడుతున్న చర్చికి నిర్మాణానికి అనేక అవరోధాలు ఎదురైనప్పటికీ గ్రామ పెద్ద సహాయంతో కొనసాగుతున్న చర్చి నిర్మాణంను బట్టి. రక్తంలో ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న పుష్పకు స్వస్థత కలిగింది. ప్రార్థన ద్వారా మంచి కంటిచూపు పొందిన లింబ, రాజేష్‌ను బట్టి. కొత్తగా సంఘానికి హాజరవుతున్న ప్రకాష్ మరియు గీత కుటుంబంను బట్టి.

ప్రార్థన: భగందర (ఫిస్టులా) వ్యాధితో బాధ పడుతున్న పుష్ప స్వస్థత కొరకు. పుట్టుకతో మూగైన 5 సంవత్సరాల రాజీవ్ స్వస్థత కొరకు. 10, 12వ తరగతి బోర్డు పరీక్షలు వ్రాసిన మన విశ్వాసుల పిల్లల కొరకు. రానున్న ఎన్నికలలో దేవుడు తన చిత్త ప్రకారం నాయకులను గెలిపించుటకు. ఎదురౌతున్న తీవ్ర శ్రమలలో సైతం మన విశ్వాసులు క్రీస్తులో స్థిరంగా నిలబడుటకు.




**పుట్టిన రోజు**

ఇమ్మానుయేల్ రంజిత్‌సింగ్. ఎస్, సోలోమోన్ జెబరాజ్. జె., శ్రీమతి బిన్ని జ్ఞానం జాన్ దినేష్, శ్రీమతి అనియా జోసఫిన్ వెంకటేశన్, శ్రీమతి రేణు అరుణ్ గంటా, శ్రీమతి సారా ముల్లో మార్కస్

## ఖేర్వారా & తిడి

### దేబాశిష్ హేంబ్రోమ్ & షెఫాలి హన్స్‌డ

స్తుతి: దేవుని కృపతో గర్భం దాల్చిన మమత. పుతర్ గ్రామంలో క్రొత్తగా ప్రార్థనా బృందం ప్రారంభమైంది. ప్రార్థన ద్వారా రాజు బెన్ కడుపులోని కణితి మాయమైంది. 2 నెలల ుగా అనారోగ్యంతో మంచాన పడి ఉన్న వినోద్ భాయ్ కి కుటుంబ సభ్యుల మరియు విశ్వాసుల ప్రార్థనతో సంపూర్ణ స్వస్థత కలిగింది. దేవుడు,మన విశ్వాసులందరికీ మంచి ఫల సాయాన్ని అనుగ్రహించారు. ప్రకాష్, తన కొత్త ఇంటిని పూర్తిగా కట్టుకోవడంలో దేవుని కృపను బట్టి.

ప్రార్థన: 10వ తరగతి బోర్డు పరీక్షలు వ్రాసిన దీపిక, 12వ తరగతి బోర్డు పరీక్షలు వ్రాసిన- మహిమ, సంతోష్,రాజు కొరకు. పుతర్ లో ప్రారంభించిన కొత్త ప్రార్ధనా బృందం కొరకు. సువార్తకు స్పందిస్తున్న జగదీష్, కాలూ బాయి ఆత్మీయాభివృద్ధి కొరకు. మన విశ్వాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్న రమేష్ ఖాత్రా, మోహన్ మారుమనస్సు కొరకు.

# ఢిల్లీ

## పట్పార్ గంజ్

### జాన్ డేవిడ్సన్ సెల్వరాజ్ & ఎస్తేర్.జి

స్తుతి: కొన్ని సంఘాలలో ప్రారంభించబడిన బైబిల్ తరగతులు ఇప్పటికీ కొనసాగించబడుతున్నాయి. విశ్వాసులందరికీ బైబిల్ ఆడియో ప్లేట్లు అందించబడ్డాయి, అందరూ నూతనోత్సాహంతో బైబిల్ ని వింటూ, వాక్యాలు నేర్చుకుంటున్నారు. రక్త వాంతులతో బాధపడుతున్న మల్లికా ఆంటీ స్వస్థత కొరకు.

ప్రార్థన: స్వలింగ సంపర్క పాపంలో మునిగి పోయిన కరిష్మా ,ఈసా కొరకు. అనారోగ్యంతో మంచాన పడి ఉన్న తవమణి సంపూర్ణ స్వస్థత కొరకు. సువార్తకు స్పందిస్తున్న- దయానంద్, సావిత్రి, చంద్రావతి తమ విశ్వాసాన్ని బహిరంగపరుచుటకు. చెడు సహవాసాన్ని విడచి, షాలు తన భర్తతో శాంతి సమాధానాలతో జీవించుటకు.




**పుట్టిన రోజు**
గోల్డెన్ జె. ఇన్బరాజ్

# ఉత్తరప్రదేశ్

## బోండా

### ఓం ప్రకాష్ గుప్తా & తుంబా చౌదరి

స్తుతి: నత్ తెగ వారందరూ క్రీస్తులో ఆత్మీయంగా ఎదుగుతున్నారు. వివాహమైన 5 సంవత్సరాల తరువాత విద్యారాంకు దేవుడు ఒక బిడ్డను అనుగ్రహించారు. గత కొన్ని నెలలుగా భౌతిక బలహీనతలతో బాధపడుతున్న సుందర్‌లాల్ కు ప్రార్థన మరియు వైద్యాలతో సంపూర్ణ స్వస్థత కలిగింది.

ప్రార్థన: గోండా సీల్ (స్థల/గృహ యాజమాన్యానికి సంబంధించిన) కేసు సుప్రీం కోర్టులో ఉండగా, గోండా తెగ వారందరికీ న్యాయం లభించుటకు. తీవ్ర హింసలు చెలరేగుతున్న నేపథ్యంలో మన విశ్వాసులందరూ విశ్వాసంలో స్థిరంగా నిలబడుటకు. 10, 12 తరగతి బోర్డు పరీక్షలు వ్రాసిన విద్యార్థులందరి కొరకు.

## ఖైంగంజ్

### స్టీఫెన్ హన్స్‌డ & సుభాషిని ముర్ము

స్తుతి: ఫతేపూర్ గ్రామ విశ్వాసియైన శివరాం, చెట్టు పైనుండి కిందపడినప్పుడు దేవుని కృపలో తీవ్ర గాయాలవ్వలేదు. దేవుడు, మన విశ్వాసి కుమార్తె వివాహ సంబంధిత అవసరాలన్నీ సమకూర్చారు.

ప్రార్థన: పనిలో, కాలికి తీవ్ర గాయమైన శతాంధ్ర కు చికిత్సానంతరం సంపూర్ణ స్వస్థత కలుగుటకు. దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ధరంవీర్ తల్లి గారి స్వస్థత కొరకు. ఎంతోకాలంగా పిల్లల కోసం పరితపిస్తున్న సుభాషిణి కొరకు.

## హసేరన్

### సుభాష్ మాల్టో & ప్రేమలత మాల్టో

స్తుతి: ముత్తేకాపుర, తక్యాపూర్ మరియు మంజుకిలా గ్రామాలలో క్రొత్తగా ప్రారంభించబడిన ప్రార్థన కూడికలు అవాంతరాలు లేకుండా ఫల భరితంగా జరుగుతున్నాయి. ప్రార్థన ద్వారా అనారోగ్యంతో ఉన్న తక్యాపూర్ గ్రామ రష్మిత భర్తకు స్వస్థత కలిగింది. కీర్తనలు 119 వ అధ్యాయాన్ని చదువుతూ ప్రార్థించిన అర్చనకు శారీరిక బలహీనత నుండి స్వస్థత కలిగింది.

ప్రార్థన: సువార్తకు ద్వారాలు మూయబడిన హుస్సేన్ గ్రామం కొరకు. దైవ సహవాసంతో విశ్వాసులందరూ ఆత్మీయంగా ఎదుగుటకు. ముత్తేకాపుర, తక్యాపూర్ గ్రామాలలో ఆరాధనా కేంద్రాలు ప్రారంభించగలుగుటకు. ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతున్న స్థానిక పరిచారకుడు ముకుట్ సింగ్ కుమారుని స్వస్థత కొరకు. పై నుండి పడి కాళ్ళ ఎముక పగుళ్ళతో బాధపడుతున్న మంజ్ కిల గ్రామ అనురాగ్ సంపూర్ణ స్వస్థత కొరకు.




### పుట్టిన రోజు

జి అబ్రహాం, శ్రీమతి జయంతి ఫ్రాన్సిస్

## సికంద్రా

### వసావా పచియా భాయ్ & సవితా బెన్

స్తుతి: అనేక గ్రామాల్లో సువార్త ప్రచురించుటకు దేవుడు కృప చూపారు. అనేక హింసాత్మక సంఘటనల నేపథ్యంలో విశ్వాసులందరూ తమ తమ ఇళ్ల వద్ద కూడికలు నిర్వహించుకుంటూ దేవునిలో బలపడుతున్నారు. శ్యాంసుందర్, ప్రేమావతి లకు వారి వారి శస్త్ర చికిత్సలు విజయవంతం కావడానికై దేవుడు కృప చూపారు, సంపూర్ణ స్వస్థత కొరకు. క్రీస్తును నిరంతరం వ్యతిరేకించే రేమావెన్ అన్నయ్య, ప్రార్థన ద్వారా శాంతించాడు.

ప్రార్థన: హింసల నేపథ్యంలో గృహ కుడికలకు హాజరవ్వలేకపోతున్న అనేకమంది విశ్వాసుల కొరకు. గుజరాత్, ఖాజాపోల్, కక్రియ చర్చిల వద్ద చెలరేగుతున్న హింసల కొరకు. జితేంద్ర, ఆకాష్, సంజయ్ కుటుంబాల ఆత్మీయాభివృద్ధి కొరకు. దుర్వ్యసనాల బారిన పడి ఉన్న భరత్ సింగ అక్షయకుమార్, కమలేష్ కొరకు.

## భర్త్వాన

### ఎస్ రాజన్ & జెబ మలర్

స్తుతి: ప్రార్థన ద్వారా కిచ్యా, అరవింద్ దురాత్మల బారి నుండి విడుదల పొందారు. ఢిల్లీలో జరిగిన ఘర్షణల నేపథ్యంలో మన రాంపూర్ విశ్వాసి శీల్మహు ఇద్దరు కుమారుల ఖైదు చేయబడగా, ప్రార్థన ద్వారా విడుదల పొందారు. షఖ్ఖం పూర్ గ్రామంలో మొట్టమొదటిసారిగా సువార్త పరిచర్య జరిగింది.. 7 గురు కొత్తగా యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు.

ప్రార్థన: ఎదురైన అవరోధాల కారణంగా బైసూరి చర్చి మూసి వేయబడగా, అది తిరిగి తెరవబడుటకు. కుటుంబ కలహాల కారణంగా విడివిడిగా జీవిస్తున్న అనూజ్, అర్చన కొరకు. మన విశ్వాసుల పిల్లలైనా- శమిని, సంధ్య లకు తగిన జీవిత భాగస్వాములు లభించుటకు. గొంతు క్యాన్సర్ తో బాధపడుతున్న శిలాధర్ స్వస్థత కొరకు. మొబైల్ షాప్ నిర్వహిస్తున్న అవినాష్, వ్యాపారం చక్కగా జరుగుటకు. మూర్త గ్రామంలో నిర్వహిస్తున్న ట్యూషన్ సెంటర్, పిల్లల విద్య-రక్షణార్థం.




**పుట్టిన రోజు**

శ్రీమతి బెర్లిన్ శిరోమణి ఎగలైవన్, పీటర్ ప్రభాహరన్

## జలౌన్

### గవిత్ రాకేష్ రాఠీలాల్ & రేష్మ మారుతి

స్తుతి: పడపురా గ్రామంలో నిర్వహించిన సంపూర్ణ రాత్రి ప్రార్థనకు అనేకులు హాజరై దైవాశీర్వాదాలు పొందారు. దైవ కృపతో షిశికి జరిగిన శస్త్ర చికిత్స విజయవంతమైంది. దైవ కృపతో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో ఉద్యోగం పొందిన మన విశ్వాసి రాహుల్. కులుందా గ్రామంలో కొత్త ఆరాధనా బృందాన్ని ప్రారంభించగలిగాం. క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన ముగ్గురు.

ప్రార్థన: దేవుడు- హేమలత, దినేష్ లను బిడ్డలతో ఆశీర్వదించుటకు. రొమ్ము క్యాన్సర్ నుండి ప్రీతి స్వస్థత కొరకు. క్రొత్తగా సువార్త అందించిన పిరంపుర గ్రామం కొరకు. ఉదర్కేడా, మగుడా గ్రామాలను దేవుడు దర్శించుటకు. పక్షవాతంతో బాధపడుతున్న అనూప్ స్వస్థత కొరకు. డోన్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రార్థనా కూడికకు అనేకులు హాజరై, ఆత్మీయాభివృద్ధి పొందుటకు.

# మధ్యప్రదేశ్

## పల్

### మహేంద్ర & పుష్పం

స్తుతి: ప్రార్థన ద్వారా కిడ్నీలో రాళ్లతో బాధపడుతున్న సతార్ కు సంపూర్ణ స్వస్థతను బట్టి. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రహాలికాయి, ప్రార్థన ద్వారా త్వరగా కోలుకున్నాడు. దైవ కృపతో, కైలాష్ కుమార్తెకు సుఖ ప్రసవం జరిగింది. క్రొత్తగా మన ప్రార్థనా కూడికలకు వస్తున్న నెహుడా గ్రామ మంజు బాయిను బట్టి.

ప్రార్థన: విశ్వాసంలో జారిపోయిన కాశీరాం, శ్యాంలాల్, అబ్బార్, రూప్ సింగ్ ల పునరుజ్జీవం కొరకు. కుటుంబ కలహాల కారణంగా భర్తకు దూరంగా జీవిస్తున్న మంజు కొరకు. బలోన, పంచ్ పైదా, సుంకత్, నింబోల్, నాన్గాదాస్, రజూరా గ్రామాలలో ఆగిపోయిన ఆరాధనలను తిరిగి ప్రారంభించగలుగుటకు.

## మరణ భయం తొలగించబడింది

మహారాష్ట్రలోని సుర్గాణ ఫీల్డులోని హనుమత్ మాల్ గ్రామ రాజు ధూలే కు, తీవ్రమైన కంటి సమస్య వచ్చింది. అతని కంటి నరం విచ్ఛిన్నమయ్యిందని డాక్టర్లు తెలియజేశారు. అతను, తీవ్రమైన కంటి నొప్పితో బాధపడుతూ ఉండేవాడు, అతని తల తిరిగిపోతూ ఉండేది. రక్తనాళాలు చిట్లి, తాను చనిపోతాననే మనోవేదన అతని హృదయమంతా నిండిపోయింది. దానితో అతను, తన కొరకు ప్రార్థించమని మన సువార్తికుని కోరాడు. సంఘమంతా ఉపవసించి అతని ఇంటి వద్ద ప్రార్థించగా, మరుసటిరోజే అతని ఆరోగ్యం మెరుగైపోయింది. మరుసటి ఆదివారం, అతను సంఘారాధనకు వచ్చి తన సాక్ష్యాన్ని పంచుకుని, దేవుని మహిమ పరిచాడు. హల్లెలూయా!




*పుట్టిన రోజు*
సుచిత్ర లిమ్మా

## ఖండ్వా ప్రాంతం

### ఇస్సాక్ ఆర్ & సీత

హాసన్ పుర గ్రామంలో నిర్వహించిన 2 రోజులు ఉపవాస ప్రార్థనకు 50 మంది హాజరై చుట్టుపక్కల గ్రామాల రక్షణార్థం భారంతో ప్రార్థించారు. కాల్వ చర్చిలో నిర్వహించిన ప్రార్థనా కూడికల నిర్వహణా శిక్షణా కార్యక్రమానికి 25 మంది సహోదరిలు హాజరయ్యారు. కాల్వా లో నిర్వహించిన భస్మ బుధవార ప్రార్థనకు అనేక మంది విశ్వాసులు హాజరై 40 రోజుల ఉపవాస ప్రార్థనకై నిర్ణయం తీసుకున్నారు.

ప్రార్థన: గర్భిణియైన మీర్పూర్ గ్రామ భగవతి కి ఎదురౌతున్న అనేక శారీరిక బలహీనతల కొరకు. కడుపుకు సంబంధించిన రుగ్మతల కారణంగా ఆహారం తీసుకోలేకపోతున్న సబిత కొరకు. పక్షవాతంతో బాధపడుతున్న జీన్లీ మఝిలీ ని కుటుంబ సభ్యులు వదిలేశారు, ఆమె స్వస్థత కొరకు. గర్భఫలం కొరకు అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సుగంధి కొరకు.

## ధర్

### సంతు మరాండీ & రాఖీ మర్ది

స్తుతి: పట్టాపాని గ్రామంలో నిర్వహించిన, మహిళల ఆత్మల రక్షణ శిక్షణా శిబిరానికి, తమ బంధువులందరినీ క్రీస్తు కొరకు గెలుచుకోవాలనే ఉద్దేశంతో అనేకమంది మహిళలు హాజరయ్యారు. దేవుడు- గుజ్ రంహాన, సజినీపుర, ముండలి గ్రామాలను సువార్తకై తెరిచారు. అమ్జికుమా గ్రామంలో క్రొత్తగా ఒక ప్రార్థనా బృందాన్ని ప్రారంభించాం. ముగ్గురు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు.

ప్రార్థన: దాదా పనాయ్ గ్రామంలో నిర్వహిస్తున్న వయోజన విద్యా కార్యక్రమంలో అనేకులు పాల్గొని లబ్ధి పొందుటకు, వారందరి రక్షణార్థం. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న అనిల్ కేవారి స్వస్థత కొరకు. సువార్తకు మూయబడిన మనవారి తాలూకాలోని అన్ని గ్రామాలను పరిశుద్ధాత్ముడు దర్శించుటకు. నిర్వహించబోతున్న శిక్షణా శిబిరాలు, సంఘ పెద్దల మరియు స్త్రీల ప్రార్థనా కూడికలు విజయవంతం అవుటకు.




### పుట్టిన రోజు

శ్రీమతి లిడియా సుదర్శన్ థామస్, శ్రీమతి అహోని హుతోయ్ అచుమి, ఎస్. క్రిస్టియన్ ప్రకాష్, శ్రీమతి జెబ మలర్ రాజన్

# అస్సాం

## గోహ్పూర్

### నిరుపోమా బేబర్త

స్తుతి: దైవ కృపతో మొట్టమొదటిసారిగా 11 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. 19 గ్రామాలలో నిర్వహించబడుతున్న సువార్తానంతర కరపత్రికల పంపిణీ, గృహ దర్శన మరియు ప్రార్థనా కార్యక్రమాలు. దేవుడు, తనదైన సమయంలో గోహ్పూర్ మిషన్ ఫీల్డ్‌కు మిషనరీకి మంచి అద్దె ఇంటిని అనుగ్రహించారు, తద్వారా స్థిరమైన, నిరంతర పరిచర్య కొనసాగగలదు. నిర్వహించబడుతున్న సిలువ ధ్యాన ప్రార్థనా కూడికలకు హాజరైె భౌతిక- ఆత్మీయ ఆశీర్వాదాలు పొందుతున్న అనేకులు.

ప్రార్థన: గోహ్పూర్ ఫీల్డ్‌లో నిర్వహించబోతున్న యువ్వనస్థుల శిబిరాల కొరకు- తద్వారా అనేకులు రక్షించబడుటకు. ఈ ప్రాంతంలో పరిచర్య చేస్తున్న స్థానిక పరిచారకులందరికీ దేవుడు మంచి ఆరోగ్యం, శ్రద్ధ, నడిపింపులు అనుగ్రహించుటకు. ఆయా గ్రామాలలో ఉన్న విశ్వాసులందరూ ప్రార్థనాభరిత, మాదిరికర జీవితాలు జీవించగల అగుటకు. ఈ ప్రాంతంలో జరుగుతున్న జీసస్ ఫిల్మ్ పరిచర్య ఆశీర్వాదకరం అవుటకు.

# బీహార్

## అరారియా

### ధర్మేంద్ర పరిచ్ఛా & మధుస్మిత పాణి

స్తుతి: క్రైస్తవ విధానంలో దీపక్ వివాహం జరిపించుటలో దైవ కృపను బట్టి. దురాత్మ బారి నుండి నీత కుటుంబానికి విడుదలను బట్టి. మన విశ్వాసి కాజోల్ కుటుంబం, క్రొత్తగా షాపు తెరవడంలో దేవుని సహాయాన్ని బట్టి. దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న ఉమాదేవికి మన ప్రార్థనల ద్వారా దైవ స్వస్థత లభించింది.

ప్రార్థన: దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న సృష్టికుమారి, మన విశ్వాసి కాజోల్ దేవి అత్తగార్ల స్వస్థత కొరకు. దుష్టశక్తుల కారణంగా రాత్రిపూట తమ ఇంటిపై రాళ్లు పడుతున్న శబ్దంతో భయభ్రాంతులకు గురౌతున్న సుమిత్రా దేవి కుటుంబం కొరకు. కరపత్రాలు తీసుకుంటున్న వారందరూ వాటిని చదివి, నిజ దేవుడ్ని తెలుసుకొనుటకు.




### పుట్టిన రోజు

శ్రీమతి హెప్సిబా జాకబ్ ప్రదీప్ కుమార్,
శ్రీమతి కన్మణి పరిమళం రాజాసింగ్

# జార్ఖండ్

## మొహుల్ పహాడి

### ఇమ్మానుయేల్ కార్తి & జ్యోతిలక్ష్మి

స్తుతి: మన సంఘ పెద్ద భార్య పరిమళాదేవి కి మూత్రాశయంలో ఉన్న కణితి, కామెర్లకు చికిత్స ద్వారా దైవస్వస్థత కలిగింది. స్థానిక పరిచారకుడైన శ్యాంసుందర్ కు ఛాతీ నొప్పి, రోడ్డు ప్రమాదం నుండి దైవ కాపుదల. రోడ్డు ప్రమాదం నుండి స్వచ్ఛంద పరిచారకుడు రామ్ సింగ్ కు అద్భుత కాపుదలను బట్టి.

ప్రార్థన: 8 సంఘాలలో అనేక కారణాల వల్ల విశ్వాసం నుండి జారిపోయిన 54 కుటుంబాల కొరకు. పక్షవాతం నుండి తులీ రాణి, పుతేన్ దెహ్రి స్వస్థత కొరకు. మన పరిచర్యకు కొత్తగా పరిచయమైన పూరన్ దెహ్రి, రామిదెహ్రి,సూరజ్ ముని దెహ్రీ రక్షణార్థం. పల్ పహాడియా యువ్వనస్థుల ఆత్మీయాభివృద్ధి కొరకు. నిర్వహించబోతున్న సంఘ పెద్దల శిక్షణా శిబిరం, విశ్వాసుల ప్రార్థనా శిబిరం, యవ్వనస్థుల ప్రార్థనా కూడికలు, ఆత్మల రక్షణ శిక్షణా శిబిరాలకు అవరోధాలు ఎదురవ్వకుండుటకు.

## నగర్ ఉన్టారి

### బిపిన్ బిహారీ ప్రధాన్ & ఝురనా పరిచ్ఛా

స్తుతి: లేఖనాలను అర్థం చేసుకోవడానికి ఉత్సాహం చూపిస్తున్న అల్కర్ చర్చిలోని ఇద్దరు సహోదరిలు. అల్కర్, తులసి ధమర్ గ్రామాలలో స్త్రీల కూడికల నిర్వహణను బట్టి. 20 రోజుల్లో ఇద్దరు సహోదరిలకు టైలరింగ్ నేర్పుటలో దైవ కృపను బట్టి. పక్షవాతం కారణంగా మంచాన పడి, స్పృహ కోల్పోయిన తుర్కీ గ్రామస్థునికి ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది, ఇప్పుడతను బైబిల్ చదువుతున్నాడు. అల్కర్, తులసి దమర్ గ్రామాలలో నిర్మించబడుతున్న చర్చి నిర్మాణాలు అవరోధాలు లేకుండా కొనసాగుతున్నందుకు.

ప్రార్థన: కషీ ప్రజా సమూహం మధ్య పరిచర్య చేస్తున్న స్వచ్ఛంద పరిచారకురాలైన రేనా కుటుంబం ఆశీర్వదించబడుటకు. మన ఇంగ్లీషు పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న హాస్టల్ విద్యార్థులైన -దీప్, అలోక్, రాకేష్, రంజిత్, కార్తీక్, విరాట్, సంధ్య, శివకాశి భవిష్యత్తు కొరకు. రోమ్లి గ్రామం సువార్త కై తెరవబడుటకు. నగర్ ఉన్టారి గ్రామంలో పనిచేస్తున్న అంధకార శక్తులు నిర్వీర్యమవుటకు. విశ్వాసులందరూ దైవ వాక్యం, విశ్వాసాలలో స్థిరంగా నిలబడుటకు.




### పుట్టిన రోజు

బసుదేవ్ మాల్టో, శ్రీమతి జెబ తెబెరల్ వేదమాణిక్యం, సురజ్ ముఖి

## పకూరియా

### సెంథిల్ కుమార్ తిమోతి & ముత్తు సెల్వి

స్తుతి: నిరంతర ప్రార్థనల ద్వారా సునోయ్ సోరేన్ అనే మట్కావా గ్రామస్థునికి పక్షవాతం నుండి స్వస్థత కలుగుగా, ఇప్పుడతను నడవగల ుగుతున్నాడు. సరైన రోడ్లు, రవాణాలేని అనేక ప్రాంతాల నుండి సంఘారాధనకు వస్తున్న చుట్టుపక్కల గ్రామస్థులను బట్టి. సునీల్ హన్స్డ అనే దుమర్ధోలా గ్రామ మంత్రవాది క్రీస్తును అంగీకరించాడు.

ప్రార్థన: సొలోమోన్ మరాండీ కి చెందిన రెండు ఎద్దులు దొంగలించబడ్డాయి. మానసికరుగ్మతతో బాధపడుతున్న సుందరీ ముర్ము స్వస్థత కొరకు. ధనార్జనా శోధనలో పడుతున్న సంఘ పెద్దల విడుదల కొరకు. సంఘాలను గందరగోళంలో పడేస్తున్న మహిళల మారుమనస్సు కొరకు. పుధంపూర్, నవాడి, తితాత్తియ,డిమ్బర్,శిరుది, మక్ల గ్రామాలలో ఆరాధనా బృందాలు ప్రారంభించగలుగుటకు.

## సుందర్ పహాడి & లాల్మతియా

### అమరేంతిరన్ & గౌరమ్మ

స్తుతి: రోడ్డు ప్రమాదం నుండి సంజలి తుడు, రాధా కిస్కులకు దైవకాపుదల. తన ఇంటి ముందున్న పాము తలపై కాలు వేయబోయిన సోమియాకు పాము కాటు నుండి దైవకాపుదలను బట్టి. క్రీస్తును అంగీకరించిన నలుగురు. మన విశ్వాసులు క్రిస్మస్ రోజున త్రవ్విన బావిలో పడి చనిపోయిన ఒక యవ్వన బాలిక, దాని వల్ల గ్రామంలో హింసలు చెలరేగకుండా దైవకాపుదలను బట్టి.

ప్రార్థన: మన స్థానిక విశ్వాసి క్రీస్తు హన్స్డ కుమారుడైన శిలాస్ కు కుక్క కాటు గాయం నుండి సంపూర్ణ స్వస్థత కలుగుటకు. విశ్వాసంలో జారి పోతున్న కటియారి గ్రామ విశ్వాసుల పునరుజ్జీవం కొరకు. సంబల్పూర్, జమ్మిహ, ఖైరాబణి పుల్క గ్రామాలు సువార్తకై తెరవబడుటకు. గ్రామ పెద్ద బంధువైన అమిన్ హేంబ్రోమ్ కు ఊపిరితిత్తుల వ్యాధి నుండి స్వస్థత కలుగుటకు, తద్వారా గ్రామంలో ఉజ్జీవం వచ్చుటకు.




### పుట్టిన రోజు

కింగ్స్‌లే ఐజక్ జాన్సన్. ఎం., అముద కుమార్ పాల్,
జె. శ్రీనివాసన్, ఆర్. దెన్‌సింగ్,
అస్తబన్ ఆదిత్యకుమార్ లిమ్మా

## క్రైరాబని బాలుర హాస్టల్

### మనోజ్ కుమార్ పాణి & సంతాని పాణి

స్తుతి: దేవుని కృపలో 27 మంది విద్యార్థులు 10వతరగతి బోర్డు పరీక్షలు చక్కగా వ్రాశారు. కళాశాల విద్యార్థుల కోసం నిర్వహించిన ఒక్కరోజు సువార్త శిబిరానికి అనేకమంది హాజరై దేవాశీర్వాదాలు పొందారు. నిర్వహించిన 3 రోజుల బైబిల్ ధ్యాన తరగతులకు 80 మంది హాజరై దైవాశీర్వాదాలు పొందారు. హాస్టల్ విద్యార్థుల అవసరాలన్నిటిని దేవుడు తీరుస్తున్నారు.

ప్రార్థన: 10,12 తరగతి బోర్డు పరీక్షల వ్రాసిన విద్యార్థులందరి భవిష్యత్తు కొరకు. ఈ నెలలో విద్యార్థుల భవిష్యత్ దిశానిర్దేశ కార్యక్రమానికి తల్లిదండ్రులందరూ హాజరవుటకు. హాస్టల్ వార్డెన్ మరియు వంట సిబ్బంది అంతా చక్కగా పనిచేయుటకు. సెలవులలో ఇళ్లకు వెళ్ళబోతున్న విద్యార్థులందరి ఆరోగ్య మరియు ఆత్మీయ సంరక్షణల కొరకు.

## నాలుకను బలపరిచిన దేవుడు

మహారాష్ట్రలోని ఖర్గోన్ ఫీల్డు లోని దేఖవా గ్రామ కొత్త విశ్వాసైన విషాయి కు, అమృత అనే 5 సంవత్సరాల కుమార్తె ఉంది. ఆమె, పుట్టిననాటి నుండి మూగది. ఆ చిన్నారిని స్వస్థత కొరకు వారు అనేక ఆసుపత్రులు, దేవాలయాలు చుట్టూ తిరిగారు. అయినా ఎటువంటి ప్రయోజనమూ కలుగలేదు. ఆ తర్వాత, అతను ఆ చిన్నారిని దేఖవా గ్రామ ప్రార్థనా కూడికకు తీసుకువచ్చి, తన చిన్నారి కోసం ప్రార్థింపజేశాడు. దేవుడు మన వారి ప్రార్థనలు విని ఆ చిన్నారి నాలుకను బలపరిచారు. నేడు, చిన్నారి అమృత స్పష్టంగా మాట్లాడుతూ, దేవుని మహిమ పరుస్తోంది. దేవునికి స్తోత్రం!




**పుట్టిన రోజు**

ప్రభాకర సారథి, పి. బాబు,
శ్రీమతి మేరి ఝూన్సీ రాణి బెన్సర్. ఎం.

## మండ్రో

### హిజం కెనడీ సింగ్ & హోజం లిన్‌తోయ్బి చాను

స్తుతి: విశ్వాసులందరూ ఐక్యతతో పుదు గ్రామంలో కొత్త ప్రార్థనా షెడ్డు నిర్మించారు. క్రీస్తును కొత్తగా అంగీకరించిన 7 గురు. నౌరాజా, కథైయ్యా గ్రామాలలో చిరు ప్రార్థన బృందాల ప్రారంభంలో దైవ కృపను బట్టి. దేవుడు-ఇచ్ఛాఘోర, ఇల్లోతియా గ్రామాలను సువార్తకై తెరిచారు. దేవుడు, ప్రతిమా ముర్ము ను బిడ్డ తో ఆశీర్వదించారు.

ప్రార్థన: బర్లో, మదోన్ షోడే, దయారా గ్రామాలలో చర్చిలను నిర్మించడానికి తగిన అనుమతులన్నీ లభించుటకు. అనారోగ్యంతో బాధపడుతున్న గోపి సోరెన్, నిర్మల సోరెన్ స్వస్థత కొరకు. మానసికరుగ్మతతో బాధపడుతున్న సుశీల సోరెన్, పశు సోరెన్, భారతి ముర్ము స్వస్థత కొరకు. మన పరిచర్య మరియు ఆశ్రమ పాఠశాల శిక్షణా తరగతులకు నిర్వహణకు అడ్డంకులు రాకుండుటకు.

## సెయింట్ థామస్ ఇంగ్లీష్ స్కూల్ & ఆశిష్ నివాస్ బాలుర హోమ్ – పందేని

### విక్టర్ జయశీలన్ & ప్రిన్సెస్ నగోమి; స్టాలిన్ జీవ & రాణి; టోంగ్ఘోలున్ కిప్జెన్ & లాల్ నన్

స్తుతి: దేవుని కృపతో 10వ తరగతి పరీక్షలు చక్కగా వ్రాసిన 24 మంది విద్యార్థులు. కల్కాతారలో నిర్వహించిన మిషనరీ శిబిరానికి హాజరై, ఆశీర్వాదాలు పొందిన 100 మంది. ప్రార్థనల ద్వారా అనారోగ్యం నుండి స్వస్థత పొంది హాస్టల్‌కు చేరిన సుఖన్పత్తి గ్రామ కర్బియేల్, నిషార్ లనే విద్యార్థులు.

ప్రార్థన: ఈ వేసవి కాలంలో మన హాస్టల్‌లో తగిన నీరు అందుబాటులో ఉండుటకు. నర్సింగ్ పరీక్షకు సిద్ధపడుతున్న బెంజిలిన్ కొరకు. క్రొత్తగా నిర్మించబడుతున్న పాఠశాల భవన నిర్మాణం త్వరగా పూర్తవుటకు. మన హాస్టల్లో ఉంటున్న రామచంద్రన్ - రామ సుందర్ సహోదరులకు మరియు వారి తల్లిదండ్రులకు తీవ్ర అనారోగ్యం నుండి స్వస్థత ల కొరకు.




### పుట్టిన రోజు

జె. రూబెన్ శామ్యూల్, శ్రీమతి లిస్సి వవచన్, శ్రీమతి ప్రిస్కిల్లా రమేష్ వెల్‌రాజ్, శ్రీమతి గీతాంజలి నాయక్, జాన్ డేవిడ్సన్ సెల్వరాజ్

## పదారి

### చుచావో ఎస్ & కంపుంగ్ తబ

స్తుతి: దేవుడు సునీల్ మంటీు కుటుంబాన్ని బిడ్డ తో ఆశీర్వదించారు. దియా గ్రామ విశ్వాసులు దైవ కృపలో ఆత్మీయంగా ఎదుగుతున్నారు. బోర్డు పరీక్షలు వ్రాస్తున్న పిల్లలందరు దేవుని కృపలో మంచిగా రాసినందుకు.

ప్రార్థన: ఇటీవలే మృతి చెందిన దయూరా ఇజు కుటుంబ ఆదరణ కొరకు. సియూరా చర్చి నిర్మాణం త్వరగా పూర్తవుటకు. మద్యపానానికి వ్యతిరేకంగా మాట్లాడిన మధు దేవా మంటీు అనే విశ్వాసి గ్రామస్తునిచే దాడి చేయబడ్డాడు, ప్రభువును అతనిని స్వస్థపరచునట్లు. దేవుడు,విశ్వాసులందరి అవసరతలను తీర్చుటకు. నిర్వహించబోతున్న మండ్రో ప్రాంత విశ్వాసుల కూడిక కొరకు మరి యు నిర్వహణా అవసరాలన్నీ దేవుడు తీర్చుటకు, కార్యక్రమం విజయవంతం అవుటకు.

## బోడువా

### సోన్సు సింగ్సన్ & తింగ్నెనంగ్

స్తుతి: దైవ కృపతో 10-12వ తరగతి బోర్డు పరీక్షలు చక్కగా వ్రాసిన హాస్టల్ విద్యార్థులు. ప్రార్థనల ద్వారా పసికర్లు, కామెర్లు, దగ్గు, ఛాతీ నొప్పుల నుండి అనేకులకు స్వస్థత కలిగింది. హాస్టల్ వార్డెన్లు, వంట సిబ్బంది హాజరైన ఆత్మీయ సదస్సు ఆశీర్వాదకరంగా జరిగింది.

ప్రార్థన: 8వ తరగతి చదువుతున్న జనువార మరాండీ పసికర్ల వ్యాధి నుండి స్వస్థత కొరకు. ఇంటి వద్ద కాలు ఫ్రాక్చరై పరీక్షలు వ్రాస్తున్న పత్రస్ పడివారం - స్వస్థత, పరీక్షా ఫలితాల కొరకు. హాస్టల్ పరిచర్యలో పాల్గొనేందుకు తగిన వార్డెన్లు, వంటవారు అందుబాటులోకి వచ్చుటకు.

# పశ్చిమబెంగాల్

## సంసి

### అస్తబన్ ఆదిత్య కుమార్ & మానినీ బేబర్త

స్తుతి: అనేక సంవత్సరాలుగా మానసిక రుగ్మతతో బాధపడుతున్న జిషు మరాండీ కి ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. కామెర్లతో బాధపడుతున్న సంజీవన్ హన్స్‌డా మరియు అతని కుమారునికి సంపూర్ణ స్వస్థత కలిగింది. దేవుడు మన విశ్వాసులకు మంచి ఫలసాయాన్ని అందించారు, వారందరూ సంతోషంగా దశమ భాగాలు సమరి ్పంచుకున్నారు. వాడి గ్రామానికి చెందిన ఇద్దరు క్రీస్తును అంగీకరించారు. ఇషిబోన్ గ్రామ సమలీ ముర్ము మరియు లప్రామ్ గ్రామస్థులు విశ్వాసంలో స్థిరపడుతున్నారు.

ప్రార్థన: సువార్త విన్న వారందరూ రక్షించబడుటకు. వన్పత, వడీగోల,డోర్న కోడా గ్రామస్తుల హృదయాలు సువార్తకు తెరవబడుటకు. జీతెల్ పూర్ గ్రామ గంగామణి తుడు, పతువాపూర్ గ్రామ ఫూల్ మనీ, బస్కీ గ్రామ మరయమణి ల గర్భఫలం కొరకు.




**పుట్టిన రోజు**

ఐ. మణిరాజ్, శ్రీమతి స్వర్ణలత సంజీబ్ అంద్రప్

## రాణీగంజ్

### రామకృష్ణ అగ్గిబడ & అంజలీదేవి

స్తుతి: క్రీస్తు ప్రేమను చవిచూసిన 10మంది. దైవ కృపతో చోరీకి గురైన సైకిల్‌ను తిరిగి పొందిన లెమన్ సోరెన్. 12 గంటల పాటు కోమాలో ఉన్న నేసిగన్ సోరెన్ కు, వారి వంట మనిషి ప్రార్థన ద్వారా స్పృహ వచ్చింది. అనేక దుష్ప్రభావాల కారణంగా అనారోగ్యం పాలైన సంజల్ హన్స్‌డకు సంపూర్ణ స్వస్థత కలిగింది.

ప్రార్థన: మద్యపానం, పేకాట వంటి దురలవాట్లకు బానిసైన సర్కార్ హేంబ్రోమ్ కొరకు. పక్షవాతంతో బాధపడుతున్న ప్రాణేష్ హేంబ్రోమ్ స్వస్థతకై. ప్రార్థనకు రాకుండా షానీ మనీ తుడును అడ్డగిస్తున్న కుటుంబసభ్యుల మారుమనస్సుకై. మన విశ్వాసి వైద్యనాథ్ హేంబ్రోమ్‌ను క్రైస్తవ విశ్వాసం కారణంగా వెలివేసిన బంధువులు, అతని అంతిమ సంస్కారాలకు హాజరై సువార్త విన్నవారి రక్షణార్థం.

## బాలుర్ఘాట్

### దీప్ రత్న & మిథిలేష్

స్తుతి: క్రీస్తును అంగీకరించిన ముగ్గురు. రక్తంలో ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న అమితా కిస్కుకు స్వస్థత. ఛాతీ నొప్పితో బాధపడుతున్న 9 సంవత్సరాల గౌతమ్‌కు స్వస్థత. జడయా గ్రామంలో వ్యతిరేకతలు ఎదురవుతున్నప్పటికీ, పోకారియా గ్రామ ప్రార్థనలకు హాజరవుతున్న జడాయా విశ్వాసులు అనేక విధాలుగా ఆశీర్వదించబడుతున్నారు.

ప్రార్థన: పనాగ్రామ్ ప్రాంతంలో ఎదురవుతున్న అవరోధాలు తొలగించబడుటకు. అమితా సోరెన్, గౌరీ సింగ్, విష్ణు వానిలు- క్రీస్తును అంగీకరించకుండా నిలువరిస్తున్న అడ్డంకులు తొలగుటకు. కడుపు నొప్పితో బాధపడుతున్న లూసియా మరాండి స్వస్థతకై. పక్షవాతం కారణంగా నడలేకపోతున్న దేవుమారండి స్వస్థతకై. పక్షవాతం కారణంగా కాళ్లు చేతులు పడిపోయిన గౌరీ సింగ్ స్వస్థతకై.




**పుట్టిన రోజు**

శ్రీమతి శాంత వినయరాజ్, జహర్ సాయి పన్నా

# ఛత్తీస్ఘర్

## బలోదా బజార్

### రామేశ్వర్ దయాళ్ & మధుకళ

స్తుతి: కొహ్ కటారా, కోషన్ ఘొడ గ్రామాలలో సువార్త ప్రకటనను బట్టి. చిత్రకూట్ జిల్లాలో, ఫిబ్రవరి నెలలో మిషనరీల శిబిరాన్ని నిర్వహించుటలో దేవుని కృపను బట్టి. సువారి గ్రామ 3 రోజుల ఉజ్జీవ కూడికలు విజయవంతంగా జరిగాయి. కల్కొటా, పచ్చేది గ్రామాలలో బైబిల్ తరగతులు క్రమంగా నిర్వహించుటలో దేవుని కృపను బట్టి. ముదియాదిహ్, కస్గిని గ్రామాలలో క్రొత్తగా ప్రార్థనా బృందాలు ప్రారంభించుగల్గినందుకు.

ప్రార్థన: క్రీస్తును అంగీకరించిన ధర్మసింగ్ ఆత్మీయాభివృద్ధికై. కేచా దంద్ గ్రామ విశ్వాసులు క్రీస్తులో స్థిరంగా నిలబడుటకు. భాను ప్రతాప్ పూర్ జిల్లాలో ప్రార్థనా షెడ్డు నిర్మించగల్గుటకు. ఎదురవుతున్న అవరోధాలు మరియు సమస్యలు అణచబడుటకు. శివనాద్ గ్రామంలో చర్చి నిర్మాణానికి ఎదురవుతున్న అవరోధాలు సమసిపోవుటకు, చర్చి నిర్మాణం త్వరగా పూర్తవుటకు

## సీతాపూర్

### ముత్తుకుమార్ & నేత్రావతి

స్తుతి: అంజోరా సంఘ విశ్వాసియైన బాబు వివాహాన్ని, క్రైస్తవ పద్ధతిలో నిర్వహించడంలో దైవ కృపను బట్టి. ప్రతీ వారం, ఒక్కొక్క విశ్వాసి ఇంటి వద్ద ప్రార్థనా కూడికలు నిర్వహించుకుంటూ, విశ్వాసంలో ఎదుగుతున్న పరియూతార్మ్మడ విశ్వాసులను బట్టి. ఉవాదిహ, కేశ్వ, సమరసింగ గ్రామాలలో సువార్త ప్రకటించగల్గినందుకు.

ప్రార్థన: పన్రీపాణి సంఘ పెద్ద సుభాష్ డెప్పోకు, నవపార సంఘ పెద్ద ధరం సాయిలకు ఛాతిలో నొప్పి, కీళ్లవాతం నుండి స్వస్థతలు కల్గుటకు. దేవుడు జెసింత-దీపక్ లను బిడ్డలతో ఆశీర్వదించుటకు. సువార్తకు స్పందిస్తున్న విజయ్ మజీ, శివనాథ్ మజీ రక్షణ కొరకు. అనేక కట్టుబాట్లు వలన క్రీస్తును అంగీకరించడానికి వెనుకడుగు వేస్తున్న అజిత్ మవార్ కుటుంబ రక్షణార్థం.




***పుట్టిన రోజు***

ఆర్. అరుల్‌మోని, పి. త్యాగరాజన్,
ఎం. అరవింద్ కుమార్

## కర్ఘోడ

### కింగ్స్ లే ఇస్సాక్ & జాన్సన్ మీన ఆర్.

స్తుతి: మన మిషనరీల ప్రవేశాన్ని నిషేధించిన లబ్రా గ్రామంలో, లసంతార్ గారి ఆహ్వానం మేరకు ప్రార్థన నిర్వహించడంలో దేవుని కృపను బట్టి. క్రీస్తు ప్రేమను చవిచూసిన నలుగురిని బట్టి. ఏనుగుల గుంపు నుండి ప్రమీలకు దేవుని కాపదులను బట్టి.

ప్రార్థన: రాతితో, సెల్వరన్, సారథి, సాహులు విశ్వాసంలో బలపడుటకు. ఈ ఫీల్డ్‌లోని అనేక గ్రామాలలో సువార్తకు ఎదురవుతున్న అడ్డంకులన్నీ అణచివేయబడుటకు. బొక్మన్ గ్రామంలో సువార్త పరిచర్యకు తీవ్రంగా అడ్డంకులు సృష్టిస్తున్న ఓం ప్రకాష్ యొక్క ఐదు సంవత్సరాల కుమారుడు అకస్మాత్తుగా మాట్లాడటం, తినడం మానివేశాడు, దానితో మన విశ్వాసులను ప్రార్థన ఆహ్వానించిన ఓం ప్రకాష్ ప్రార్థన ద్వారా ఆ బాలునికి స్వస్థత మరియు ఆ కుటుంబ రక్షణార్థం.

## పతల్‌గావ్

### పడ్వి సోమాలియా & మహాలా షీలా బెన్

స్తుతి: అమ్మపల్లి, సజా పల్లి, తిల్డేగా గ్రామాల్లో నిర్వహించిన చిన్నారుల శిబిరానికి అనేకులు హాజరై దైవాశీర్వాదములు పొందారు. ముక్కాపూర్ చర్చిలో నిర్వహించిన ప్రార్థనా కూడిక విజయవంతంగా జరిగింది. తిల్డేగాలో నిర్వహించిన రజతోత్సవ కార్యక్రమానికి హాజరై, దేవుని మహిమపరిచిన వందలాది మంది విశ్వాసులు.

ప్రార్థన: ముక్కామపూర్ చర్చి నిర్మాణం త్వరగా పూర్తవుటకు. మూడు నెలలుగా పక్షవాతంతో బాధపడుతున్న విమల స్వస్థతకై. నిర్వహించబోతున్న బహిరంగ సాక్ష్యాల కూడిక, జీసస్ ఫిల్మ్ ప్రదర్శన మరియు ఇతర ప్రార్థనా కూడికలకు అవరోధాలు ఎదురవ్వకుండుటకు.

## పోయిన దస్తావేజులు దొరికాయి

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాణీగంజ్ ఫీల్డులోని సహర్ జూరీ గ్రామ దోలాసోరేన్, ఎన్నో సంవత్సరాలుగా డబ్బులు కూడబెట్టుకుని ఒక స్థలాన్ని కొన్నాడు. రెండు సంవత్సరాల తర్వాత అక్కడ ఒక గృహాన్ని నిర్మించే ప్రయత్నంలో ఇంటి దస్తావేజుల కోసం వెతకగా అవి కనిపించలేదు. ఈ విషయాన్ని అతను మన సంఘ విశ్వాసులకు తెలియజేసి ప్రార్థించమని కోరాడు. మన విశ్వాసులంతా భారంగా ప్రార్థించినప్పుడు దేవుడు తన కృపలో ఆ దస్తావేజులు దొరికేలా చేశారు. డోలా సోరెన్, ఇప్పుడు తన ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించాడు. హల్లెలూయ!




### పుట్టిన రోజు

డేవిడ్ నికోల్సన్, శ్రీమతి బిదు కాంతి లిమ శ్రీధకర్ మోపిదేని, శ్రీమతి హత్నైకింగ లెత్ఖోలున్ బైటే

# ఒడిశా

## జగన్నాధపూర్

### బసుదేవ్ మాల్టో & బసంతి మాల్టో

స్తుతి: అనేక కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించాం. ప్రతినెలా మన పరిచర్యకు అనేకమంది క్రొత్త వారిని పరిచయం చేస్తూ, పరిచర్యను ముందుకు తీసుకెళుతున్న దేవునికి స్తోత్రములు. బారార్ఘుమిడి చర్చిలో నిర్వహించిన యవ్వనస్తుల కూడిక విజయవంతమైంది. తోరాది గ్రామ విశ్వాసి అంతిమ సంస్కారాలను క్రైస్తవ పద్ధతిలో నిర్వహించుటలో దైవ కృపను బట్టి. ప్రార్థన ద్వారా సుమీ సింగ్ గర్భాశయ సమస్యలకు స్వస్థత కలిగింది. అరుళ్ తిరు ప్రాణాల్ని కాపాడిన దేవుడు. గుణ చంద్రా నాయక్, వాసుదేవ్ మాల్టో లకు రోడ్డు ప్రమాదం నుండి దైవ కాపుదలను బట్టి.

ప్రార్థన: క్రైస్తవ విశ్వాసం కారణంగా జగన్నాథ్పూర్ ఉప న్యాయాలయంలో చట్టపరమైన సమస్యలు ఎదుర్కొంటున్న విశ్వాసుల కొరకు. నక్సలైట్ ప్రభావిత ప్రాంతాలైన చోటా నగర, సరంద అడవుల్లో జీవిస్తున్న- సంతాల్ హో, గోరో, లవతర్, ఒడియా తెగల రక్షణార్థం. గోరో ప్రజా సమూహానికి సువార్తకు అడ్డంకిగా నిలస్తున్న గోరో మహాసభ నాయకులు సభ్యుల రక్షణార్థం. క్రైస్తవ విశ్వాస కారణంగా శ్రమలను ఎదుర్కొంటున్న జెరోనికా కై. సెగ గడ్డలతో బాధపడుతున్న 8 నెలల బాలిక కొరకు. మూర్ఛవ్యాధితో బాధపడుతున్న 3 సంవత్సరాల చంద్రముని, 19 సంవత్సరాల పల్వాదిబలీ మరియు నోటి క్యాన్సర్ తో బాధపడుతున్న సుమతి అమ్మ స్వస్థత కొరకు.

## ఝింక్ పాని

### అబ్రహాం ఎస్ & ఆలిస్ షిబ

స్తుతి: క్రీస్తును అంగీకరించిన ముగ్గురు. బుక్రియిల్ గ్రామంలో నిర్వహించిన ప్రార్థనా కూడిక విజయవంతమైంది. ప్రార్థనతో ప్రారంభమైన జైపూర్ గ్రామ చర్చి నిర్మాణం. ప్రార్థన ద్వారా తిట్ట ప్రియ కు దురాత్మ బారి నుండి విడుదల కలిగింది. జోగానాథ్, సోనాపురి, రఘు పట్నం, నగర లో సువార్తానంతర ఫాలోఅప్ పరిచర్య నిర్వహించాము.

ఏ.సి.ఎఫ్ ప్రాంతంలో సువార్తకు స్పందిస్తున్న వారందరి రక్షణార్థం. దియోగర్, మధ్కోరే, ఇంత్వూజ గ్రామాల్లో సువార్తానంతర ఫాలోఅప్ పరిచర్యకు ఎటువంటి అవరోధాలు ఎదురవ్వకుండుటకు. పత్ర గరియా, పల్వన్ అక్కురిపల్లి, సోనాపురి గ్రామాలలో కొత్త ప్రార్థన బృందాలు ప్రారంభించగలుగుటకు. ఈ ప్రాంతంలో పరిచర్య విస్తరణకై నిబద్ధత కలిగిన యవ్వన పరిచారకుల అవసరత ఎంతో ఉంది.




### పుట్టిన రోజు
బి. జెబర్సన్

# గుజరాత్

## మోటాపొండ

### మార్కస్ మాల్టో & శారా మాల్టో

స్తుతి: అన్ని సంఘాలలో, ప్రథమ పంటల పండుగను ఘనంగా నిర్వహించాం. మోదస సంఘ 10వ వార్షికోత్సవ కూడిక ఘనంగా నిర్వహించబడింది. బరాయి గ్రామంలో పరిచర్యకు అనేక అవరోధాలు ఏర్పడుతున్నప్పటికీ- క్రిస్మస్ మరియు ఆదివారపు ఆరాధన నిరంతరం కొనసాగుతోంది. మన పరిచర్యలో స్వచ్ఛంద పరిచారకునిగా చేరిన ప్రమోద్ భాయ్. క్రైస్తవేతర పండుగల సందర్భంలో ఉపవసించి ప్రార్థిస్తూ ఆత్మీయంగా బలపడుతున్న మన విశ్వాసులు.

ప్రార్థన: 10, 12 తరగతి బోర్డు పరీక్షలు వ్రాసిన విద్యార్థులందరి కొరకు. కట్కొబోర గ్రామంలో క్రీస్తును అంగీకరించిన ఏకైక వ్యక్తియైన బేల ుబెన్ కు సామాజిక కట్టుబాట్లు, హింసలు ఎదురవ్వకుండుటకు. కుతిలి గ్రామ ఏకైక విశ్వాసైన యశోద బెన్ ను పట్టిపీడిస్తున్న దురాత్మల నుండి విడుదల కొరకు. యువనస్తులందరూ దైవభీతి తో, విశ్వాస సహిత జీవితాన్ని జీవిస్తూ దేవుని మహిమ పరచుటకు.

## వసావ బైబిల్ అనువాద పరిచర్య

### దెబోరా & విజయరాణి

స్తుతి: 2 దినవృత్తాంతాలు 18- 30 అధ్యాయాల అనువాదం పూర్తి. 1 దినవృత్తాంతాలు 1- 23 అధ్యాయాల ఎడిటింగ్ పని పూర్తి, కంప్యూటర్ పనికై పంపడం జరిగింది. కట్కోచ్, కంబోదియా, మీరాపూర్, జోడోలి గ్రామ విశ్వాసులు ఆదివార పరిచర్య ద్వారా ఆత్మీయంగా బలపడుతున్నారు.

ప్రార్థన: 2 దిన వృత్తాంతాలు 31 వ అధ్యాయ నుండి మిగతా లేఖనాల అనువాదం కొరకు. మీరాపూర్ గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి ప్రతాప్ బాయ్ గారి ఇంట్లో ఆరాధన నిర్వహించబడుతోంది, ఇక్కడ చర్చి నిర్మాణ అవసరత ఎంతో ఉంది. వసావా చర్చి పునరుజ్జీవం కొరకు. అనువాద పరిచర్యకు సహకరిస్తున్న స్థానిక కుటుంబ అవసరాలు తీర్చబడుటకు. హోప్ నాయకత్వ శిక్షణా కేంద్రానికి నిబద్ధత కలిగిన వంట పని కుటుంబం అవసరత కొరకు




**పుట్టిన రోజు**

శ్రీమతి సూసన్ థామస్ మాథ్యూ, సా భునియా

## పీపల్ వాడా బాలికల హాస్టల్

### పాన్ అగస్టీన్ & జాయ్సా శోభన

స్తుతి: బోర్డు పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరి కొరకు ఒక ప్రార్థనా కూడిక నిర్వహించబడింది. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఫకీర్ భాయ్ కుమారుడు పీటర్ కు ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. రోడ్డు ప్రమాదం నుండి రమేష్ భాయ్ కుటుంబానికి దైవ కాపుదలను బట్టి.

ప్రార్థన: తడపర వ్యాధితో బాధపడుతున్న 35 మంది విద్యార్థుల స్వస్థతకై. చేతుల వాపుతో బాధపడుతున్న పాఠశాల ఉద్యోగి గీతా బెన్ స్వస్థత కొరకు. దీర్ఘకాలంగా జ్వరంతో బాధపడుతున్న విక్రమ్ స్వస్థత కొరకు. కాళ్ల నొప్పులతో నడవలేకపోతున్న ఆనంద్, స్వీటీ స్వస్థత కొరకు. తీవ్ర తలనొప్పి కారణంగా చదవలేకపోతున్న రుతిక అనే విద్యార్థిని కొరకు. హాస్టలు నిర్మాణం, పెయింటింగ్ పనులు త్వరగా పూర్తవుటకు.

## సూరత్

### మాధవరాయ్ (రిటైర్డ్) & జెబా తంగం

స్తుతి: తప్పుడు అభియోగాలతో మానసికంగా కృంగిపోయిన మోనిష్ కు తన తల్లి ప్రార్థన ద్వారా ఉపశమనం లభించింది. తీవ్ర కడుపునొప్పితో బాధపడిన మమత బెనెకు, మెదడులో కణితితో బాధపడుతున్న రమావతీ బెన్ కు, ఒళ్ళు నొప్పులతో బాధపడుతున్న పూనం బెన్ కు ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. మద్యపానం నుండి విడుదల పొంది, తన భార్యతో శాంతి సమాధానాలతో జీవించడానికై సుజిత్ భాయ్ కు దైవ కృపను బట్టి. వీడియో గేమ్ బానిసత్వం నుండి కులదీప్ కు విడుదలను బట్టి.

ప్రార్థన: గుండెలో రంధ్రంతో బాధపడుతున్న ఆరుషి స్వస్థతకై. ప్రియాంక, మహిమా బెన్, సాజీ బెన్ సుఖప్రసవం కొరకు. మహిమా ప్రవేశం పొందిన మీనా బెన్, కుసుమా బెన్ కుటుంబాల ఆదరణ కొరకు. మద్యపాన బానిసత్వంలో ఉన్న సంజయ్ భాయ్ విడుదలకై.

## ప్రాణాన్ని కాపాడిన ప్రార్థన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దామలచెరువుకు చెందిన లిడియా ఒక ఆసుపత్రిలో సెక్యూరిటీగా పని చేస్తుంది. ఒకరోజు హఫ్సా అనే మహిళ చికిత్సకై ఆసుపత్రికి వచ్చి ,తన కడుపులో 10 కేజీల కణితి ఉందని, ఆపరేషన్ చేసినా తాను చనిపోతానని డాక్టర్లు తెలియజేశారని, లిడియా వద్ద కూర్చుని ఏడవ సాగింది. ఇది విన్న లిడియా, ఆమె తల్లి మరియు సంఘ పెద్ద/పాస్టరైన అప్పన్ గార్లు అక్కడికి వచ్చి ఆమెను ఓదార్చి,ఆమె కొరకు మూడు రోజులు ఉపవసించి ప్రార్థించారు. దేవుడు వారి ప్రార్థన విని విన్నారు. శస్త్ర చికిత్స జరిగి, కణిత తీసివేయబడినా హఫ్సా ప్రాణం కాపాడబడింది. హల్లెలూయా!




### పుట్టిన రోజు

బి. బెంజమిన్, ప్రదీప్ ముషహరి, శ్రీమతి జెబ జ్యోతి పాల్‌రాజ్, శ్రీమతి మధు కళ రామేశ్వర్ నిర్మల్, శ్రీమతి ఎమి బక్యా సుభాని

## అహ్వా & పీపల్ వాడ

### విఘ్నేశ్వరన్ & ఏంజెలిన్ ఎం

స్తుతి: ప్రార్థన ద్వారా అంగన్వాడి ఉద్యోగాలు పొందిన భారతి బెన్, ఎలీసా బెన్ లు. ప్రార్థన ద్వారా ఛాతి నొప్పి నుండి ఇస్సాకుకు స్వస్థత కలిగింది. ప్రార్థన ద్వారా స్థానిక సువార్తికుడు సుక్కర్ భాయ్ కు క్షేమకర హెర్నియా శస్త్ర చికిత్స జరిగింది.

ప్రార్థన: కడుపు వాపుతో బాధపడుతున్న సురేష్ స్వస్థతకై. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణియైన ప్రమీలా బెన్ కొరకు. రేచీకటితో బాధపడుతున్న 9 సంవత్సరాల యశ్వంత్, 5 సంవత్సరాల జిగ్నేష్ స్వస్థతకై. దురాత్మ కబంధహస్తాల నుండి సునీల్ విడుదల కొరకు. దైవ కృపతో చక్కగా 10, 12 తరగతి బోర్డు పరీక్షలు వ్రాసిన విద్యార్థుల మంచి ఫలితాల కొరకు.

## ధరంపూర్/ఖేర్గాం హాస్టల్

### జి కుమారన్ & జలీన్ జయ

స్తుతి: చెట్టుపై నుండి పడి గాయపడిన దిగ్విజయ్ స్వస్థత పొంది, మందిరానికి వస్తున్నాడు. అనారోగ్యం కారణంగా తినలేక, నడవలేకపోయిన వైశాలికి ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. మన హాస్టల్ పిల్లలు, కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 8వ తరగతి పరీక్షల్లో విజయం సాధించారు. రాత్రి సమయాలలో ఖేర్గాం హాస్టల్ పరిసర ప్రాంతాలలో సంచరిస్తున్న చిరుత పులి నుండి మన హాస్టల్ పిల్లలకు దైవ కాపుదల.

ప్రార్థన: నిచ్చెన పై నుండి పడి, కాలు విరగగొట్టుకున్న 11వ తరగతి విద్యార్థి రోహిత్ స్వస్థత కొరకు. 10,12వ తరగతి బోర్డు పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు మంచి మార్కులు లభించుటకు. వీపుపై సెగ గడ్డలతో బాధపడుతున్న ఉజ్వల్ స్వస్థతకై. మన హాస్టల్ కు నిబద్ధత కలిగిన సంపూర్ణ కాల వంట మనిషి లభించుటకు.

## మోస్డ

### పాల్రాజ్ & కోయిల్ పుష్పం

స్తుతి: ఛాతి నొప్పి, మంటతో బాధపడుతున్న రాజేష్ భాయ్ కు ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. గొంతు క్యాన్సర్ తో మాట్లాడలేక, తినలేకపోతున్న షీతల్ బెన్ కు ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. గమినా సంఘ పెద్ద ఈశ్వర్ భాయ్ ఒక పెద్ద చెట్టును నరుకుతుండగా అది తనపై పడుబోతుందని గ్రహించి, "యేసు" అని పిలిచినప్పుడు ఆ చెట్టు మరొక ప్రక్కన పడింది.

ప్రార్థన: మానసికరుగ్మత నుండి మన కొత్త విశ్వాసి రీనా బెన్ భర్త గోవింద్ భాయ్ స్వస్థత కొరకు. కంటి నుండి ఆగకుండా నీరు వస్తున్న సున్నీలాల్ భాయ్ స్వస్థత కొరకు. థైరాయిడ్ సమస్య కారణంగా ఊబకాయంతో బాధపడుతున్న రోషినీ బెన్ స్వస్థత కొరకు.




### పుట్టిన రోజు

శ్రీమతి కొంకనేవన్ చెల్లదురై, ఇ. పాన్ అగస్టీన్, సి. శివకుమార్, ఐ. బెన్నిసన్ ఎబినేజర్, శ్రీమతి గాయత్రి జెబర్సన్

## బొదేలి & ధబోయ్

### యేసుబాబు & ఉష

స్తుతి: మలు గ్రామానికి చెందిన 12 సంవత్సరాల కుమిది ని పాము కరవగా, విశ్వాసులందరూ చేరి ప్రార్థించినప్పుడు ఆ పాపలో చలనం వచ్చింది. వ్యవసాయ పని చేస్తూ స్పృహ తప్పి పడిపోయిన కర్నెట్ గ్రామ రజియా బెన్ కై విశ్వాసులు ప్రార్థించగా స్వస్థత కొరకు. సుర్తాల్, సమిత్ గ్రామాలలో నిర్వహించిన స్త్రీల కూడికలు విజయవంతం.

క్రైస్తవ విశ్వాసం కారణంగా హింసలు ఎదుర్కొంటున్న సుమీ బెన్ కొరకు, సువార్త అవరోధకులందరి మారుమనస్సు కొరకు. కుందన్ గ్రామ యవ్వనస్థుల కూడికకు హాజరై తమ జీవితాలను దైవ పరిచర్యకు సమర్పించు కున్న వారి కొరకు. 6 ఏళ్ల ఎలిసా సంపూర్ణ స్వస్థత కొరకు. క్రైస్తవ వ్యతిరేకల కారణంగా ఆగి పోయిన కేలాదియా హాస్టల్ నిర్మాణం త్వరగా పూర్తవుటకు, అధికారుల పర్యవేక్షణలో పున ప్రారంభం అవుటకు.

## దాద్రా & నగర్ హవేలీ

## ఖాన్వేల్

### అరుల్ అసిర్ & సుగుణ

స్తుతి: కాలు ఫ్రాక్చర్ బారి నుండి వసోనా గ్రామ అంకితకు స్వస్థతను బట్టి. నిర్వహించిన స్త్రీల కూడికకు 250 మంది హాజరై ఆశీర్వాదాలు పొందారు. బావిలో పడిపోయిన మన విశ్వాసి కుమారునికి దైవ కాపుదలను బట్టి. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న కుష్బిల్లా బెన్ కు అద్భుత స్వస్థత.

ప్రార్థన: గొంతులో కణితి కారణంగా ఆహారం తీసుకోలేకపోతున్న 6 ఏళ్ల రితిక కొరకు. పక్షవాతం కారణంగా నడలేకపోతున్న బిజల్ బెన్ కొరకు. మద్యపాన బానిసత్వం కారణంగా కుటుంబాన్ని అప్పుల్లోకి లాక్కొచ్చిన సంఘవి కొరకు. క్రైస్తవ విశ్వాసం కారణంగా గ్రామంలో అవరోధాలు ఎదుర్కొంటున్న సుందరి బెన్ కొరకు.




**పుట్టిన రోజు**

ఎస్. అసిర్ మోజెస్ త్యాగరాజన్, శ్రీమతి జ్యోతిమణి మనోజ్, శ్రీమతి ఇదిగినల మౌనిక గోడిసెల

## నెర్

### మూర్తి & భారతి

స్తుతి: పండ్యాకౌ గ్రామంలో చిన్నారుల శిబిరాన్ని బట్టి, కేత్పల్, కైరాబని గ్రామాలలో స్త్రీల కూడికల నిర్వహణను బట్టి మరియు అనేకమంది హాజరైనందుకు. పడి, కెసెరే గ్రామాలలో కొత్త ఆరాధన బృందాలు ప్రారంభించుటకు దైవ కృపను బట్టి. దేవుర్ గ్రామంలో విశ్వాసం నుండి జారిపోయిన వారి పునరుజ్జీవంను బట్టి. సత్తారే, మాల్కవ్ గ్రామాలలో కరపత్రాలు పంచుటకు దైవ కృపను బట్టి.

ప్రార్థన: భిల్ ప్రజా సమూహం వారు నివసిస్తున్న గ్రామాలన్నీ సువార్తకై తెరవబడుటకు. విశ్వాసులందరూ మాదిరి గల జీవితాలు జీవిస్తూ-తోటి గ్రామస్తులు, బంధువులను క్రీస్తు చెంతకు నడిపించుటకు. నిర్వహించబోతున్న కూడికలన్నీ విజయవంతం అవుటకు.

## నవాపూర్

### తిమ్మన్న తిమోతి & మమత

స్తుతి: క్రీస్తును అంగీకరించిన నలుగురు. పిజా దేవి గ్రామస్థురాలైన సతీ బాయికి దురాత్మ బారి నుండి విడుదలను బట్టి. హరు దిదర, వసళాయి గ్రామాలలో మొదటిసారిగా సువార్త ప్రకటించాం. తెల్ల రక్తకణాల లేమి నుండి మార్తకు స్వస్థత కలిగింది. కిడ్నీ సమస్యకు శస్త్ర చికిత్స చేయించుకునే సమయంలో జరిగిన నిర్లక్ష్యం కారణంగా- తల, గుండెలలో సరిదిద్దలేని సమస్యలతో బాధపడుతున్న ఆశిష్ కు ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది.

ప్రార్థన: నిరంతర జ్వరం, వాంతులతో బాధపడుతున్న అమీళా బెన్ స్వస్థతకై, క్షయ వ్యాధితో బాధపడుతున్న పత్తి బాయికి, నోటి క్యాన్సర్ తో బాధపడుతున్న రాజేంద్రన్ నకు స్వస్థతలు కలుగుటకు. నవకావ్, సోల్వార్ గ్రామాలలో చర్చిల నిర్మాణానికి అవసరమైన అనుమతులన్నీ పొందగలుగుటకు.

## బోరాది

### ఓం ప్రకాష్ & సప్న

స్తుతి: దురాత్మ బారి నుండి ఖతార్దేవి గ్రామ లకారికి విడుదలను బట్టి. బదాల గ్రామంలో నిర్వహించిన "తోడువోల్" శిబిరం ద్వారా రెండు కుటుంబాలు క్రీస్తు రక్షణ లోకి వచ్చాయి. నిర్వహించిన చిన్నారుల శిబిరానికి 110 మంది హాజరై దైవాశీర్వాదాలు పొందారు. గ్రామలలో చర్చిల నిర్వహణలకై ఏర్పాటుచేసిన ప్రార్థనా కూడికలు విజయవంతమైనందుకు.

ప్రార్థన: దుర్పాదియా గ్రామ అర్జున్ కిడ్నీ వ్యాధి స్వస్థతకై. క్షయ వ్యాధి నుండి లక్కాడియా గ్రామ సూరబ్ సింగ్ స్వస్థతకై. కుష్టు వ్యాధి నుండి జైయేది గ్రామ విక్రం స్వస్థతకై. పక్షవాతం నుండి దేవుడ గ్రామ సచిన్ స్వస్థతకై. దురాత్మ బారి నుండి నెహ్రూ కు విడుదల కలుగుటకు.




## ఇగత్పురి

### నాగరాజన్ యం & తిలగవతి

స్తుతి: వతంక్ వాడి, చోటిష్ వాడి లలో మొట్టమొదటిసారిగా సువార్త అందించుటలో దైవ కృపను బట్టి. ప్రార్థన ద్వారా కవితకు సుఖప్రసవం కలిగింది. కురోలి గ్రామంలో నిర్వహించిన చిన్నారుల శిబిరానికి అనేకమంది హాజరై దైవ వాక్యాలు నేర్చుకున్నారు. పగుళ్లు,పుళ్లతో బాధపడుతున్న మీనకు స్వస్థత కలిగింది. విశ్వాసం నుండి జారిపోయి దురాత్మ బారిన పడిన ధమని గ్రామ ఐదుగురు పాతవిశ్వాసులకు ప్రార్థన ద్వారా విడుదల కలిగింది.

ప్రార్థన: ధమని గ్రామంలో మన పరిచర్యకు ఎదురవుతున్న అవరోధాలన్నీ అణచివేయబడుటకు. ముగుంధ్ వాడి గ్రామ విశ్వాసి కమలాబాయి కి చర్చికి రావడానికై ఎదురవుతున్న సామాజిక-మానసిక ఒత్తిడిలు తొలగునట్లు.

# కర్ణాటక

## నిదాగుండి

### మంజ్యా నాయక్ & మణిరత్న

స్తుతి: 7 ప్రదేశాలలో రాత్రి కూడికలు నిర్వహించి, సువార్త ప్రచురించడంలో దైవ కృపను బట్టి. క్రీస్తును అంగీకరించిన ముగ్గురిని బట్టి. ప్రార్థన ద్వారా కిడ్నీలో రాయితో బాధపడుతున్న సాయినాథ్ కు స్వస్థత కలిగింది. దీర్ఘకాలంగా నరాల బలహీనతతో బాధపడుతున్న ప్రేమకు స్వస్థత కలిగింది. రక్తహీనతతో బాధపడుతున్న శిల్పకు సంపూర్ణ స్వస్థత కలిగింది.

ప్రార్థన: ఊపిరితిత్తుల సమస్యతో శ్వాస తీసుకోలేకపోతున్న గంగాదేవి కొరకు. గొంతులో ఇన్ఫెక్షన్ కారణంగా ఆహారం తీసుకోలేకపోతున్న హీరాబాయి స్వస్థత కొరకు. భర్తను కోల్పోయి, ఇద్దరు పిల్లల పోషణకై ఇబ్బంది పడుతున్న ప్రేమ కొరకు.

## షిగ్గోన్

### నరేంద్ర కుమార్ & కాజల్

స్తుతి: క్రీస్తుకు తన్ను తాను సమర్పించుకున్న ఒక వ్యక్తి. తీవ్ర రక్తహీనత కారణంగా క్లిష్టతర కాన్పు నుండి గంగమ్మకు, సంఘస్థుల ఎడతెగని ప్రార్థన ద్వారా సుఖ ప్రసవం జరిగింది. మరణకర పరిస్థితుల్లో ఉన్న తేనుగ దేవికి ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. సంఘ పెద్దలు మరియు స్త్రీల కొరకు నిర్వహించబడిన శిక్షణా శిబిరాలు విజయవంతమయ్యాయి.

ప్రార్థన: సువార్త ప్రకటించబడిన హాల్సేకో, పిస్నోలి, తరల కత్తా, కమ్మి కొప్ప ప్రాంతాలలో ప్రార్థనా కూడికలు నిర్వహించగలుగుటకు. సంగీత,చంద్రన్ తమ తమ విద్యాభ్యాసాన్ని విజయవంతంగా పూర్తిచేసుకుని పరిచర్యలో ప్రవేశించగలుగుటకు. విశ్వ, అనిత, గీత, మెహర్, స్వర్ణ కు దేవుడు తగిన జీవిత భాగస్వాములను అనుగ్రహించుటకు. సంపూర్ణకాల పరిచర్యకు సమర్పించుకున్న మహేష్ కొరకు.




**పుట్టిన రోజు**

శ్రీమతి జి. షీబా చంద్ర శ్రీనివాసన్,
శ్రీమతి సెల్వ మెరీనా మనష్షే డానియేల్

## హలియాల్ & ఖానాపూర్

### తంగ్లాల్ నౌ & నేమ్జావహ్

స్తుతి: రక్త క్యాన్సర్ తో బాధపడుతున్న బసవరాజు మరణపుటంచుల్లో ఉండగా ప్రార్థన ద్వారా కోల ుకున్నాడు. వివాహమైన 6 సంవత్సరాలకు, దేవుడు హన్నప్ప-రేణుక లను బిడ్డతో ఆశీర్వదించారు. క్రైస్తవ వ్యతిరేకుల ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఇతాగి గ్రామ విశ్వాసులు ధైర్యంగా ఆదివారపు ఆరాధనలు నిర్వహిస్తున్నారు.

ప్రార్థన: మన కొత్త విశ్వాసి భాగ్య భర్తకు మద్యపాన బానిసత్వం నుండి విడుదల కలుగుటకు. సుమిత్ర,నాగప్ప కుటుంబాలు విశ్వాసంలో బలపడుటకు. గొంతు ఇన్ఫెక్షన్ కారణంగా ఆహారం తీసుకోలేకపోతున్న మల్లప్ప కొరకు. ఇటుకల బట్టీల్లో పనిచేయడానికి వెళ్లిన మన విశ్వాసులందరి కాపుదల కొరకు, వారందరూ క్షేమంగా తిరిగి వచ్చుటకు. నందిగడ్, ఇటాగి గ్రామాలలో నిర్మించనున్న చర్చిలకు పంచాయతీ అనుమతులు లభించుటకు.

# ఆంధ్రప్రదేశ్

## సదుం

### అనిల్ మహోయ్ & ప్రశాంతి

స్తుతి: ఘోర రోడ్డు ప్రమాదం నుండి మన విశ్వాసి ఎలియాజారుకు దైవకాపదులను బట్టి. మన విశ్వాసుల కొరకు- మిషన్ మరియు దర్శన శిక్షణా శిబిరాలు నిర్వహించుటలో దైవ కృపను బట్టి. గత నెలలో అన్ని ప్రార్థనా కూడికలు చక్కగా నిర్వహించాము. క్రీస్తును అంగీకరించిన ఒక వ్యక్తిని బట్టి.

ప్రార్థన: జయం-నస్సీరా, ఉష-మురళి, సరస్వతి-నాగరాజన్ లను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించుటకు. విశ్వాసంలో జారిపోయిన వారందరి పునరుజ్జీవం కొరకు. జానకిరాం, రాజన్ లకు సంపూర్ణ స్వస్థతలు కలుగుటకు. సువార్త విన్న వారందరూ విశ్వాసంలోకి వచ్చుటకు. మద్యపాన బానిసత్వం నుండి శ్రీకాంత్ విడుదల కొరకు.

## మడకశిర

### పాల్ రవిరాజ్ & హేమలత

స్తుతి: నిరంతర ప్రార్థన ద్వారా నాగరాజు కుటుంబానికి మంత్రవాద ప్రభావం నుండి విడుదల కలిగింది. దైవ కృపతో క్రీస్తును అంగీకరించిన 6 గురు. నాలుగు ప్రదేశాలలో జీసస్ ఫిలిం ప్రదర్శన, అనేకులకు కరపత్రికల అందజేత. సువార్తకు ఆకర్షితులవుతున్న నారాయణ, ఆదిలక్ష్మి ల కుటుంబాలను బట్టి.

ప్రార్థన: చెడు సహవాసాల నుండి ప్రవీణ్ విడుదల కొరకు. నరాల బలహీనత నుండి ఆరాధ్య స్వస్థతకై. మంత్రవాదం, దురాత్మ బంధకాల నుండి ఆరోగ్యం, సుగుమార్, శివలింగం, పుష్పనాథన్ కుటుంబాలకు విడుదల కలిగింది. తప్పుడు అభియోగాల నుండి మనోన్మణి కి విడుదల పొందింది.




**పుట్టిన రోజు**

ఎ. యేసుబాబు

# తమిళనాడు

## ఎల్లంపల్లి

### సెల్వకుమార్ జోసఫ్ & విల్సన్

స్తుతి: గత నెలలో పరిచారకులందరి కోసం నిర్వహించిన 'వేడుకోలు ప్రార్థన' విజయవంతమైంది. గత 10 సంవత్సరాలుగా గర్భాశయ సమస్యలతో బాధపడుతున్న శరణ్య -కిషోర్ లకు ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. దేవుడు, మరియను ఉద్యోగంతో ఆశీర్వదించారు.

ప్రార్థన: భారమైన ఆత్మతో బాధపడుతున్న సెల్వి విడుదల కొరకు. కంటిలో, చేతిలో కణితులతో బాధపడుతున్న పురుషోత్తమన్ స్వస్థతకై. కోమల, పుష్పమణి లకు తగిన జీవిత భాగస్వాములు లభించుటకు. ఎల్లంపల్లి ప్రాంతంలో ప్రార్థనా హాలు నిర్మాణానికి తగిన స్థలాన్ని దేవుడు అనుగ్రహించుటకు.

## మెల్చేరి

### ఆర్ఆర్ ధర్మరాజ్ & మరియా సెల్వి

స్తుతి: అనారోగ్యం కారణంగా కుటుంబం నుండి వెలివేయబడిన మోహన్ కు ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. రోడ్డు ప్రమాదం నుండి సతీష్ -పవిత్ర దంపతులకు దైవకాపుదలను బట్టి. కామెర్ల నుండి నాగరాజన్ కుమారునికి స్వస్థత కలిగింది. క్రొత్త దంపతులైన పుష్పం -శ్రీప్రియ లు క్రీస్తుని అంగీకరించారు.

ప్రార్థన: వ్యాపారంలో నష్టాలలో కూరుకుపోయిన చంద్రు విడుదల కొరకు. రజిని, ప్రియాంకలు ప్రారంభించిన టైలరింగ్ శిక్షణా కేంద్రం ఆశీర్వదించబడుటకు. జీవనోపాధి నిమిత్తం ఇతర జిల్లాలకు వెళ్లిన విశ్వాసుల భద్రత, ఆరోగ్యాల కొరకు

## నిర్దోషిగా తీర్చబడ్డాడు

గుజరాత్ రాష్ట్ర సూరత్ ఫీల్డులోని సచిన్ గ్రామ మోనిష్ భాయి, పరిశ్రమలో తయారయ్యే చీరలను తన టెంపో లో దుకాణాలకు చేరవేసే జీవనోపాధిని కలిగి ఉన్నాడు. అతని క్రైస్తవ విశ్వాసం కారణంగా ఒక దుకాణదారుడు అతనిపై ఎప్పుడూ చిరాకు ప్రదర్శించేవాడు. ఒకరోజు అతను మోనిష్ తీసుకువచ్చిన చీరల మూట నుండి కొన్ని చీరలు పోయాయని ఫిర్యాదు చేశాడు. మోనీష్ ఈ విషయాన్ని సంఘంలో తెలియజేసి, సంఘమంతటితో కలిసి దేవుని వద్ద మొర్రపెట్టాడు. చివరికి ఆ చీరలు ఎక్కడ ఉన్నవో తెలియడంతో, మోనిష్ పై ఉన్న నింద తొలగిపోయింది. నిర్దోషుల పక్షాన నిలిచే దేవునికి స్తోత్రములు.

**417** **మిషనరీ ఆల్బం**



## జి. హెన్రీ సాల్మన్ & శ్రీమతి ఏంజెల్ జెబ. ఎస్

సహో. జి. హెన్రీ సాల్మన్ గారు 1986 మే 10 వ తారీఖున తూతుక్కుడి జిల్లా పిల్లయన్ మానై లో నివసించే శ్రీ జ్ఞానరాజ్ - శ్రీమతి కమల దంపతులకు ప్రథమ కుమారునిగా జన్మించారు. వీరు జన్మించడానికి ముందు ఆ కుటుంబం కోయంబత్తూర్‌లో నివసిస్తూ, అక్కడ ఒక కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తూ ఉండేది. అక్కడ వీరి తండ్రి గారు మద్యపానానికి బానిసవ్వడం వలన అది మూతపడింది. ఆ తర్వాత ఆ దంపతులు కమల గారి తండ్రి గారి ఊరైన తిరుచ్చికి వెళ్లడం జరిగింది. ఆ సమయంలోనే ఆమె, శ్రీమతి మేరీ టీచర్ గారి ఇంటి వద్ద నిర్వహించబడే ఎఫ్ఎంపిబి వారి గృహ దర్శన కూడికలకు హాజరై, అక్కడ తన గర్భంలో ఉన్న శిశువును దైవపరిచర్యకు సమర్పిస్తానని దేవునికి వాగ్దానం చేశారు.

తమ కుటుంబంలో అనేక కష్టాల నష్టాలు సంభవించినా, కమల గారు తన కుమారునికి మంచి విద్య అందించాలనే ఉద్దేశ్యంతో అతడ్ని కదచ్చాపురంలో ఉన్న హాస్టల్లో ఉంచి విద్యాభ్యాసం అందించారు. అక్కడ హెన్రీ బైబిల్ చదువుతూ మంచి క్రమశిక్షణ, ప్రార్థనల జీవితాన్ని జీవించాడు. ఇదంతా తొమ్మిదో తరగతి వరకు కొనసాగింది. ఆ తర్వాత హాస్టల్ మూతపడటంతో అతడు ఇంటి వద్దనే ఉంటూ తన విద్యాభ్యాసాన్ని కొనసాగించాడు. అప్పటి వేసవిలో తన విద్యాభ్యాసానికి అవసరమైన ధనం కోసం చెన్నైలో కొన్ని పనులు చేయడానికి హెన్రీ వెళ్ళవలసి వచ్చింది. అక్కడ అతను చెడు సహవాసాల కారణంగా కొన్నిచెడు అలవాట్లను నేర్చుకున్నాడు, ఆ తర్వాతి ఏడు సంవత్సరాలూ అతను జీవనోపాధికై వివిధ పనులు చేస్తూ జీవించసాగాడు. అయితే అతను ఏ పనిలోనూ స్థిరపడలేకపోయాడు. పైగా అతనికి హృదయంలో లోతైన ఖాళీతనం కనపడేది. ఇది అతని కుటుంబాన్ని ఎంతో బాధకు గురిచేసింది.

ఎప్పుడైతే వారి సమీప బంధువు కమల గారికి అతడ్ని పరిచర్య కోసం ప్రతిష్టించిన విషయాన్ని గుర్తు చేశారో, అప్పుడు ఆ కుటుంబం అతని కోసం బలమైన ప్రార్థన చేయసాగింది. నెహెమ్యా 8:10 ద్వారా దేవుడు సహోదరునితో మాట్లాడడం జరిగిందో, అతడు తన జీవితాన్ని తిరిగి దేవునికి పునరంకితం చేసుకున్నాడు మరియు రక్షణానందాన్ని తిరిగి పొందాడు. 2011లో అతను ఎఫ్ఎంపిబి మిషనరీగా చేరడం జరిగింది. తన కుటుంబ అవసరాల గురించిన చింత అతనికి ఉన్నప్పటికీ, అతడు దేవుడే వాటిని తీర్చగలడనే విశ్వాసంతో దేవుని పిలుపుకు తన్ను తాను అప్పగించుకున్నాడు. సహో హెన్రీ, ఒక సంవత్సరం పాటు ఎఫ్ఎంపిబి కేంద్ర కార్యాలయంలో పరిచర్య చేశారు. అక్కడి మిషనరీల నడిపింపు ప్రకారం వివాహం చేసుకున్నారు.

సహోదరి ఏంజెలా జెబ, తిరునల్వేలి జిల్లా విక్రమసింగపురంలో నివసించే శ్రీ ఆర్ సోమరాజు - శ్రీమతి లీల పుష్పం దంపతులకు 1986 ఫిబ్రవరి 25వ తారీఖున, మూడవ కుమార్తెగా జన్మించారు. చిన్ననాటి నుండే ఆమె సండే స్కూలు, సంఘం, ఎఫ్ఎంపిబి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఉండేది. 11వ తరగతి చదువుతున్నప్పుడు, ఆమె సహో స్టాన్లీ ప్రిన్స్ గారి వర్తమానం ద్వారా యేసుక్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించింది. ఆ తర్వాత భారతదేశంలో నశించిపోతున్న ఆత్మల పట్ల తనకు ఉన్న భారం మరియు లేఖనాల ఆధారంగా తన జీవితాన్ని సంపూర్ణకాల పరిచర్యకు సమర్పించుకుంది.

కళాశాల విద్య అనంతరం సహోదరి ఏంజెలా, 2006వ సంవత్సరంలో ఎఫ్ఎంపిబి మిషనరీ ఎంపిక ఇంటర్వ్యూకు హాజరై, ఎంపికై ఒక సంవత్సరం పాటు ఝూన్సీలో మిషనరీ శిక్షణ తీసుకుంది. 2007వ సంవత్సరంలో ఆమె ఝూవ్డా ఇంగ్లీష్ పాఠశాలలో మిషనరీ టీచర్ గా తన పరిచర్యను ప్రారంభించింది. వీరు 2012 మే 28వ తారీఖున సహో హెన్రీ గారిని వివాహం చేసుకుని, దంపతులుగా తమ పరిచర్యను కొనసాగిస్తూ ఉన్నారు. దంపతులుగా వీరు- ఝూన్సీ, సంఖేడా, దబోయ్, కావంత్, నస్వాడి లలో నివసించే దుంగా భిల్ సమూహానికి పరిచర్య చేస్తూ ఉన్నారు. 2024 సంవత్సరం నుంచి వీరు నస్వాడి ఫీల్డ్‌లో పరిచర్య చేస్తూ, అక్కడి కావంత్ హాస్టల్ పరిచర్యను కూడా చేస్తూ ఉన్నారు.

దేవుడు వీరిని ఇద్దరు కుమారులతో ఆశీర్వదించారు. 2013 మే 15వ తారీఖున జన్మించిన జోహన్ అబ్దుల్ ఇప్పుడు దోప్నపూర్ సంతోష విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్నాడు. 2020 ఆగస్టు 29న జన్మించిన ఇవాన్ ఇమ్మానుయేల్ త్వరలో ఈ పాఠశాలలో చేరబోతున్నాడు. తమ కొరకు నిరంతరం ప్రార్థించాలని ఈ కుటుంబం మిమ్మల్ని కోరుకుంటోంది.




***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***